
ఆంధ్ర సచిత్ర వార పత్రిక
24-4-81
ఒక రూపాయి



"దొరకునా ఇటువంటి నవల...!"

★ ఒకవైపు అత్యంత ఆహ్లాదకరంగా మనసుపై వెన్నెటిజల్లు కురిపిస్తూ, మరోవైపు జీవిత విలువలు హృద్యంగా చాటిచెప్పే నవలలు ఇంతవరకు మీరెన్ని చదివారు ?

★ "యువరాజు" మీ విచక్షణాశక్తి, విజ్ఞతలను తక్కువ అంచనా వేసి, కించపరచదు. 'సంపూర్ణమైన ఒరిజినాలిటీ వున్న ఇటువంటి నవల ఇంతకుముందెప్పుడు చదవలేదు' అని మీరు అభిప్రాయపడతారు

★ "యువరాజు" చదివితే, నవలలపేర్లతో మీరు చదివే అనేక రచనల నిజమైన స్థాయి మీకు అర్థమవుతుంది...

ఎవరు నిజంగా "యువరాజు"?

★ ఒక "యువరాజు" లాగా దర్జాగా జీవించాలంటే, శ్రీమంతుల ఇంట్లో జన్మించటమో ... ఇల్లరికపు అల్లుడు పేరుతో ఏ లక్షాధికారికో అమ్ముడు పోవటమో ... మానవతా విలువలు పూర్తిగా విస్మరించి ఇతరుల్ని దోచుకోవటమో ... అవినీతికి దాసుడై స్వప్రయోజనంకోసం ఎన్ని అక్రమాలనైనా చేయటమో — జరగాలా ?

★ మంచితనం, మానవత; నీతి, నిజాయితీలు జీవిత పురోగమనానికి సంకెళ్లు కావనీ, అవన్నీ వుండికూడా జీవితం శోభాయమానంగా మలచుకోవచ్చుననీ—"యువరాజు" అనితరసాధ్యంగా ఋజువు చేస్తుంది.

యువరాజు

వ్యక్తిత్వమున్న ప్రతి వ్యక్తీ తన ప్రతిబింబాన్ని చూసుకునే రచన.

ప్రతి ఉత్తమ గృహంలోనూ విధిగా వుండవలసిన అత్యుత్తమ నవల.

★★★ "యువరాజు" నవల (తేజోవంతమైన ఫాయిల్ గెటప్‌తో, బౌండు ఎడిషన్) **30-4-81** వరకు — ముందు రు. **10/-** M.O. చేస్తే, రు. **20/-** లకు V.P. గా పంపబడుతుంది.

VARALAKSHMI PUBLICATIONS (Phone : 445232), 11-2nd St., Dr.B.N.Reddy Road, T. Nagar, MADRAS-600 017.

రావి శ్రీమన్నారాయణ, M.A., నిజమైన మాస్టర్ పీస్ - "యువరాజు"

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభు ప్రసాద్
సంపాదకుడు :
[1938 - 1972]
శుక్రవారం : 24-4-'81
దుర్మతినామ సం. చైత్ర బ. పంచమి
సంపుటము 74 సంచిక 32
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
పోస్టులో ఏడాది చందా రు. 54-60
ఆరు మాసాల చందా రు. 27-30
విడి ప్రతి వెల ఒక రూపాయి
ఆంధ్ర పత్రిక కార్యాలయము
గాంధీనగరం. విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

రచయితలకు గమనికలు

★ ఆంధ్ర సచిత్ర వారపత్రికకు కథలూ యితర రచనలు పంప దలచుకున్నవారు సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీ నగరం, విజయవాడ—520 003 అన్న చిరునామాకి వ్రాయాలి.

★ కవరుమీద శీర్షిక పేరు పేర్కొనడం మంచిది. రచయితలు తమ పూర్తి పేరూ, చిరునామా రచన చివరకూడా స్పష్టంగా వ్రాయాలి— హామీపత్రం జత చెయ్యాలి.

★ గేయాలు తిప్పి పంపబడవు. వీటి పరిశీలనకు కూడా సుమారు ఏడు నుంచి ఎనిమిది వారాల గడువు అవసరం.

★ కథలుగాని, యితర రచనలుగాని తిప్పి పంపబడాలని కోరుకునే వారు— వారి స్వంత చిరునామా గల తగినన్ని తపాలాబిళ్ళ అంటించిన కవరు పెట్టడం అవసరం.

★ రచనల గురించి పంపిన వెంటనే గాక ఎనిమిది వారాల తరువాత మాత్రమే వాటిపై నిర్ణయం కోసం ఎదురుచూడడం మంచిది. రచనల గురించి ఉత్తరప్రత్యుత్తరాలకి తావులేదు కాని—తప్పనిసరి పరిస్థితులలో వాటిపై వ్రాయవలసివస్తే రచయితలు— రచన పేరు— అది పంపిన తేదీ, వివరంగా వ్రాయండే, వాటి గురించి పరిశీలించడం కష్టం.

మా కార్యాలయానికి రచనలు తెచ్చి ఇచ్చేవారు కూడా పై నిబంధనలన్నీ పాటించాలి. వారికి కూడా స్వంత చిరునామా గల తగినన్ని తపాలాబిళ్ళ అంటించిన కవరు జత చెయ్యాలి అన్న నిబంధన వర్తిస్తుంది.

★ కార్టూన్లు పంపేవారు కూడా 8 వారాలలోగా మా మీద ఉత్తరాల దాడి చెయ్యకూడదు.. ప్రతీ కార్టూన్ వెనుక పూర్తి పేరు, చిరునామా వ్రాయాలి.

★ ప్రత్యేక సందర్భాలుగా వేసిన కార్టూన్ల కవర్పై ఆ విషయం వ్రాస్తే వాటి పరిశీలన త్వరితంగా జరుగుతుంది.

★ రచనల ఎంపిక తరువాత వాటి ప్రచురణ వీలు వెంబడి జరుగుతుంది.

రచయితలకు కార్టూనిస్టులకు [ఒక్క ఉత్తరాలు, ప్రశ్నావళి, డాక్టర్ సలహాల శీర్షికలో 'పద్య' వారికి తప్ప తతిమ్మా అందరికి] అవి పడ్డ "ప్రతు"లను— కాల క్రమంలో వాటి పారితోషికాలను పంపుతాము. కాపీలు టపాలో పోయే ప్రమాదం వుంటుందే తప్ప పంపకపోవడం జరుగదు.

సం॥



క థ లు

27.3.81 తేది సంచిక స్వప్న ముఖ చిత్రం చాలా ఆకర్షణీయంగా ఉన్నది. ప్రచురించిన కథలన్నింటిలో దినపత్రికలో "మెయిన్ హెడ్డింగ్" జూపి మూడు లోకాల దేవుళ్లు మాయమైన చక్కెర కె. జి. 3రూ. కథ బాగుంది.

శ్రీనివాసాపురం కనకవల్లి (పుంగనూరు)

* * *

27.3.81 సంచికలో కథలు బాగున్నాయి. 'చక్కెర కె. జి. 3రూపాయలు' వేరీ ఫైన్. ఈనాటి లోకపు తీరును రచయిత చక్కగా తెలిపారు. ఇప్పట్లో మంచికి, మానవతకు ఉండేస్థానం అంతే. రచయితకు నాధన్యవాదాలు. కన్నహృదయాలు సహజంగా ఉంది. 'రాగలహరి' సీరియల్ చాల చక్కగా ముగిసింది. రచయిత్రికి థాంక్స్. పత్రిక, కలర్ ఫోటోలు చాల బాగున్నాయి. కవితలు కమ్మగా ఉన్నాయి. ప్రతీ సంచిక ఇలాగే వివిధ శీర్షికలతో వెలువడాలని నా కాంక్ష.

బండారు వేదానందం (అనంతపురం)

* * *

కన్న హృదయాలు, పునరావృతం కథలు నాకెంతగానో నచ్చాయి. 'రాగలహరి' సీరియల్ మమ్మల్ని ఆకట్టుకుంది. కార్టూన్స్ కడుపుబ్బ నవ్వించేవిగా ఉన్నాయి.

దూడము నర్సింగరావు [మిట్టపల్లి]

* * *

27—3—1981 వెలువడిన ఆంధ్ర సచిత్రవారపత్రికలో పడినకథలు కన్నహృదయాలు, పునరావృతం, చక్కెర... ఈ మూడు కథలు చాలా బాగున్నాయి.

జి. సత్యనారాయణరావు సాంగ్లి (మహారాష్ట్ర)

సీ రి య ల్

ది. 27.3.81 తేదీన వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రికలో 'చక్కెర...' కథ హాస్యంగా చాలా బాగుంది. శ్రీ వేమకోటి సీతారామశాస్త్రి గారు రచించిన 'రాగబంధితులు' సీరియల్ చాలా బాగుంది. ఈ సీరియల్ కోసం మీ, మా ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఎప్పుడు వస్తుందా? అని ఎదురు చూస్తూ ఉంటాము.

పేటేటి చందూ [ఆదోని]

(66 వ పేజీ చూడండి)

సీరియల్

ఇంద్రసింహాసనం

సి. ఆనందారామం

(గత సంచిక తరువాయి)

5

నారదుడి మహతీనాదంతో నందనవన మంతా పరవశించి ఊగింది. ప్రతి ఒక్కరూ తమను తాము మరిచి చేతులు జోడించారు. లోకకల్యాణం కోరే ఆ దేవ ముని అందరినీ ఆశీర్వదిస్తూ ఇంద్రాణి మందిరం సమీపించాడు. మహతీనాదం చెవుల సోకగానే అభ్యంతర మందిరం నుంచి బయటకు వచ్చింది ఇంద్రాణి. నారదమునికి నమస్కరించింది. ఎందరెందరో బయట పడిగాపులు పడిఉన్నా ప్రవేశం లభించని తన అభ్యంతర మందిరంలోకి తానే స్వయంగా తీసికెళ్ళింది. ఆసనం చూపించి అతడు కూర్చున్నాక తను కూర్చుంది.

"ఇంద్రాణీ! ఎందుకు నన్ను రమ్మని వార్త పంపారు?'' నవ్వుతూ అడిగాడు నారదుడు.

"నారదా! ఇంకా నవ్వుతూనే అడుగుతున్నారా? నవ్వవలసిన సందర్భమేనా, ఇది!''

"అమ్మా! లోకాన్నిచూసి నవ్వగలిగినవాడే, ఏనాటికైనా, లోకాన్ని తన అదుపులోకి తెచ్చుకోగలడు. లోకాన్నిచూసి భయపడేవాడు కాదు. మీకైనా, ఇది నవ్వవలసిన సందర్భమే కదా!''

"నారదా! ఏంమాట్లాడుతున్నావునువ్వు? నా భర్త అజ్ఞాతవాసంలో ఉంటే, శత్రువు సింహాసనం ఆక్రమిస్తే, నాకు నవ్వవలసిన సందర్భమా?''

"ఇందులో అంత విచారించవలసిందేముందీ? ఇంద్రుడి బలహీనతలు మీకు మాత్రం తెలియవా? అప్పుడప్పుడు ఇలాంటి పరాభవాలు ఎదురయితే తప్ప అతనికి జ్ఞానం రాదు. కొన్నాళ్ళు అజ్ఞాతవాసంలో వున్నా ఆ తర్వాత సింహాసనం మీదకి వచ్చాక మరింత హెచ్చరికతో మసలుకొంటాడు.''

"ఆ తరువాత... సింహాసనం మీదకి వచ్చాక... అదసలు సంభవమేనా?...''

"ఎందుకలా నిరాశ పడతారు? నహుషుడు చేసిన మంచి కంటే, ఇంద్రుడులోని లోపాలే, అతడు ఇంద్ర సింహాసనం ఆక్రమించటానికి కారణం. మేధావి వర్గాలకు ప్రతినిధులయిన మునులు ప్రస్తుతానికి నహుషుణ్ణి సింహాసనం మీద కూచోపెట్టినా అతడి అసమర్థతని ఎక్కువ కాలం భరించలేరు. నహుషుడు కూడా ఇంద్రుడికంటే ఏ విధంగానూ ఉదాత్తుడు కాడు. ఆ బండారం బయట పడగానే, ఋషులే ఇంద్రుణ్ణి మళ్ళీ సింహాసనం మీదకి తీసుకొస్తారు.''

"కానీ, అదెప్పుడూ? ఆలస్యం ఏమాత్రం భరించలేకుండా వున్నాను.''

"అంతా మీచేతుల్లో వుంది. కార్యాచరణకు ఆస్కారం కలిగించటం వరకే నా వంతు. ఈ రోజే నేను వెళ్ళి నహుషుణ్ణి రెచ్చగొడతాను. భూలోకంలో కీర్తి ప్రతిష్ఠలు వృద్ధిచేసుకొంటేనే కాని, స్వర్గంలో సింహాసనం నిలవదని చెప్తాను. అగ్ని, వాయు, వరుణ, నిర్రుతులలో పరస్పర కలహాలు, అధికారదాహమూ రగిలిస్తాను. ఇదంతా మీకు సుముఖంగా తిప్పుకోవటం మాత్రం మీ వల్లనే అవుతుంది.''

జరిగినకథ — 2 : వృషపర్వపురావికి చెందిన రాక్షసరాజు వృషపర్వుని కుమార్తె శర్మిష్ఠ అందం, తెలివితేటలు, ధైర్య సాహసాలు కల రాకుమారి. ఆమె, మానవ రాకుమారుడు యయాతి ఇరువురూ ఒకరినివిడిచి ఒకరు వుండలేనంత గాఢంగా ప్రేమించుకొంటారు. యయాతిని కలుసుకొని తమ నగరంపై దేవతల దండయాత్ర ఆపించమని శర్మిష్ఠను వృషపర్వుడు ఆజ్ఞాపిస్తాడు. తమ అనుబంధానికీ, రాజకీయాలకూ తండ్రి ముడి పెట్టడం ఇష్టంలేకపోయినా యయాతిని కలుసుకోవచ్చుననేభావం ఆమెకు ఆనందం కల్గిస్తుంది. ఇంద్రుడు చేసిన ఘోరాలను సహించలేక సప్తఋషులు అతన్ని పదవీచ్యుతుని గావించి, ఆ స్థానంలో యయాతి తండ్రి నహుషుడ్ని నియమిస్తారు. ఆతన్ని ఏలాగయినా దింపేసి మళ్ళీ ఇంద్రుడ్ని ఆ స్థానంలో నిలబెట్టాలని ఇంద్రాణి శచీదేవి ఆలోచిస్తూ ఉంటుంది.

ఇంద్రాణి చిరునవ్వు నవ్వింది. ఆమె మనసులో లాలసనిండిన నహుషుడి చూపులు మెదిలాయి. అన్నింటికంటె తన చేతిలోని పదునైన ఆయుధంగా దానిని వినియోగించుకోవాలి.

నారదుడు ఆరోజే నహుషుణ్ణి కలుసుకున్నాడు. నారదుడిలో ఉన్న ఒక అద్భుత చాకచక్యం ప్రతివారితోనూ, ముఖమెదుట తనకు వారంటే, ఎంతో అభిమానమున్నట్లు మాట్లాడటం—తరువాత అందర్నీ పరిహాసం చేస్తాడు. అందరిలో లోపాలూ వెతికి వెతికి చూపిస్తాడు.

నహుషుణ్ణి చూడగానే చేయెత్తి "ఈ యుగాంతం వరకూ ఇంద్రపదవిలో ఉండు'' అని ఆశీర్వదించాడు. నహుషుడు ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బయిపోయి "అంతా మీ దయ!'' అన్నాడు.

"నా దయ కాదయ్యా! ప్రజల దయ! నీకు తెలియదా? భూలోకంలో ఒక వ్యక్తి కీర్తిప్రతిష్ఠలు ఎంతవరకూ నిలుస్తాయో, అంతవరకే ఆ వ్యక్తి స్వర్గంలో ఉంటాడు. తర్వాత పాతాళానికి జారిపోతాడు. అంచేత భూలోకవాసులంతా నిన్ను సత్పురుషుడవి భావించాలి!''

నహుషుడు కొంత అహంకారంతో "అలా అనుకోబట్టే కదండీ! నన్ను ఇంద్రపదవిలో ఉంచారు?'' అన్నాడు.

"అది నిజమే! అయితే, ఆ భావం నిలువుకోవాలి కదా! భారీగా దాన ధర్మాలూ, సత్కార్యాలూ చేస్తే నీ పేరు మరింతగా నిలబడుతుంది. కుబేరుడు నీవాడేగా నే చెప్తే దేముంది?''

కుబేరుడి సిరిసంపదలు నహుషుడి దృష్టిని ఏనాడో ఆకర్షించాయి. ఎంతటి వారికైనా అప్పులిస్తాడు. వడ్డీలు వసూలు చేస్తాడు. వడ్డీలపైన వడ్డీలు పెరుగు



తుంటాయి. అప్పు తీరదు. కుబేరుడి ధన రాసులు మరింత పెరుగుతుంటాయి. అతని సంతతివారు అన్ని లోకాలలోనూ వున్నారు. అనేక పేర్లతో డబ్బు దోచుకోవటమే వారి వృత్తి – అయితే వారంతా, సింహాసనంమీద ఎవరుంటే వారికి విశ్వాసపాత్రులయి ఉంటారు. పరిపాలనా వ్యవహారాలకూ, ప్రజలలో పలుకుబడి సంపాదించుకోవటానికి, మొదలైన వాటికి ఎంత కావాలంటే, అంత పెట్టుబడి పెడతారు. ఎందుకంటే, వారి అన్నిరకాల వ్యాపారాలకి పాలకవర్గంవారి అండదండలు కావాలి!

నహుషుడిని అలా ఆలోచనలో పడవేసి, అగ్ని దగ్గరకు వెళ్ళాడు నారదుడు.

"ఏమయ్యా! అగ్నిదేవా? ఇదెక్కడి న్యాయం?" అన్నాడు, బోలెడు ఆశ్చర్యపడుతూ.

అగ్ని నిజంగా ఆశ్చర్యపోతూ "అన్యాయం జరిగిందా? ఎవరికి?" అన్నాడు.

"నీకే!"

"నాకా! ఏం? నహుషుడు నన్ను పదవి నుంచి తొలగించి, మరెవరినైనా నియమించా అనుకుంటున్నాడా?"

"అయ్యో! పిచ్చినాయనా!" అని ఏంతో జాలిగా నవ్వాడు నారదుడు.

"ఎంత సేపూ నీ పదవి గోలేకాని, నీ అర్హత నువ్వు గుర్తించవు కదా! ఏం? ఇంద్రుడు అనర్హుడని సింహాసనం నుండి దింపేసినప్పుడు నువ్వెందుకు పదవిని అధిష్ఠించకూడదూ? ఎవడో భూలోకం నుంచి ఎందుకు రావాలి? నీకంటె అర్హుడా, అతడు? ఇదంతా తమ భూలోకంవాడు రావాలని ఋషులు పన్నిన కుట్ర."

"అవును సుమండీ! నాకా ఆలోచనే రాలేదు. అయ్యయ్యో!" తన చేతిలోంచి ఇంద్ర పదవి జారిపోయినట్టు బాధపడటం ప్రారంభించాడు అగ్ని.

"ఇప్పటికయినా మించిపోయిందిలేదు. మిగిలిన వారందరినీ నహుషుడికి వ్యతిరేకంగా తిప్పావంటే, నువ్వే ఇంద్రుడివి కావచ్చు."

అగ్నిని అలా ఆలోచనలో పడేసి వాయువు దగ్గరకు వచ్చాడు నారదుడు. సరిగా అగ్నితో మాట్లాడినట్లే మాట్లాడాడు – వాయువు లోనూ, తానేఇంద్రుడు ఎందుకు కాకూడదనే ఆలోచన ప్రబలం కాసాగింది.

"నువ్వూ, అగ్నీ చేతులు కలుపుకొంటే, ఏంచెయ్యలేరు?" అని అతని ఆశలను ఎగసన దోసి నిర్పతి దగ్గరకు వచ్చాడు నారదుడు. అతడి దగ్గర మాటలు మరో రకంగా ప్రారంభించాడు.

"నిర్పతీ! మన్యొక్కడివి కిరాతుడయిన వాడవి దిక్పాలకులలోకి వచ్చావు. కానీ, నీజాతి వారెవరయినా, ఉన్నతపదవులలోకి వచ్చారా? కుబేరుడూ, ఈశానుడూ మిత్రులు. ఇంద్రుడు కుబేరుడి మాట కాదనడు. అందుకే, దేవతల సేనాధిపతి పదవి మొదలు కొని అన్ని పదవులూ వాళ్ళ వాళ్ళకే పంచి పెడుతున్నారు. నువ్వూ దిక్పాలకులలో ఒకడివి కదా? నువ్వెందుకు ఇంద్రుడివి కాకూడదూ? నువ్వు ఇంద్రుడివయితే మీ వెనుకబడిన జాతుల

వారికి సాధ్యమయినన్ని ఉన్నత పదవులు ఇయ్యవచ్చు.''

నిర్ఋతి మనసులోనూ కల్లోలం చెలరేగింది. అయితే అతడి మనసులో ఆశ ఎంతో, నిరాశ అంత. కిరాతుడయిన అతడు దిక్పాలక పదవిలోకి రావటమే ఒక గొప్ప విషయం. లోకధర్మాన్ననుసరించి అతనిని దిక్పాలక పదవిలో ఉంచారేకాని, అతడికావిధమయిన ప్రాధాన్యమూ ఇయ్యలేదు. అతడి అనుయాయులెవరూ ఉన్నత పదవులలో లేరు. ఈ ఊగులాట అర్థంచేసుకున్నాడు నారదుడు.

''అన్నట్లు అగ్నికీ, వరుణుడికీ ఏవో స్పర్థలున్నాయికదూ? అగ్ని వాయువులు తామే ఎందుకు ఇంద్రపదవి పొందకూడదని అనుకొంటున్నారు. ఈ సంగతి వరుణుడికి చెప్పి, అతడితో చెయ్యికలిపి చూడు.''

నారదుడి సలహా నిర్ఋతికి చాలా నచ్చింది. అతడి ముఖంలో తనకు కావలసిన మార్పు గమనించి, అప్పుడు భూలోకంలోకి వచ్చాడు నారదుడు.

వర్షాలు లేక కొన్ని దేశాలు బాధపడుతున్నాయి పెను తుఫానులో కొన్ని దేశాలు ఊగిపోతున్నాయి. ఉప్పెనలతో మరి కొన్ని దేశాలు కొట్టుకు పోతున్నాయి.

అది మంచి అదనుగా తోచింది నారదుడికి— ''అవును. మరి దేవతలు ఆగ్రహిస్తే ఇంతే అవుతుంది. ఏంతైనా దేవతలు దేవతలే! ఇంద్రుడు ఏవో నేరాలు చేసినా, అతడు దేవతలలో వాడు. అతడే ఇంద్ర సింహాసనం మీద వుంటే, ఇన్ని అరిష్టాలు కలిగేవికావు'' అన్నాడు. జనంలో చాలామంది చదువుకున్న వాళ్ళూ, చదువుకోనివాళ్ళూ అందరూ దేవతలను నమ్మకమున్నవాళ్ళే! ఏంతైనా గొప్పవంశం గొప్పవంశమే! అనుకున్నారు. ఇంద్రుణ్ని ఆ పదవిలో ఉంచిన బ్రహ్మను గుర్తు చేసుకున్నారు. నహుషుడి కంటె ఇంద్రుడే మేలు! అనే ఆలోచన చాలామందిలో తలెత్తసాగింది. అరిష్టాలతో కరువు కాటకాలతో విసిగిపోతున్నారు జనం. తమను చల్లగా ఆదుకోగలిగే హస్తమేదో, వారికి బోధపడటం లేదు.

అప్పుడు తిరిగి ఇంద్రాణిదగ్గరకు వచ్చాడు నారదుడు. ''అమ్మా! రంగం సిద్ధం చేసేసాను. ఇంక నాటకం మీరే ప్రారంభించాలి!'' అన్నాడు.

ఇంద్రాణి చేతులు జోడించి ''అంతా మీ దయ'' అంది.

''జయీభవ'' అని ఆమెను ఆశీర్వదించి తన సంచారానికి బయలుదేరాడు నారదుడు.

6

ఇంద్రాణి అగ్నికి కబురు చేసింది. అతడు వెంటనే వచ్చాడు. ఇద్దరూ కూచున్నాక, ''ఎలా వుంది, నహుషుడి పరిపాలన?'' అంది

''ఏం చెప్పమంటారు? ఆ సమయంలో ఇంద్రుడంటె కోపం వచ్చి నహుషుణ్ని సింహాసనంమీద కూచోబెట్టాం కాని, అతని అసమర్థత తెలియనిదెవరికి? ముల్లోకాలనూ సమదృష్టితో పాలించటం, అతనివల్ల అవుతుందా? అతడు చేసేదంతా ఒక్కటే! తనవారి నందరినీ తీసుకొచ్చి స్వర్గంలోని పదవులన్నిటిలో వుంచుతున్నాడు. ఇలా కొన్నాళ్ళు జరిగితే స్వర్గమే రాక్షసుల వశమైపోతుంది.'', ఎంతో ఆవేదన ప్రకటించాడు అగ్ని. ఇంద్రాణి అతనివంక నిశితంగా చూస్తూ ''నా ఆవేదనకూడా అదే! ఇలాంటి అసమర్థుడికంటే, మీరు ఇంద్ర సింహాసనాన్ని అధిష్ఠించితే మంచిదికదా! అగ్ని లోకాధిపతిగా మరొకరిని నియమించుకోవచ్చు'' అంది. అగ్ని ఆనందంతో పరవశించిపోతూ తన ఆనందం అణచుకొంటూ.

''ఏంతమాట! అంతకంటే తమరే, పరిపాలనా భారాన్ని స్వీకరించవచ్చుకదా!'' అన్నాడు.

''అది కుదరదులెండి – ప్రస్తుతం లోకాలలో ఇంద్రుడిపైన సదభిప్రాయంలేదు. అదీకాక లోకకల్యాణం నా ధ్యేయం కాని, సింహాసనం కాదు. మీరు ఇంద్రుడు కావటమే నేను కోరేది''


''మీరు తలుచుకుంటే, అదెంతలెండి – ముల్లోకాలలోనూ మీ పట్టుగల పూజ్యభావం తెలియనిదెవరికి? ఇదివరలో మీ రొకసారి ఇంద్రపదవి కోరి తపసు చేయటానికి వెళ్ళబోయారుకదూ! తీరా ఆంగీరసుణ్ని మీ పదవిలో దించారని తెలుసుకొని, ఉన్నపదవి పోతుందేమోనని తపసు మానుకొని వచ్చేసారు''

నిర్ఘాంతపోయాడు అగ్ని – వేదునిజాలు ఏలా కాదనగలడు? తన అంతరాంతరాల్లోని రహస్యాలన్నీ ఆవిడ కనిపెట్టి తన ముఖంమీదే బయటపెడుతోంటే, ఇక తన గౌరవం ఏం నిలుస్తుంది? ''చిత్తం! చిత్తం!'' అన్నాడు ఏడుస్తూ, నవ్వుతూ.

''నహుషుడి అనుయాయులందరూ మీ పక్షం వచ్చేలాగ చూసుకోండి. నయభయాన ముల్లోకవాసులను మీవైపు తిప్పుకోవటానికి చూడండి. నా ప్రయత్నం నేనూ చేస్తాను.''

''అలాగే!''

అగ్ని సంతోషంగా వాయువును కలుసుకొని, ఇంద్రాణి తనకు ఇంద్రపదవి వచ్చేలా ప్రయత్నిస్తున్నదని చెప్పాడు. వాయువు ''అలాగా! అయితే ఇకనేం? మన ఆలోచన



ఇంద్రసింహాసనం

నెరవేరినట్లే ?'' అని పైకి సంతోషంగా అన్నా, అతడి మనసులో ఆ సంతోషం ఏమాత్రంలేదు. అగ్నిని అడ్డుగా పెట్టుకొని, నహుషుణ్ని పదవీచ్యుతుణ్నిచేసి, ఆ తరువాత తానే ఇంద్రుడు కావాలని అతడి ఆశ. అగ్నికి తెలియకుండా వాయువు కూడా, ఇంద్రాణి దర్శనానికి వచ్చాడు.

''ఏం ? వాయుదేవా ? ఇలావచ్చారు ?'' తనకు ఏమీ తెలియనట్లే అడిగింది.

''అమ్మా ! తమరు అగ్నిని ఇంద్రపదవిలో ఉంచుతానని అన్నారట! అతడు సర్వభక్షకుడు కదా ! ఇంద్రపదవే అతడికి దక్కితే, ముల్లోకాలనూ చప్పరించెయ్యడా ?''

''అవును ! నాకీ ఆలోచనే రాలేదు పోనీ, మీరు ఇంద్రుడయినా బాగుంటుంది. కానీ, అగ్నీ మీరూ స్నేహితులనుకొంటానే !''

''అవుననుకోండి ! కానీ లోక కల్యాణం కోసం ఇలాంటి స్నేహాలను లెక్కచెయ్యకూడదు. నేను కోరేది సింహాసనం కాదు.''

''నాకు తెలీదూ ? కానీ, మీ ప్రయత్నాలు అగ్నికి తెలిస్తే మీతో సహకరిస్తాడా ?''

''మీరు తెలియనీయకపోతే, ఎలా తెలుస్తుందమ్మా !''

''నాదగ్గిర రహస్యాలు నా మనసులోనే ఉండిపోతాయి. అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకురావు. మీరు నిశ్చింతగా ఉండచ్చు.''

''అత్యవసర పరిస్థితుల్లో తప్ప'' అనే మాట అదోకలా వినిపించింది వాయు దేవుడికి. అయినా, ఇంద్రాణిని వివరాలడిగే సాహసాలతనికి లేవు

''దేనికయినా, ముందు నహుషుడి పట్ల జనంలో విరక్తిభావం కలగాలి !'' అందించింది ఇంద్రాణి.

''చిత్తం! ఆ ప్రయత్నంలోనే ఉంటాను'' అని నమస్కరించి వెళ్ళిపోయాడు. అప్పుడు తనలోతను నవ్వుకుంది. అంతలో ఆమె గూఢచారిణులైన ముగ్గురు దేవకన్యలువచ్చారు. వారి ముఖాలలో సంభ్రమం చూసి, ఏదో ముఖ్యమయిన విశేషమే అనుకొని చెప్పమన్నట్లు చూసింది. వాళ్ళు నమస్కారాలుచేసి ''అమ్మా! రాక్షస రాజకన్యను ఎవరో రాక్షసభటులే, మన స్వర్గం పొలిమేరల్లో దింపారు. ఆమె అద్భుత సౌందర్యవతి. పేరు శర్మిష్ఠ. స్వర్గానికి ఎందుకు వచ్చిందో అర్థం కావటంలేదు. శత్రురాజ్యంలోకి అంత నిర్భయంగా ప్రవేశించిన కన్యను చూసి మాకు ఆశ్చర్యం కలిగింది.'' అని చెప్పారు. ఇంద్రాణి మనసులోనూ ఆశ్చర్యం నిండిపోయింది. వెంటనేలేచి ''మిగిలిన విషయాలన్నీ తరువాత మాట్లాడతాను, మీరు వెళ్ళండి.'' అని తన విమానం మీద స్వర్గం అంతా పరిశీలించుకుంటూ, శర్మిష్ఠ ఉన్నచోట విమానం దింపి, తాను దిగి శర్మిష్ఠను సమీపించింది. ఇంద్రాణిని చూసి శర్మిష్ఠ బెదిరిపోతూ చేతులు జోడించింది. పాలుకారే చెక్కిళ్ళతో, అమాయకంగా నిలబడ్డ ఆమెను చూసి ''ఈ పసిపిల్ల, శత్రు గూఢచారిణి కాదు. అంత గడుసుతనం, చాకచక్యం కనిపించటం లేదు. మరెందు కొచ్చిందో, ఈ పరలోకంలోకి ?'' అనుకొంది. నమస్కరించిన ఆమెను ''ఇష్టకామ్యార్థసిద్ధిరస్తు'' అని ఆశీర్వదించి ''శర్మిష్ఠా! ఇక్కడి కెందు కొచ్చావమ్మా ?'' అని అడిగింది అభిమానంగా.

''మీరెవరు ? నా పేరు మీ కెలా తెలుసు ?

''నేను ఇంద్రాణిని. నాకన్ని విషయాలూ తెలుస్తాయి.''

''ఇంద్రాణి అంటే, ఇంద్రుడి భార్య కదూ ! అంటే, మీరు, ఇప్పుడు ఇంద్రుడిగా ఉన్న...''

''కాదు ! కాదు ! 'శర్మిష్ఠ మాటలు పూర్తికాకుండానే కోపంగా అడ్డుతగిలింది. ''నేను వెనుకటి ఇంద్రుడి భార్యను. అయినా లోకం ఇప్పటికీ నన్నే ఇంద్రాణి అనే వ్యవహరిస్తోంది! ప్రజల మనసులో నా స్థానం అలా స్థిరపడిఉంది నేనూ 'ఇంద్రాణి' అనే ఆ సంబోధనను సవరించలేదు. ఎందుకంటే, అతిత్వరలో నేను నిజంగా ఇంద్రాణిని కాబోతున్నాను ఈ స్వల్ప వ్యవధిలో మార్పు లెందుకని ఇంద్రాణిగానే ఉన్నాను.''

ఇంద్రాణి కోపానికి బెదిరింది శర్మిష్ఠ. తడబడుతూ ''క్షమించండి !'' అంది. ఇంద్రాణి మనసు కరిగిపోయింది.


''ఈ ముగ్ధ ఏంసాధించాలని వచ్చింది?'' అనుకొంది. శర్మిష్ఠ భయం పోయేలాగ బుజ్జగింపుగా అనునయిస్తూ ''ఎందుకొచ్చావమ్మా ఈ లోకానికి ?'' అంది.

శర్మిష్ఠ సంకోచంగా చూసింది.

''పిచ్చిపిల్లా ! ఇది దేవతల రాజ్యమని నిర్భయంగా తిరుగుతున్నావు కాబోలు ! దేవత

భద్రత అన్నది కేవలం ఒకే తాళంపై ఆధారపడినప్పుడు ఉన్నది ఒక్కటే తాళం, అదే...

నవ-తాళ్



అవును గోద్రెజ్ 'నవ-తాళ్' ఇతర మామూలు తాళాల కన్నా కాస్త ఎక్కువ ఖరీదే, అయితే మీ భద్రతకు పూర్తిగా నమ్మదగ్గ ఒక తాళంపై కొంచెం ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టడము వివేకం. చూసేందుకు ఇతర తాళాలు 'నవ-తాళ్' లా కనిపించవచ్చు కాని పనితనం నాణ్యత విషయంలో అవి దీని ఛాయకు కూడ చేరలేవు.
విరగని తీరులో యాంత్రిక శక్తితో ఇది తయారుచేయబడింది. అందుచే 'నవ-తాళ్' కేవలం దాని యొక్క తాళం చెవితోనే తీయుట సాధ్యం.

నాలుగు సైజుల్లో దొరుకును:

40 మి.మీ	5 లివర్లు
50 మి.మీ	6 లివర్లు
65 మి.మీ	7 లివర్లు
85 మి.మీ	8 లివర్లు

ఇత్తడితో పోత పోయబడి అధిక దృఢత్వం కోసం 'రివెట్లు' లేకుండా ద్విగుణీకృతమైన 'కేసింగు' కలది. బ్యాంకుల్లో, ఆఫీసుల్లో, దుకాణాల్లో ఫ్యాక్టరీలలో, గిడ్డంగులలో యిళ్ళల్లో ఎక్కడ భద్రత అవసరమో అక్కడ 'నవ-తాళ్' భద్రత నిస్తుంది. తాళాలు చేయుటంలో 80 సంవత్సరముల పైగా అనుభవం గల గోద్రెజ్ వారిచే తయారుచేయబడింది ఇది. దేశం అంతట్లోనూ అత్యధికంగా అమ్ముడయ్యే తాళం "గోద్రెజ్ నవ-తాళ్" అవటంలో ఆశ్చర్యం ఏముంది.

గోద్రెజ్ Godrej

KA-NT 1/80 TEL

లైనా, రాక్షసులైనా, శత్రువుల విషయంలో రాక్షసంగానే ప్రవర్తిస్తారు. నువ్వెందుకొచ్చావో చెప్పు. నీ కోరిక సమంజసమైనదైతే, నీకు సహకరిస్తాను. లేకపోతే, సురక్షితంగా మీ రాజ్యంలో చేరుస్తాను. ఇలా తిరగటం నీకు చాలా ప్రమాదం.''

శర్మిష్ఠకేదీ పాలుపోవటంలేదు. తండ్రి తనను పంపుతున్నప్పుడు తన రాకలో ఉద్దేశం అతిరహస్యంగా ఉంచాలని ఎన్నో హెచ్చరికలు చేసాడు. ఇప్పుడీవిడ ఇలా భయపెడుతోంది. ఆలోచనలోపడ్డ శర్మిష్ఠను చూసి చాలా జాలి కలిగింది ఇంద్రాణికి.

''శర్మిష్ఠా! నువ్వెందుకో సందేహిస్తున్నావు. నువ్వెవరివయినా, నావల్ల నీకేవిధమయిన అపకారమూ జరగదని అభయమిస్తున్నాను. నువ్వు నహుషుడి పరివారంలో ఎవరి కంటబడ్డా నిన్ను అప్సరసగా మార్చేస్తారు. అప్సరసలంటే, ఎవరో నీకు తెలుసుగా !''

ఇంద్రుడి సభలో నాట్యాలు చేస్తూ, ఇంద్రుడు ఎవరిదగ్గరకు వెళ్ళమంటే, వాళ్ళ దగ్గిరకు వెళ్తూ, ఇంద్రుడు ఎవరిని ఆహ్వానించినా, వారిని ఆనందపరుస్తూ... భయంతో, జుగుప్సతో వణికింది శర్మిష్ఠ. పసిపిల్లలా ఇంద్రాణిని సమీపించింది. ఆమె చుట్టూ చెయ్యివేసి తన హృదయానికి హత్తుకొంది ఇంద్రాణి తన కుమార్తె జయంతిని హత్తుకొన్నట్టే అనిపించింది. ఆ ప్రేమలో కరిగిపోయింది శర్మిష్ఠ. ''అమ్మా! యయాతి రాకుమారుడు నన్ను...'' అని ఆగిపోయింది, ఇంద్రాణికి సర్వమూ అర్థమయి పోయింది. యయాతి రాక్షసులతో యుద్ధానికి తండ్రికి సహాయపడటానికి వచ్చాడు. అతడికోసం వచ్చిందా ఈ పసిపిల్ల ? తనే వచ్చిందా ? ఎవరైనా పంపిఉంటారా ? రాక్షసభటులు దింపారనికదూ. తన దేవకన్యలు చెప్పారు ? అంటే తండ్రి పంపి ఉంటాడు. బహుశః యయాతిని వలలో వేసుకుని యుద్ధం ఆపటానికై ఉంటుంది. అయ్యో! అభం శుభం తెలియని ఆడపిల్లలు సహితం ఈ రాజకీయాలకు బలి అయిపోతున్నారు కదా!

''శర్మిష్ఠా ! నిన్ను సురక్షిత ప్రదేశంలో కాపాడతాను — యయాతితో సమావేశమూ కల్పిస్తాను, అంది. చివరి మాటతో శర్మిష్ఠకి ఏ ఆలోచనా రాలేదు. ఇంద్రాణితో విమానమెక్కింది.

విమానంలోంచే ''అడుగో యయాతి !'' అని చూపించింది. కొందరు దేవలోక యోధులతో, అస్త్ర ప్రయోగాలు అభ్యసిస్తున్నాడు యయాతి. విమానం కిటికీలోంచి అతణ్ని చూసి తనను తను మరిచి క్రిందకు దూకేయబోయింది శర్మిష్ఠ. సమయానికి ఇంద్రాణి గట్టిగా పట్టుకొంది. నవ్వుతూ ''తొందర పనికిరాదు. దేనికైనా సమయం రావాలి'' అంది. శర్మిష్ఠ సిగ్గుపడింది.

యయాతిని చూసి ఇంద్రాణి కూడా మనసులో మెచ్చుకొంది. ధీరుడైన ఈ యువకుడు తండ్రికి అండగా ఉన్నంతవరకూ నహుషుణ్ని పడగొట్టడం కష్టం. ఇతడు తన తండ్రిని అసహ్యించుకొనేలాగ చెయ్యగలిగితే!...తనపాలిట వరంలాగవచ్చింది శర్మిష్ఠ.

విమానం ఇంద్రాణి భవనం ముందు దిగింది. శర్మిష్ఠను తన భవనంలోకి తీసికెళ్ళింది. ''స్వర్గలోక మంతటిలో నహుషుడు సహితం ప్రవేశించలేని భవనం ఇదొక్కటే ! ఇక్కడనువ్వు సురక్షితంగా ఉంటావు. ఇప్పుడే యయాతిని రప్పిస్తాను. నువ్వు స్నానంచేసి అలంకరించుకో!'' అని స్నాన మందిరం చూపించింది. దేవకన్యలను పిలిపించి వారితో విషయమంతా చెప్పి ''ఈ విషయం అతిరహస్యంగా యయాతికి చెప్పి వీలయినంత త్వరలో అతడినిక్కడికి తీసుకు రండి. మీ చాతుర్యమంతా చూపించాలి!'' అని ఆజ్ఞాపించింది.

కొద్దిసేపట్లోనే యయాతి ఇంద్రాణి భవనంముందు నిలబడి ఉన్నాడు. విజయం సాధించినందుకు పట్టరాని ఆనందం కలిగింది ఇంద్రాణికి. యయాతి చేతులు జోడించి నమస్కరించి ''అమ్మా! లోపలికి రావచ్చునా ?'' అన్నాడు.

''నిరభ్యంతరంగా రావచ్చును. ఈ గదిలోకిరా ! నీ కోసం ఎవరు నిరీక్షిస్తున్నారో, చూడు !'' ఆదరంగా ఆహ్వానించింది. ఆమె వెంట అభ్యంతర మందిరంలోని గదిలోకి ప్రవేశించాడు. అక్కడ చక్కగా అలంకరించుకొన్న శర్మిష్ఠ హంసతూలికా తల్పంపైన కూర్చొని ఉంది. యయాతిని చూడగానే లేచింది. ఆమె కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి. నిలబడలేక తూలింది. యయాతి చేతులు జాపాడు. ఆ చేతులలోకివాలిపోయింది. ఆ జంట నక్కడ వదిలి తను వచ్చేసింది ఇంద్రాణి.

(ఇంకా ఉంది)

చేయెత్తి జైకొట్టు తెలుగోడా!

మా విజయమే మా లక్ష్యం — మా పూర్వ విద్యార్థులే మాకు సాక్ష్యం.

1980 లో మా వద్ద చదివి మెడికల్, ఇంజనీరింగ్ ఎంట్రన్సు పరీక్షలో నెగ్గినవారి వివరాలు చూడండి.

1980 మెడికల్ ఎంట్రన్సు ఫలితాలు

100011 100094 100137 100142 100203 100227 100235 100236 100280 100292 100328
100352 100362 100372 100386 100405 100407 100422 100453 100454 100471 100478
100487 100496 100536 100571 100586 100590 100595 100597 100640 100698 100743
100788 100799 100885 100892 100910 100916 100942 101020 101103 101190 101213
101250 101258 101390 101606 101661 101778 101796 101840 102018 102072 102137
200021 200179 200190 200275 200323 200341 200441 200584 200636 200769 200874
200880 201004 201146 201168 201400 201512 201531 201579 201637 300003 300037
300054 300071 300096 300105 300128 300248 300303 300311 300381 300496 300500
300570 300672 300700 300721 300726 300732 300856 300987 301096 301217 301241
301243 301244 301262 301285 301393 301441 301474 301555 301577 301667 400072
400077 400120 400170 400258 400412 400436 400442 400466 400532 400577 400592
400600 400607 400630 400699 400751 400803 400812 400874 400977 400987 401004
401005 401033 401046 401069 500033 500037 500070 500072 500091 500106 500110
500115 500119 500122 500128 500133 500135 500138 500228 500286 500326 500357
500374 500398 500404 500421 500423 500514 500578 500662 500679 500711 500737
500749 500755 500771 500802 500826 500829 500888 500917 500987 501000 501035
501081 501096 501213 501245 501281 501302 501335 501391 501465 501489 501553
501682 501716 501808 501868 501877 501880 502052 502123 502332 502404 502431
502435 502477 502602 502769 502839 600001 600020 600034 600058 600086 600087
600099 600137 600200 600243 600348 600380 600442 600502 600559 600580 600695
600701 600882 600992 601039 601125 601339 601507 601508 601572 601630 601703
601735 601750 601763 601960 602012 602208 602468 602952 602953 602987 603156
603325 603505 603526 603544 603607 603687 603819 604007 604009 604047 604097
604509 604512 604533 604678 604800 605143 700049 700069 700098 700159 700259
700263 700272 700367 700417 700480 700525 700538 700566 700724 700751 700763
700810 700864 700966 700970 701358 800062 800091 800167 800181 800220 800237
800270 800277 800364 800392 800565 800740 800809 800811 800824 800841 800856
800898 800989 801100 801138 801221 801240 801325 801399.

1980 ఇంజనీరింగ్ ఎంట్రన్సు ఫలితాలు

53, 62, 131, 169, 298, 337, 339, 340, 353, 430, 489, 528, 561, 640, 686, 777, 835, 1021, 1054, 1062, 1069, 1082, 1090, 1217, 1227, 1262, 1350, 1407, 1484, 1887, 1997, 2542, 2569, 2990, 3067, 3345, 3351, 3532, 3841, 3955, 3989, 4153, 4417, 4455, 4507, 4575, 4584, 4587, 4634, 4675, 4959, 5022, 5138, 5570, 5976, 6544, 6984, 6991, 7885, 7886, 8469, 10362, 10539, 10560, 12531, 12628, 12913, 12947, 12951, 14254, 15199, 15396, 15498, 15746, 15962.

విశాల భారతదేశంలో ఎవరైనా ఎప్పుడైనా ఇటువంటి ఫలితాలను సాధించారా? ★ ఆలోచించండి — రండిపోదాం పైపైకి!

★ రెండవ సంవత్సరం ఇంటర్ పరీక్షలయిన వారం రోజులలో క్లాసులు ప్రారంభమవుతాయి. ★ I Year ఇంటర్‌లో గ్రూపులో 70 శాతం మార్కులు వచ్చిన F.C. వారు, 50% మార్కులు వచ్చిన B.C., S.C., S.T., విద్యార్థులు మాత్రమే ప్రవేశానికి అర్హులు.

ఇంకా వివరాలకు:


రవి కళాశాల

బ్రాడీపేట, గుంటూరు—2

C.V.N. ధన్ M.A., డైరెక్టర్. ♦ C. ఝాన్సీలక్ష్మీబాయి, M.A., M.Ed.

ఫోన్లు: 20917, 21192, 21545 ★★ హాస్టల్సు: 21945, 24663, 24465

SUVARNA





వంటలు

విజిటబుల్ ఖైమా

కావల్సిన వస్తువులు :— పనసకాయ పొట్టు – పావుకిలో, నూనె – 100 గ్రా., పచ్చికొబ్బరికోరు – 100 గ్రా., అల్లం – 25 గ్రా., పచ్చిమిర్చి – 50 గ్రా., లవంగాలు – 8, ఏలకులపొడి – 1 స్పూను.

మొదట పనసకాయ పొట్టును శుభ్రంచేసుకోవాలి. వెడల్పాటి కళాయిలో నూనెపోసి, అందులో పచ్చిమిర్చి ముక్కలను, అల్లం ముక్కలను దోరగా వేయించాలి. ఆటుపైన పనసకాయ పొట్టును అందులో కలిపి లవంగాలను, ఏలకుల పొడిని, పచ్చి కొబ్బరి కోరును మిశ్రమం గావించాలి. అడుగంటకూడదు కాసేపు చిన్న నిప్పు సెగమీదవుంచి మూత బెట్టాలి. తగినంత ఉప్పును ఆఖరున జల్లాలి. ఈ విజిటబుల్ ఖైమా అన్నంలోకి, టిఫెనలోకి వెరైటీగా వుంటుంది.

— కె. సీతాదేవి


రొయ్యల ఆవకాయ

కావలసిన వస్తువులు : రొయ్యలు – ½ కిలో, నూనె – 1/4 కిలో, ఆవాలు – 50 గ్రాములు, పచ్చికారం – 50 గ్రాములు, మెత్తని ఉప్పు – 100 గ్రాములు, నిమ్మకాయ పులుసు – 1 కప్పు, వెల్లుల్లిపాయలు – 2, పసుపు – 1 స్పూను.

తయారు చేయు విధానం : రొయ్యలు వలిసి శుభ్రముగాకడిగి గట్టిగా పిండవలయును. పొయ్యి మీద కళాయి పెట్టి అందులో సగం నూనె పొయ్య వలయును. ఇది కాగిన తరువాత రొయ్యలు అందులో వేసి ఎర్రగా వేప వలయును. ఇది చల్లారిన తరువాత కారము, ఆవపిండి, నూనె, వెల్లుల్లిపాయలు, ఉప్పు, పసుపు, నిమ్మరసము అన్నీకలిపి జాడిలో వెయ్యవలయును. మరుసటి రోజు మళీ కలిపి ఉప్పు చూచి వాడుకొనవలెయును. ఇది 2, 3 నెలలు వరకు నిల్వయుండును.

—జ్యోతి.

ఈ వేసవిలో ఎక్కడ చెమట పేలుడు సంభవిస్తుంది?



ఎక్కడ పేలినప్పటికి, జాన్సన్స్ ప్రిక్లిహీట్ పౌడరుతో అరికట్టండి. ఒక్క జాన్సన్స్ ప్రిక్లిహీట్ పౌడరు మాత్రమే 3 రకాలుగా పనిచేయు బుజువైన ఔషధీయుక్త ఫార్ములా కలిగియున్నది.

- చెమటను పీల్చుకొని, చర్మముల రంధ్రములను మూసివేయుటను అరికడుతుంది.
- క్రిముల పెరుగుదలను నిరోధిస్తుంది.
- చల్లదనం, హాయిని చేకూర్చి తక్షణ ఉపశమనము చేకూరుస్తుంది.

స్నానము తదుపరి మరియు నిద్రపోవుటకు ముందు జాన్సన్స్ ప్రిక్లిహీట్ పౌడరు విరళంగా చల్లండి. అది ఒక్కటే ఔషధీయుక్తమైన పౌడరు; చెమట పేలుడు నుంచి ఉపశమనమును కల్గించేది—తక్షణమే.



చందనపు సువాసనలో గూడా దొరుకుతుంది.

ఒక్క జాన్సన్స్* ప్రిక్లీహీట్ పౌడరు మాత్రమే మంటను ఆపుతుంది, దురదనుంచి ఉపశమనం ఇస్తుంది. తక్షణమే.

Johnson & Johnson

* Trademark © J&J 75

OBM-4317/R Tel

ఈకాలం

— వాణీప్రియ



"అమ్మా..."

"ఆఁ రావే, నిన్నంతా..."

"అమ్మా, జల్దీ బాసాన్లెమ్మి. నేబోవాలె"

"మళ్ళీ ఎక్కడికే? ఈ మధ్య బొత్తిగా మహారాణిలా చేస్తున్నావ్! నిన్నంతా రానేలేదు. ఇవ్వాళ గుర్రమెక్కి వచ్చావ్?"

"మళ్ళేంజేయమంటివి? నిన్న నాయింటికాడ ఎవ్వరూ లేకుండ్రి, నా బిడ్డ కననికి వచ్చింది ఇప్పుడు దానికి ఏేము, ఆడనే వుండిపోయిన!"

"నిన్న సరే, ఇవాళ ఏమాయె? రోజూ ఇలా చేస్తే నేనేంచావాలి? తెల్లారితే పండగ. ఇల్లు తుడవాలి, ముపాలా దంచీయాలి.. ఇంకా ఎన్నో!"

"అమ్మా, అమ్మ, ఇయ్యాల తుడ్సి, నే బోవాల. జల్దీబోవాల, అందుకే పొద్దుగల వచ్చిండ, మా వోళ్ళంతా "సుజాత" సిన్మాకి పోతుండ్రు, పదకొండు గంటలకంతా తేటరు కాడికి రమ్మని సెప్పిండు"

"బాగుంది నీ వరస! నీ సినిమా కోసం ఇక్కడ పనులన్నీ వదిలిపెట్టి పోతావటే! నేను ఎన్ని పనులు మానుకోను? అదంతా కుదరదు ... ఇవ్వాళ ఇల్లు తుడవ్వాల్సిందే, తెల్లారితే పండగ"

"గట్లంటెట్లమ్మా! ఆ సుజాత శానా దివాళా యెవచ్చి, పోతుందంటుండ్రు- నేపోవాలె."

'అదంతా కుదరదు, పనులన్నీ అయ్యాకే బయలుదేరు."

"ఏందమ్మా, నేం మడుసులం కాదా? మాకీ ఖాయిషుండదా! ఏం! మీరు మొన్న అవతలమొన్న సిన్మాకి నన్నింటికాడ బెట్టి పోలా? నేనుండలా మీరొచ్చేదాకా? సందెకొచ్చి ఇల్లు తుడిచిపో."

"సరే మాటలు నేర్చావ్! కాని సాయంత్రం వాకు వచిచేసి పెట్టాలి."

"నే సెప్తున్నాగా, నేసేసిపో!"

* * *

"మల్లమ్మా,"

"అమ్మ, వస్తుండా"

"అదేమిటే? నే ఆరవేసిన చీరె అలా మడుస్తున్నావ్! నేను మడిలో వేసుంటే!"

"నాకేం ఎర్కమ్మా! గాలికి చీరె ఎగిరి ఆడ పెత కుండీలో పడుంటే పట్కుని మడుస్తుండా."

"బాగుంది? నీవు ముట్టుకున్న చీరె నేను కట్టుకోవాలిటే! ఆ కొళాయి కింద పడేసి తడుపు, మళ్ళీ ఆరేసుకుంటాను"

"ఏమయిందమ్మా! నేనూ ఇప్పుడే తానం జేసిన, ఉతికిన సీరె కట్టుకున్నా ఇప్పుడు నీ సీరె తడుపుతే ఆయనా? మబ్బులు సూడు ఎట్లొస్తున్నాయో!"

"సరేలే, అలా పెట్టు. ఇంద ఈ పచ్చడి తీసుకో."

* * *

"నేను ఇయ్యాల పన్కొకి రానమ్మా."

"మళ్ళీ ఏమిటే నీగోల! వారంలో మూడవసారి, నీవు ఎగ్గొట్టడం!"

"నేనేం జేతు? నా బిడ్డకి నొప్పులొచ్చినయ్! దావఖానకి తోలుకు పోవాలె మూడవ రోజు ఆపరేశను సేస్కుంటుందట! దానికి ఎవరు సేస్తారు సెప్పమ్మా?"

"నీ పెద్దకూతురు ఏంచేస్తుందే? ఉండ కదా ఇంట్లో!"

"అదెట్ల సేస్తది? బీడీలు కడ్తది! దాని మొగుడి శాకిరీ సేస్తది! బీడీలు కట్టకుంటే రోజుకి రెండురూపాయలు నుక్సాన వుద్ది. దావఖానలో నేనే ఉండాల."



REX రెక్స్ ఉత్పాదకుల నుండి REX రెక్స్ ఉత్పాదకుల నుండి REX రెక్స్ ఉత్పాదకుల నుండి REX రెక్స్ ఉత్పాదకుల నుండి

CASCP-4-244TL

''ఇక్కడెట్టా వే...? నేనెలా పతిమత సుయ్యేది? పిల్లల మ్యాళ్ళవేళకి అన్నం వండాలా! సమయానికి నీళ్ళు లేకపోతే ఎలా చావమ!''

''ఎట్టైనా సెప్పమ్మా. వేవెంపూర్కనే రాకుంటినా! ఇప్పుడు టైమున్నది ఎట్టుండ, నాల్డివాలు ఎట్టైనా పిస్కండి.''

* * *

''మల్లమ్మా''

''అమ్మ''

''ఇంద, నీ జీతం పట్టు''

''ఏంటమ్మా. ఏ ద్రాపాయలు పస్తుండు?''

''నీవు ఈ నెల మొత్తం ఏడు దినాలు పన్లోకి రాలేదు. అందుకని''

''అమ్మ గట్లంటే ఎట్టా? మీ ఇంటికే నేంటి. ఏ ఇంటికీ పోలే, అందరూ గిట పట్టే మేమెట్ల బతకాలే?''

''మరి నీవెందుకి విడవాలి? నీ బదులు గా ఎవర్నైనా పెట్టకపోయావా?''

''ఎవరొస్తారమ్మా? అశమ్మకి సేయమని సెప్పిన. అవిడకి ఈలగాదంది! బాన్నము, కాల్మొక్కుత, పెన్సిల్ బట్టకు.''

''అదంతా కుదరదు, అయ్యవట్టే ఇవ్వమన్నారు, అయన్నే సాయంకాలం అడుగు రాదేముంది?''

ఈ కాలం

'అయ్యవడిగే మొత్తం పైసల్దిస్క పోతా.''

''నీ ఇష్టం.''

* * *

''అయ్యా...''

''ఏమిటి మల్లమ్మా?''

''అయ్యా, మీరు మొన్న స్ట్రైకు సేసినారు ఎందుకయ్యా?''

''అదా, మాకు జీతాలు ఎక్కించమని (పెంచమని) బోనసులు సరిగా ఇవ్వటం లేదని''

''ఎందుకయ్యా? మీకు మస్తుగా పైసలొస్తాయి గందా! మల్లయాల సేసినారు?''

'ఏం సరిపోతుంది మల్లమ్మా! పిల్లలు నెమ బతకాలా! పిల్లల మ్యాళకి ఫీజులు కట్టాలా! ధరలు మండిపోతున్నాయ్. చక్కెర, కిరోసిన్‌కి పెరాగాయి పోతూంది. ధరలు పెరిగిపోతూంటే ఏంచేయాలి, స్ట్రైకులు చేయక?''

''మల్లా, అల్లో ఫైకున్నారా?''

''వస్తే కోకేం చేస్తారు? మేం ఒక్కనాడు పని మానేస్తే, వాళకు లక్షలు నష్టం వస్తుంది''

''అయ్య, మల్లా, మీరు అప్పుడప్పుడు సెలవలు పెడుతుంటారుగందా, కిందట్నే మీకు వల్లు బాగలేకపోతే పదిహేను దినాలు ఇంట నే వున్నారుగంద, అల్ల మీ జీతాలు పట్టుకుంటారా?''

''ఎలా పట్టుకుంటారు? మాకు క్యాజువల్ లీవులు, మెడికల్ లీవులు, అంటే ఏదైనా రోగం వస్తే దానికన్నమాట, ఎర్నడ్ లీవులు అమంటాయి మల్లమ్మా, దానికంతా జీతాలు పట్టుకోరు.''

''అయ్యా, మల్లా, మేం పనిమనుషులం, పొద్దుగాలె పని. మీరు సెప్పిన పనులన్నీ సేస్తాం, విసుగులేకుండ పొద్దుగూకేదాకా ఈడనే పడుంటా. మొన్న మీ పెద్దమ్మాయి వస్తే ఆవిడ పాపకి పదిహేను రోజులు పిల్చుపోతే, నేనేమయినా అడిగిండనా? మీరు ఏవేవో సెలవులు తీసుకుంటరు, మీకు మస్తుగా జీతాలు ఇస్తరు, అయినా సాల్దని మీరు స్ట్రైకు పేడ్తారు, లొల్లిపెడ్తరు. మీకు యాటా బోనస్ ఇస్తరంట, అప్పుడప్పుడు వూర్లకు పోనీకి డబ్బులిస్తరంట మాకు మీరిచ్చేది నెలకు ముప్పయి రూపాయలు నామవోయాల వచ్చి పన్లోకి రాకుంటే పైసల పట్టేండ్రు. ఈనెల నా బిడ్డ కన్నది దానికి సేయనీకి నాల్దినాలు రాలే. ఓ రోజు పిస్మకి పోయినా, ఓ వాడు సుట్టాలొచ్చిండు మొత్తం ఏడు దినాలు రాలే నాకు అవసరమై రాలే నేను ఒల్లొంగక రాకుంటినా దొరా! ఇట్టా సేయకుండ్రి నాకు ఇంకా సిన్నపిల్లగాడుండడు. ఫీసు కట్టాలె బాలెంతకి సక్కెర కొనాలె, అయ్యా బాన్సను, పూర్తి జీతం ఇయ్యండ్రి''

''అసని పెనుకూలా, ఇందుకేనా అంత ఆరా తీశావు? భలేదానివే! సరేలే, ఇంద ముప్పయి రూపాయలు.''

''అయ్య దొర, కాల్మొక్కుతా..., మొన్న శీతాపతయ్యగారింట్ల నన్ను పనికి వుంటవా అనిండు నెలకు ఎలప్పై రూపాయలు ఇస్తరంట.. కానీ చానా దినాల్నించి ఈడ సేస్తున్న, ఇడ్సనన్న దొర..., నాకు జీతం సాలడంలేదయ్యా, ముప్పయి అయిదు సేయండి మీర్జెప్పిన పన్జేస్త.''

''ఇదొకటా, భలే జాణవు! సరేలే!!''

''అమ్మా, నే పోతుండా రేపు నాకు రావటమున్నది, తొట్లకు బోవాలె పొద్దుగల రాను, సందెకొస్త.''

''కాలాయ తస్మై నమః''

ఆంధ్రపత్రిక (దినపత్రిక) పాఠకులకు

శుభవార్త!

ప్రముఖ రచయిత శ్రీ పోలాప్రగడ సత్యనారాయణమూర్తి వ్రాసిన నవల

సదువుకున్న మారాజులు

ఉగాది పండుగరోజు 5-4-1981 నుంచి ప్రతిరోజు సీరియల్‌గా వెలువడుతోందని మీకు తెలుసా? తప్పక చదవండి!


ఇప్పుడు...
అందానికి ఒక కేలమైన్

పాండ్స్
కేలమైన్ లోషన్

**పూసిన అందం,
సంరక్షించే గుణం,
తాజా మురిపెం,
మీ చర్మానికిది లాభమయం.**

చర్మానికి ఆరోగ్యంతోబాటే అది ఒక అందాల గని కావాలని కోరుకోరామరి ? ఈ రెంటి కోసమూ యిదుగో కొత్త పాండ్స్ కేలమైన్ లోషన్ :

మచ్చలేని, నిర్మలమైన శోభ, చల్లదనం యిక మీ వంటిపైన—గాలిలోని, సంతోషం విరిసే, మారని ఆ తాజాదనం. మేకప్ వేసుకునే ముందైనా, లేదా దానంతట అదిగానే వాడటానికి వీలు. సుగంధం విరజిమ్మే, అందాన్నిచ్చే పాండ్స్ కేలమైన్ లోషన్.





పాండ్స్

లింటాస్–PIL. CL. 4-2316 TL



సీ రి య ల్

రాగబంధాలు

వేమకోటి సీతారామశాస్త్రి

(గత సంచిక తరువాయి)

ఆ ముగ్గుర్నీ రోడ్డు మధ్యన దింపేసి దుమ్ము రేపుకుంటూ పోయింది బస్సు. గతుకుల రోడ్డు మీద ప్రయాణం చేసిందేమో, వాళ్ల ముగ్గురి వొళ్ళు హూనమైపోయింది. ఇంకా సమంగా తెల్లవారలేదు. చలిగాలి యింకా విరగలేదు. వరి పొలాలు బంగారు రంగు సంతరించుకుని, కోతకు సిద్ధంగా వున్నాయి. ఎంతో ఆహ్లాదకరంగా వుంది ప్రకృతి.

సైరను కూతలు, బస్సుల రొదలు, రిక్షా చప్పుళ్ళు, యాంత్రిక జీవనానికి అలవాటు పడిన రాంబాబు మస్తిష్కం కొత్త చైతన్యం పుంజుకుంది. అసలు రాంబాబుకు ఈ ప్రయాణం యిష్టంలేదు. రెండవ శనివారం, ఆదివారం, సోమవారం గూడా యేదో శలవు రోజ కావటంతో, ఆడపిల్లలిద్దరూ వచ్చి నీరజ పినతండ్రి ఊరుకు సరదాగా ప్రయాణమై వెళ్దామని ప్రపోజలు పెట్టుకు కూర్చున్నారు.

"మీకు తెలుసు కదా నా బాధ్యతలు, నేను యెలా రాగలనండీ" అన్నాడు రాంబాబు కొంచెం కోపంగానే.

ఆ మాటతో నీరజ ముఖం చిన్నబోయింది. లలిత గూడా నిరాశపడింది. వాస్తవానికి వారు పరిస్థితులు గమనించక రాలేదు. దశరథరామయ్యగారి వొంట్లో బాగా స్వస్థత చిక్కింది. కొంచెం కొంచెం లేచి తిరుగాడుతున్నారు. భార్యకు కొద్ది కొద్దిగా ఇంటి పనులలో సహాయపడుతున్నారు. వాళ్ల సంభాషణ విన్న వృద్ధదంపతులు ఇద్దరూ మధ్యలో కలుగజేసుకున్నారు. "అదేమిట్రా పిల్లలిద్దరూ అంత సరదాపడి అడిగితే కాదంటున్నావ్" అన్నారు దశరథరామయ్యగారు.

"అదికాదు నాన్నగారూ! నే వెళ్లిపోతే మీ కెలాగవుతుంది. అదీగాక ఆఫీసులో పని..." నీళ్ళు నమిలాడు రాంబాబు. నీరజకు భలే కోపం వచ్చింది. "ఎప్పుడు చూసినా ఆఫీసులో పని... పని అంటారు. ఆ శివకుమార్ మీ కళ్లముందు యెప్పుడు కథాకళి నృత్యం చేస్తుంటాడా యేమిటి? అతను గూడా బొంబాయి కేంపు పోతున్నాడు కదా. అంతగా పని కావాలంటే నేనూ మీకు సహాయం చేస్తాను" అంది, నీరజ పట్టుదల మనిషి. కోపంతో ముఖం పద్మంలా తయారయింది. అసలు శివకుమార్ నీరజను అఫీషియల్‌గా తనతో కేంపు రమ్మని పిలిచాడు. నీరజ ఒంట్లో బాగులేదని, రెస్టు తీసుకోవాలని తిరస్కరించింది.

పార్వతమ్మగారే మధ్యలో కలుగజేసుకుంది —

"నువ్వాఫీసు కెళితే మేం ఉండటంలేదట్రా. అదీగాక మీ నాన్నగార్కి యిప్పుడు ఒంట్లో కులాసాగానే వుంది. ఇద్దరు ఆడపిల్లలు వొంటరిగా యెలా ప్రయాణం చేస్తారు. మగతోడు ఉండాలి నాయనా. ఎంత మూడు రోజులే కదా" అంది.

ఇంతలో దేవుడు కూరలు బజారునుంచి పట్టుకువచ్చాడు.

"అంతగా కావాలంటే దేవుడ్ని ఈ మూడు రోజులు యింట్లో ఉంచుకుంటాను లేవోయ్. నువ్వు మరి అడ్డుచెప్పక బయల్దేరు. పాపం వాళ్లు యెంతో సరదా పడుతున్నారు" అన్నారు దశరథరామయ్యగారు, ఆజ్ఞాపూర్వకంగా. ప్రయాణం తప్పనిసరయింది రాంబాబుకు.

"ఏమిటి లలితా! రచయితలు అప్పుడే ఊహాలోకంలో మేడ కట్టుకుని గృహప్రవేశం చేసినట్లున్నారు" అంది, నీరజ. రాంబాబుమీద నీరజకు కొంచెం కోపం వచ్చింది. ఆ మాటకు రాంబాబు బాహ్య ప్రపంచంలోకి వచ్చాడు. చిన్నగా లలితవేపు చూసి చిరునవ్వు నవ్వాడు.

రోడ్డు పాయింటుకు ఊరు రెండు మైళ్లు. సన్నని బండిదారి. ఎదురుగా మైసూరెడ్ల బండి. ముచ్చటైన రంగు రంగుల గంటలు అలంకరించుకుని ఆగింది.

"దండాలు నీరజమ్మగారు. కసింత ఆలస్యమైపోనాది బండి తోలుకొచ్చేసరికి. సెమించండి. సిన్నమ్మగోరు మీ కోసం వొకటే ఇదయిపోతున్నారు. ఎక్కండి బండి. యెక్కండి" అన్నాడు తలపాగా తీసి దండం పెడుతూ పాలేరు సుబ్బన్న.

"నీరజా! మరి మన బేగ్‌లు బండిలో పడేసి నడుద్దావ్. ఇప్పటికే బస్సు ప్రయాణంలో ఒళ్లంతా నొప్పులయిపోయాయి. ఇంక ఇందులో ప్రయాణం చేస్తే శరీరంలో యే కీలు కా కీలు విరిగిపోతాయి" అంది లలిత దీనంగా నీరజవేపు చూస్తూ. సుబ్బన్నకు కోపం వచ్చింది.

"ఏటమ్మాయిగారూ! ఇది బండి గాదండి. సినిమాలో పెద్దకారు సూపిస్తారు అలాంటిదండి. ఆ మాటకొస్తే కారేటి యెల్తుందండి. మూడు



బూరుగు దూది పరుపులు యేసినామండి. ఒకసారి యెక్కి చూడండి. అంతలా తీసేయకండి ఈ పల్లెటూరి బండిని'' అన్నాడు.

లలిత బండి యెక్కక తప్పింది కాదు. ముగ్గురూ బండిలో కూర్చున్నారు. బండి కదిలింది. బండిలో పరుపులతోబాటు, ఆనుకునేందుకు చక్కని డిజైనులతో ఎంబ్రాయిడరీ చేసిన తెల్లని బాలీసులు, ఆ యింటి గొప్పదనాన్ని ముందుగానే ప్రతిబింబిస్తున్నాయి. అసలే పల్లెటూరు. కామందుల యింటికి తెల్లవారుతూ వచ్చే చుట్టాలెవరబ్బా అంటూ, జనం వింతగా చూడ్డం ప్రారంభించారు.

బండి ఒక ప్రహరీగోడ ఇనుప గేటు ముందాగింది. పనివాడు వచ్చి తలుపు తీసాడు. బండి లోపలికి వచ్చి ఒక విశాలమైన బంగాళా పెంకుటింటి ముందు ఆగింది. పనివాడు స్టూలు వేసాడు.

నీరజ దిగగానే లోపల్నుంచి ఒక ఇరవై యేళ్ల అమ్మాయి ''అక్కయ్యా!'' అంటూ కౌగిలించుకుంది. ఆ అమ్మాయి ధర్మవరం నీలిరంగు పట్టు చీర కట్టుకుంది. తర్వాత నీరజను యెగాదిగా చూసి ''ఇదేమిటక్కయ్యా యిలాగున్నావ్'' అంది. ''నాకేమే బాగానే ఉన్నాను. ఇలా బయట నిలబెట్టే మాట్లాడిస్తావేమిటి'' అంటూ, లలితను, రాంబాబును పరిచయం చేసింది. తన పినతల్లి కూతురు శాంతి అని వాళ్లతో చెప్పింది.

ఇల్లు చాలా విశాలమైనది. పల్లెటూళ్లో ఇంత కళాత్మకంగా తీర్చిదిద్దిన ఇల్లు రాంబాబు యింతవరకూ చూడలేదు. ముందు డ్రాయింగు రూమ్, తర్వాత లైబ్రరీ రూము, ఇవన్నీ యెంతో బాగున్నాయి. పురాతనమైన సోఫాసెట్లపై ఎంతో అధునాతనంగా వుండే దిండ్లను వేసి వుంచారు. క్రింద మొజాయిక్ ఫ్లోరింగు. సుబ్బన్నవచ్చి రాంబాబుకు కేటాయించబడిన గదిలో అతని బ్యాగ్ పెట్టాడు. రాంబాబును వొదిలేసి ఆడవాళ్లు ముగ్గురూ కబుర్లలో పడ్డారు, వంటింట్లో. రాంబాబు గదిలో ఎటాచ్‌డ్ బాత్‌రూమ్, సెప్టిక్ లేవటరీ. ఇవన్నీ చూసి ఆశ్చర్యపడ్డాడు. పట్నాలను మించిపోయాయి, ఈ పల్లెటూళ్లనుకున్నాడు.

''అది సరేగానీ! అమ్మేదే శాంతి'' అంది మొఖం తుడుచుకుంటూ నీరజ. లలిత గూడా అప్పుడే వచ్చింది.

''నీకు తెలియనిదేముందక్కా. దానికి తీర్థయాత్రల పిచ్చి. నాన్న ఉన్నపుడు, పోయిన తరువాత యెన్నిసార్లు కాశీ, బదరీనారాయణం వెళ్లిందో! మళ్లా ఊళ్లో సోమయాజులగారి కుటుంబం, అవధాన్లగారి కుటుంబం స్పెషల్ ట్రెయినులో బయల్దేరుతుంటే, బయలుదేరింది. అన్నయ్య గూడా వొద్దనలేదు. వాడి సంగతి నీకు తెలుసుగా. పొలంలో పర్ణశాలలోనే వుండి పనంతా చేయిస్తాడు. వారం రోజులకో గంట రావడం కష్టం. దగ్గర కదా వచ్చి వెళ్లవచ్చు కదా. వాడిదో పాలసీ. ఎంత సుబ్బన్న భార్యాపిల్లలూ సాయంవున్నా ఇంట్లో వొక్కర్తినీ నాకేం తోస్తుంది. నిజంగా మీరొచ్చారు, నా ప్రాణం యెంత హాయిగా వుందో చెప్పలేను'' అంది.

''అందుకనే పిన్నికి ఉత్తరం రాసాను నీకు తొందరగా పెళ్లి చేసెయ్యమని'' అంది నీరజ నవ్వుతూ.

''పో అక్కా'' అంది శాంతి సిగ్గుతో.

''అవి సరేగానీ అతిథి దేవుడొకరున్నారు. కాఫీలు, టిఫిన్ యేర్పాట్లు తొందరగా చెయ్యి. లలితా, కొంచెం సాయం చెయ్యవే'' అంటూ నీరజ స్నానం చేసి రాంబాబు దగ్గరకు వచ్చింది.

రాంబాబు అప్పుడే స్నానం చేసి, తెల్లని కళ్లీ లాల్చీ పైజామా వేసుకుని కిటికీలో నుండి బయట వాతావరణం చూస్తున్నాడు. చుట్టూ రాతి కట్టు ప్రహరీ. ఒక మూలగా గడ్డివాము. ఇంకోవేపు జెర్సీ ఆవులు, లేగదూడలు. నూతికి తగిలించబడిన చిన్న మోటారు, దానికి ఆనుకుని వుండే జామచెట్లు. జామచెట్లమీద పచ్చని చిలుకల కలకలా రావం. యివన్నీ రాంబాబును మరొక లోకంలోకి తీసుకు పోతున్నాయి.

''మీకిక్కడ అన్నీ సౌకర్యంగా ఉన్నాయా!'' అడిగింది నీరజ. కిటికీనుండి చూపులు మరల్చాడు రాంబాబు.

గద్వాల చీరలో, అప్పుడే కోసిన పద్మంలా వుంది నీరజ. ఆమె చాలా ముభావంగా ఉంది.

''ఆఁ నాకిక్కడ చాలా సౌకర్యంగానే వుంది. అవునుగానీ ఒక మాట అడుగుతాను ఏమనుకోరా?'' అన్నాడు రాంబాబు.

ఏమిటన్నట్లుగా చూసింది నీరజ.

''నామీద మీకింకా కోపం పోలేదా?''

''భలేవారే మీమీద నాకు కోపం యెందుకు? మీమీద నాకేం అధికారాలు ఉన్నాయి కనక కోపం ఉండటానికి. రండి కాఫీ తాగుదురుగాని'' అంది గిరుక్కున వెనక్కి తిరిగి, వచ్చే నవ్వును అపుకుంటూ. ఆమెను అనుసరించాడు రాంబాబు.

అప్పటికే డైనింగు టేబిల్‌మీద లలిత, శాంతి టిఫిన్లు సర్దారు. వేడి వేడి ఇడ్లీ. కమ్మని ఆవు నేయి, పెసరట్లు, ఉప్మా యివన్నీ ఉన్నాయి.

''అయ్య బాబోయ్. ఇంత హెవీ టిఫిన్ నేను తినలేను. తీసేయండి'' అన్నాడు రాంబాబు.

''అదేం లేదు. రచయితగారు 'తిండి తింటే కండ వచ్చును. కండ కలిగితే రాయవచ్చును' అందువలన మీరు తినాలి సార్.'' అంది శాంతి.

అతను తెల్లబోయి చూసాడు.

''నేనే చెప్పానండి శాంతికి, మీరు రచయితలని'' అంది లలిత.

''మీ కథలు చాలా చదివానండి. కాని యెక్కువగా ట్రాజడీలు రాస్తుంటారు. ఎప్పుడూ యేడుపు కథలేనా ఈయన రాస్తారు! అన్న కోపం కలుగుతుంది నాకు.'' అంది శాంతి కాఫీ కప్పుల్లో పోస్తూ.

అతను నవ్వేశాడు.

''మా చెల్లి ప్రశ్నకు మీరు సమాధానం చెప్పాలి'' అంది నీరజ కాఫీ సిప్ చేస్తూ.

''మనిషికి జీవితంలో నవ్వే అవకాశాలే యెక్కువ. ఏడ్చే అవకాశాలు చాలా తక్కువ. వాస్తవానికి రచయిత ట్రాజడీ కథ రాయాలని అనుకోడు. ఏ పరిస్థితులు ఏ జీవితాల్ని తరచి తరచి వీలయినంత దగ్గరకు వెళ్లి పాత్రలకు దారితీస్తాయో, అతనూ ఆ వేగంలో, ఆవేశంలో ఊహించలేడు. అలాంటి కథ చదివి పాఠకుల హృదయం స్పందిస్తే ఆ రచయితకు కావల్సిందేముంటుంది.''

''అది కాదు మీరు పాయింట్ మర్చిపోతున్నారు'' అంది శాంతి.

''లేదు అసలు పాయింటు దగ్గరకే వస్తున్నాను. ఎక్కడో చదివాను. ఒక జమీందారు గారమ్మాయి బీదవాళ్లమీద కథ రాయడానికి కూర్చుందట. ''అనగనగ ఒక దేశంలో బీద రాజ్యం. ఆ రాజ్యానికి రాజు, రాణి బీదవారు. వాళ్లకి వందలకొలదీ బీద ఏనుగులు, బీద గుర్రాలు వుండేవి. రాజుగారికి ఎన్నో బీద సామంతరాజులు వుండేవారు'' అని మొదలు పెట్టింది. మరి రాజుగారికి యిన్ని వుంటే అతను బీదవాడు ఎలా అవుతాడో తెలిసింది కాదు ఆమెకు. ఎందుకు చెబుతున్నానంటే రచయిత నివసించే పరిసరాల్నిబట్టి, అనుభవించే జీవితాన్నిబట్టి చాలా వరకు కథలుగానీ, నవలలుగానీ చిత్రీకరింపబడతాయి'' అన్నాడు శాంతివేపు చూస్తూ.

''అయితే రచయిత జీవన విధానం మారిపోతే రచనలు మారిపోతాయా.''

''చెప్పలేం. జీవన విధానం మారిపోతే అతను

జరిగిన కథ–6 : ఆ ఆఫీస్‌లో కొత్తగా స్టెనో కమ్ క్లర్క్‌గా జాయిన్ అవుతుంది మిస్ నీరజ. మేనేజర్ శివకుమార్ ఆమెపై ఒక ప్రత్యేకమైన అభిమానాన్ని చూపిస్తుంటాడు. అక్కడే గుమాస్తాగిరి చేస్తున్న రాంబాబు దయనీయమైన పరిస్థితిని చూసిన నీరజ అతనికి ఆర్థిక సహాయం చేస్తుంది. ఓనాడు బస్సులో పరిచయమైన లలిత ఇంట్లో ఓ రూములో వుంటుంటుంది నీరజ. నీరజను ప్రేమిస్తున్నాననీ, ఆమె బాధ్యతలను తను స్వీకరిస్తాననీ, పెళ్ళి చేసుకుందామనీ శివకుమార్ ఆమెను అడుగగా, నీరజ కొంత టైం కోరుతుంది. జీవితంలో చావుదెబ్బ తిన్న తన స్నేహితురాలు-పద్మ గత చరిత్ర గురించి నీరజతో చెప్తుంటుంది లలిత. తన మేనేజర్ సతీష్ పుట్టిన రోజునాడు అతను కోరిన కోర్కె – అతనితో సినిమా ప్రోగ్రాం, ఆ తరవాత అతని ఇంట్లో భోజనం చేయటానికి అంగీకరించుతుంది పద్మ. సతీష్‌ను నమ్మి అతనికి తన సర్వస్వమూ అర్పించుకొంటుంది పద్మ. ఫలితంగా గర్భవతౌతుంది. ఆమెకు తెలియకుండా సతీష్ ఎబార్షన్ చేయిస్తాడు. తరువాత అతని నిజస్వరూపం తెలుసుకొని కుమిలిపోతుంది. సతీష్ ఆమెను ఉద్యోగంలోంచి తీసివేస్తాడు. ఇప్పుడు మరో ఉద్యోగం సంపాదించుకొని గత జీవితాన్ని మరిచిపోవటానికి ప్రయత్నిస్తుంటుంది పద్మ. అజ్ఞాతంగా 'బాబు' అన్న పేరుతో రచనలు చేస్తున్న రాంబాబు తన గత జీవిత చరిత్ర గురించి లలిత, నీరజలకు చెప్తుంటాడు. శివకుమార్ తండ్రి రమణయ్య దశరథరామయ్యగారి కుటుంబాన్ని సర్వనాశనం చేస్తాడు. దశరథ రామయ్యగారి సహాయం పొందిన ఒకాయన ఇప్పించిన ఉద్యోగంలో చేర్తాడు రాంబాబు. అక్కడికి శివకుమార్ మేనేజర్‌గా వచ్చి అతనిని నానా హింసలు పెడ్తుంటాడు. రాంబాబు పరిస్థితుల ప్రభావానికి తలవొగ్గి తన కుటుంబాన్ని అలానే నెట్టుకొస్తుంటాడు... రాంబాబు దయనీయమైన గత జీవితాన్ని తెలుసుకొన్న ఆ రోజు చాలా మంచిరోజుగా భావిస్తారు లలిత, నీరజలు.

రచనలే చెయ్యకపోవచ్చు. లేకపోతే వొకప్పుడు ద్విగుణీకృతంగా చెయ్యవచ్చు" అన్నాడు.

"ఏదైనా మీ రచయితలతో మాట్లాడలేం. కాలికేస్తే మెడకి, మెడకేస్తే కాలికేస్తారు." అంది శాంతి నవ్వుతూ. రాంబాబు శాంతివేపు చూసాడు. స్వచ్ఛమైన మల్లెపూవులా వుందామె నవ్వు. విశాలమైన కళ్ళు, గుండ్రని ముఖం ఎవ్వరినయినా యిట్టే ఆకర్షించుతుంది. ఆమె కళ్లలో రాంబాబు యేదో వెతుకుతున్నాడు.

"కాఫీలయినాయి. తదుపరి కార్యక్రమం ఏమిటి ?" అంది లలిత.

"రాత్రంతా ప్రయాణం చేసి వున్నారు. శుభ్రంగా నిద్రపోండి. వంట చేసి భోజనాలకు పిలుస్తాను." అంది శాంతి.

"అదీ నిజమేనే" అంది బద్ధకంగా ఆవలించి వొళ్ళు విరుచుకుంటూ లలిత.

"నేను అన్నయ్య దగ్గరకు ఒకసారి వెడతాను" అంది నీరజ.

"సరేలే. వాడెక్కడో పొలం మధ్య వుంటాడు. పనివాళ్లని అదలించి పని చేయిస్తుంటాడు. నువ్వెళితే యిప్పుడేం మాట్లాడతాడు. మధ్యాహ్నం అందరం కలసి వెడదాం" అంది శాంతి.

"మీరేం చేస్తారు కాస్సేపు నిద్రపోతారా ?" అంది శాంతి. రాంబాబు మీద ఆమెకు కొంచెం శ్రద్ధ యెక్కువయింది.

"లేదండీ మీరు పెర్మిషను యిస్తే మీ లైబ్రరీ గదిలో కూర్చుని పుస్తకాలు చదువుకుంటాను" అన్నాడు.

"భలేవారే. ఈ ఇల్లంతా మీదే. దీనికి పెర్మిషన్ యెందుకు" అంది శాంతి.

ఇంతలో వంటమనిషి వస్తే శాంతి, నీరజ వంటింట్లోకి వెళ్లిపోయారు.

రాంబాబు లైబ్రరీ చూస్తూ కూర్చున్నాడు. ఎంతో మంచి లైబ్రరీ. ప్రాచీనాంధ్ర సాహిత్యం నుండి, ఆధునికాంధ్ర సాహిత్యం వరకూ, ఇంకా పాశ్చాత్య సాహిత్యం చక్కగా అమర్చి పెట్టబడివుంది. ఎంతో గొప్ప సంస్కారం గల వ్యక్తులే యిలాంటి లైబ్రరీమీద అభిరుచి కలిగి వుంటారన్న సంగతి రాంబాబు గుర్తించాడు. ఆ పవిత్ర దేవాలయంలో యెంతసేపు లీనమయిపోయాడో రాంబాబుకే గుర్తు లేదు. శీలా వీర్రాజుగారి 'మైనా' పుస్తకం దీక్షగా చదువుతున్నాడు. ఆ పుస్తకం అది రెండోసారి చదవడం.

"కాఫీ తీసుకోండి" అంది నీరజ, కుర్చీలో కూర్చుంటూ. ఆమె ఫాలభాగం చిరుచెమటతో వుంది. ముంగురులు దాన్ని అంటిపెట్టుకుని చల్లగాలికి గూడా యెటూ కదలమని మొరాయించుకున్నాయి.

మనస్తత్వం

ముందు మనిషివి కా
తర్వాత మాటాడదాం
పట్టెడు మెతుకులు కావల్సినచోట
ప్రవచనాలు గుప్పించకు
దారీ దీపమూ రెండూ లేకున్నా
చీకటిని చీల్చేస్తాననకు
పాదునే కత్తిరించిపారేస్తూ
పందిరి పచ్చదనాన్ని పొగడకు
చేత్తో పువ్వుల్ని నలిపేస్తూ
మృదుత్వాన్ని గురించి లెక్చరివ్వకు
అంతు తెలియని లోయల్లోకి
గుండెలు జారిపడిపోతుంటే
అంతా బాగుందని బాకా వూదకు.

అందుకే అంటున్నా
ముందు మనిషివి కా
తర్వాత మాట్లాడదామని !

– పరిగి రాధాకృష్ణ

"అనవసరంగా శ్రమ తీసుకున్నారు" అన్నాడు రాంబాబు.

"ఇందులో శ్రమ యేముంది. మీరు మా అతిథి" అంది లాలనగా అతనివేపు చూస్తూ.

"మీ పరిస్థితి చూస్తే నా మీద కోపం పోయినట్లుంది" అన్నాడు నవ్వుతూ. నవ్వేసింది నీరజ.

"కాఫీ తీసుకోండి, చల్లారిపోతుంది."

"చల్లారివా చెరి సగం తాగుదాం" అన్నాడు సాసరులోకి వంచి ఆమె చేతికిస్తూ.

"చాలా గొప్ప లైబ్రరీ. ఎవరు చదువుతారండి యివన్నీ" అన్నాడు.

"మా అన్నయ్య చదువుతాడండీ యివన్నీ. అతని పేరు సత్యమూర్తి. ఎగ్రికల్చర్ బి.యస్.సి. ప్యాసయి, మా చిన్నాన్నగారు పోయాక వ్యవసాయం చూసుకుంటున్నాడు" అంది.

"చాలా గొప్ప సంస్కారం గల వ్యక్తిలా ఉన్నారాయన" అన్నాడు.

"మధ్యాహ్నం వెడదాం కదా. అప్పుడు అంచనా లేద్దురుగాని" అంది కప్పు తీసుకు వెళ్లిపోతూ.

* * *

మధ్యాహ్నం నాలుగైంది. సూర్యుడు నెమ్మదిగా అలసట తీర్చుకుంటున్నాడు. నలుగురు బయల్దేరారు, తోటలోకి. వీళ్ళు వెళ్లేసరికి పర్ణశాల ముందు కూర్చుని రైతులతో యేదో ముచ్చటిస్తున్నాడు. అతిథులెవరో వచ్చారని రైతులు నెమ్మదిగా తప్పుకున్నారు.

"రావే చెల్లీ బాగున్నావా ?" అన్నాడు సత్యమూర్తి నీరజను దగ్గరకు చేర్చుకుంటూ. అతని భుజాల మధ్య రెండు క్లచ్చెస్ వున్నాయి.

"నేను బాగున్నాన్రా. నీ ఆరోగ్యం యెలా వుంది" అంది గాద్గదికంగా.

"మాశావుగా బాగానే వున్నాను, ఉక్కు పిడుగులా" నవ్వేశాడు. ఆ నవ్వులో నిరాశ వుంది. కనిపించని దైన్యత ఉట్టిపడుతోంది. తర్వాత అతిథుల్ని పరిచయం చేసింది నీరజ. నమస్కార ప్రతి నమస్కారాలయ్యాక – "మీ గురించి విన్నాను, మీరు రచయితని. అప్పుడే మా శాంతి కబురంపింది లెండి" అన్నాడు నవ్వుతూ రాంబాబుతో కరచాలనం చేస్తూ.

"పదండి లోపలికి" అంది శాంతి. అందరూ లోపలికి నడిచారు. అందరి వెనకాతల సత్యమూర్తి క్లచ్చెసు సహాయంతో నెమ్మదిగా లోపలికి వచ్చాడు.

పర్ణశాల చాలా బాగుంది. విశాలమైన కిటికీలు, అందులో నుండి నీరెండ నున్నని గచ్చుమీద బంగారు మలామా చేస్తున్నాది. రవీంద్రనాథ ఠాగూర్, అరవిందుడు, వివేకానందుడు, రామకృష్ణ పరమహంస ఫొటోలు నాలుగు మూలల నిరాడంబరంగా ఉన్నాయి. గోడకు వొకమూలగా నాలుగైదు రకాల వేణువులు స్టాండ్‌మీద వున్నాయి. అందమైన పేము కుర్చీలు, పర్ణశాల యెంతో నిరాడంబరంగా వుంది. ఎంతో నిశ్శబ్దంగా వుంది.

అందరూ కూర్చున్నారు. ఎవ్వరూ ఏం మాట్లాడాలో తెలియటంలేదు. లలిత సత్యమూర్తిని క్రీగంట చూసింది. బలిష్టమైన శరీరం, అతని ముఖం ఒక వింత తేజస్సుతో వుట్టిపడుతోంది.


పొదుపు మరియు రక్షకకు –
స్టేన్స్ టైర్ రిట్రెడ్
చిరకాల మన్నిక, దారి బిగువు ఆకర్షణీయమయిన
రూపు, తక్కువ వ్యయములో అందచేయుచున్నారు — స్టేన్స్ టైర్ రిట్రెడ్
స్టేన్స్ టైర్
అండ్ రబ్బర్ ప్రాడక్ట్స్ లిమిటెడ్
ట్రిచీ రోడ్, కోయమత్తూరు-641 018
ఫ్యాక్టరీలు : కోయమత్తూరు, కొట్టాయం, విజయవాడ, ట్రిచీ, కాలికట్, మంగళూరు, వెల్లూరు, హైదరాబాద్, సేలం, ఎర్నాకుళం, టుటికోరిన్, త్రిచూర్, మధురై, బెంగళూరు, బళ్ళారి మరియు కాకినాడ.
MAC/ST/002/TEL

ఆతని కళ్లల్లో దృఢమైన దీక్ష, సంకల్పం కన్పించాయామెకు.

"బాబా నీళ్ల కాయలు కొట్టనా" అన్నాడు సుబ్బన్న.

"కొడుదూగానిలే. నీ జన్మగారికి ఇష్టమైన సపోటాపళ్లు మర్చిపోయినావా ?" అన్నాడు సత్యమూర్తి.

"అయ్యబాబోయ్ సపోటాపళ్లే" అంది నీరజ చిన్న పిల్లలా. సపోటాపళ్లు వచ్చాయి. అవి తేనె కన్నా తియ్యగా ఉన్నాయి.

"ఎందుకు మా ఊళ్లోనూ అమ్ముతారు. ఉట్టి గడ్డిలా వుంటాయి. ఇవి చూడవే నీరజా, ఎంత బాగున్నాయో" అంది లలిత. నీరజ తింటూనే తల వూపింది.

"మీగ్గూడా ఇష్టమేనన్న మాట. ఈసారి మీ వూరెళ్లేపుడు ఓ నాలుగు బుట్టలు తీసికెళ్లరు గాని" అన్నాడు సత్యమూర్తి లలితవేపు చూస్తూ. చురుకైన కళ్ళు, నిరాడంబరమైన అలంకరణ, ఇవన్నీ లలిత సౌందర్యానికి ప్రతీకలు. సత్యమూర్తికి లలిత సౌందర్యం గుండెల్లో హత్తుకుంది. సుబ్బన్న లేత కొబ్బరికాయలు కొట్టిస్తే నీళ్లు త్రాగారు.

"చాలా బాగుందండి యిక్కడి వాతావరణం" అన్నాడు రాంబాబు.

"ఆ కథలూ, నవలలూ యిక్కడే వుండి రాసుకోగూడదటండీ" అంది శాంతి నవ్వుతూ. అందరూ నవ్వేశారు. తర్వాత పొలాలు అవీ చూపించాడు సత్యమూర్తి.

ముప్పై ఎకరాలు సుక్షేత్రమయిన మాగాణీ, రెండు పంపుసెట్లు, ఒక ట్రాక్టరు, తను చదివిన విద్యను సద్వినియోగం చేసుకుంటూ పుష్కలమైన పంట పండిస్తున్నాడు. కొంచెం దూరంలో చెరకు రసంతో బెల్లం వండుతున్నారు.

"షుగర్ ఫ్యాక్టరీకి చెరకు యివ్వవచ్చు కదా" అన్నాడు రాంబాబు.

"ఇవ్వగా మిగిలినది బెల్లం ఆడి, ఊళ్లో వాళ్లందరికీ, సంక్రాంతి పండుగ ముందు తలవాక

రాగబంధితులు

బెల్లంకుండా పంచుతామండి. ఇది మా నాన్నగారి నుండీ వచ్చిన అలవాటు. అన్నట్లు చెరకు పానకం త్రాగుతారా ?" అన్నాడు సత్యమూర్తి పాలేరును పిలుస్తూ.

"అమ్మబాబోయ్! చెరకు పానకమే" లలిత లొట్టలు వేసింది చిన్నపిల్లలా. సత్యమూర్తి నవ్వుకున్నాడు.

"లలితా! ఇవాళొద్దే. రేపు త్రాగుదువుగానిలే" అంది నీరజ లలిత భుజం పట్టుకుని ఆపుతూ.

రచయితలకి మనవి

★ కాగితానికి ఒక వైపునే సిరాతో రచనలు వ్రాసి పంపవలసిందని అన్నిరకాల రచనలు పంపే రచయితలకి మరోసారి మనవి చేస్తున్నాము.

★ గేయాలు, కార్టూన్‌లు చాలా యెక్కువ సంఖ్యలో మా కార్యాలయం చేరుతూంటాయి కనుక వీటి పరిశీలన వెన్వెంటనే జరుగదు. — సం॥

పొద్దు వాటారుతోంది. ఆకాశంలో కొంగలు బారులుగా గూళ్లకు కదిలిపోతున్నాయి.

సుబ్బన్న పర్ణశాలలో లైటు వెలిగించాడు. వెన్నెలలాంటి వెలుగు పరుచుకుంది గదినిండా. మళ్లా అందరూ పర్ణశాలలోకి వచ్చి కూర్చున్నారు. రాంబాబు చుట్టూ పచార్లు చేస్తూ ఒకచోట ఆగిపోయాడు. అక్కడ రకరకాల వేణువులున్నాయి.

"మీరు ఫ్లూట్ వాయిస్తారా సత్యమూర్తి గారూ" అడిగాడు.

"ఏదో సరదాగా వాయిస్తానులెండి. కానీ గురుముఖతః నేర్చుకోలేదు" అన్నాడు.

"మీ కభ్యంతరం లేకపోతే ఓకసారి..." లలిత ఆగిపోయింది.

"అవునండి" అన్నాడు రాంబాబు. సత్యమూర్తి ఒకసారి లలితవేపు చూసి, రెండు రకాల వేణువులు తీసుకున్నాడు. మాల్కోస్ రాగం ఆలపించాడు తర్వాత మీరా భజన పాడాడు.

శ్రోతలందరూ అతని గానానికి ముగ్ధులై పోయారు. ఆ గానంలో సెలయేటి గలగలలు, గుండెల కువకువలు విన్పించాయి. ఆ వంశీరవళి వాళ్లని తన్మయత్వంతో వివశుల్ని చేసేసింది. లలిత ఈ లోకంలో లేదు. తన్మయత్వంతో సత్యమూర్తి వేపే చూస్తూ వుండిపోయింది.

అందరూ చప్పట్లు కొట్టారు.

"ఏదో పిచ్చిపాటలు" అన్నాడు సత్యమూర్తి, వాళ్ల ప్రశంసకు జవాబిస్తూ. రాత్రి ఏడు గంటలు కావస్తోంది. 'ఇంక పోదాంరా అన్నాయ్" అంది శాంతి లేస్తూ.

"నువ్వు గూడా రాగూడదురా. ఎంత ఫర్లాంగు దూరమే కదా" అంది నీరజ.

"నా కిక్కడ బాగుందిలేవే! అయినా మీరు నలుగురున్నారు కదా. టైమ్ బాగానే గడిచి పోతుంది" అన్నాడు సత్యమూర్తి నవ్వుతూ.

"ఈ పొద్దు యెలాగా బాబుగారు రాలేదమ్మగారూ! ఊళ్లో తోలుబొమ్మలాట ఉందమ్మగారు ఎనిమిది గంటలకు" అన్నాడు సుబ్బన్న కోసిన కూరగాయలు బుట్టలోకెత్తి భుజంమీద వేసుకుంటూ.

"నీరజా! మనం గూడా చూద్దాం" అంది లలిత ఉత్సాహంగా.

"అలాగేలే!" అంది నీరజ. అందరూ సత్యమూర్తి దగ్గరనుండి శెలవు తీసుకున్నారు.

ఆ రాత్రి భోజనాల దగ్గర సత్యమూర్తి యింటినుండి ఎందుకు తప్పించుకుని పర్ణశాలలో వుంటున్నాడో కారణం బయటపెట్టింది శాంతి.

సత్యమూర్తి చిన్నప్పుడే మేనమామ కూతురు సునందని ప్రేమించాడు. చిన్నప్పట్నించీ ఆ ప్రేమ అలా జాజిలతలా వర్ధిల్లింది. సత్యమూర్తి శలవులకు ఇంటికి వస్తున్నపుడల్లా సునంద రావటం, వాళ్లిద్దరూ కలిసిమెలిసి తిరగటం, యిల్లంతా బావామరదళ్ల అల్లరితోనే ప్రతిధ్వనించేది. సత్యమూర్తి చదువు ముగించుకుని వచ్చాడు. ఆ సంవత్సరమే వైశాఖ మాసంలో పెళ్లి ముహూర్తాలు నిశ్చయించేశారు.

కానీ సత్యమూర్తి జీవితంలో విధి వికృతంగా ప్రవేశించింది. ఒకనాడు ఊళ్లో సుబ్బన్న కూతురు చంటిపిల్ల బండికింద పడి నలిగిపోవలసిన సమయంలో సత్యమూర్తి రక్షించాడు. కానీ తన కాలు పొరపాటున జారడంతో బండిచక్రం కాలుమీదనుండి వెళ్లి పోయింది. ఎన్ని రకాలుగా ప్రయత్నించినా కాలు తీసివేయక తప్పిందికాదు.

ఇంతలో పెళ్లి ముహూర్తం దగ్గర పడిపో తున్నది. సునంద తండ్రి అభిప్రాయం మార్చు కున్నాడు. వేరే డాక్టరు సంబంధం కుదుర్చుకు వచ్చాడు. అంత గాఢంగా ప్రేమించిన సునంద గూడా సత్యమూర్తిని కాదని, తండ్రి కుదిర్చిన సంబంధమే చేసుకుంది. అప్పట్నుంచి సత్యమూర్తి మానసికాందోళనకు గురియైనాడు. [ఇంకా వుంది]

"నేఫ్జా" వారు తెలుగు నాటకం నూరు సంవత్సరాల పండుగలు నాటకాల పోటీలు మూడు రోజులు నిర్వహించినప్పుడు — పాల్గొంటున్న హీరో కృష్ణంరాజు, నెల్లూరు కలెక్టర్ టి. మునిరత్నం, సన్మానితురాలు రోజారమణి, శ్రీమతి లక్ష్మిరెడ్డి, నేఫ్జా అధ్యక్షుడు శ్రీ సుందరరామిరెడ్డి మున్నగువారు.





తమ పిల్లల పౌష్టిక
ఆహారం గురించి తల్లులు బాధపడుతుంటారు
అయితే సుచిత్రకు ఆ చింత లేదు...




"ఎందుకంటే, నేను మాపిల్లలకు రోజూ హార్లిక్స్ ఇస్తాను. హార్లిక్స ఇమ్మని డాక్టరు చెప్పినప్పటినుంచి, ప్రతి రోజూ హార్లిక్స్ త్రాగటం మా పిల్లలకు అలవాటు చేసాను. హార్లిక్స్ రోజంతా వారిని ఆరోగ్యంగా, చలాకీగా ఉంచుతుందని నాకు తెలుసు.

మీ పిల్లలకు మీరు కూడా హార్లిక్స్ ఇస్తారు. అవును కదూ?"

Hx-6278 Tel-A

మంచి పుష్టికరమైనది



"హార్లిక్స్ ప్రధాన పుష్టిదాయక పానవం. పుష్టిదాయకమైన ఆహార పదార్థాలతో అద్భుతంగా దాన్ని రూపొందించారు. హార్లిక్స్ ఏళ్ళ తరబడి నిరంతరంగా సత్ఫలితాలను చూపిస్తోంది. మా కుటుంబ సభ్యుల ఆరోగ్యం కాపాడేందుకూ, వారు ఏరోజుకారోజు చురుగ్గా ఉండేందుకూ నేను హార్లిక్స్‌ను మీకు సిఫారసు చేస్తున్నాను."



హార్లిక్స్ రిజిష్టర్డ్ ట్రేడ్ మార్క్

నీటి పారుదల సౌకర్యాల నిర్మాణానికి స్పుత్నిక్‌ల తోడ్పాటు

రష్యాలోని ఇలీ నది డెల్టాలో భారీ జల ఇంజనీరింగ్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఒక సంవత్సరం ముందుగా ప్రారంభించడానికి కృత్రిమ భూ ఉపగ్రహాలు తోడ్పడ్డాయి. దీని నిర్మాణానికి కజక్‌స్తాన్ ఇంజనీర్లు ఉపగ్రహాలు అంతరిక్షం నుండి పంపిన సమాచారాన్ని వినియోగించుకున్నారు. ఇందువల్ల వారికి, కాలమూ, శ్రమా విపరీతంగా తగ్గింది.

స్పుత్నిక్‌లు అందించిన సమాచారం ప్రాతిపదికపైన వ్యవసాయానికి, భూవ్యావరణ పరిసర పరిరక్షణకు అత్యంత ప్రధానమైన ఆనకట్ట నిర్మాణం ఆ ప్రాంతంలో ప్రారంభించబడింది. ఇక్కడ విలువైన చేపల రకాలు పెరుగుతాయి. అపురూపమైన పక్షులు, పెలికన్లు, హంసలు, తెల్లకొంగలు — ఈ ప్రాంతంలో నివసిస్తాయి.

టీన్‌షెన్ మంచు పర్వతాలలో పుట్టిన ఇలీ నది తన ఉపనదుల ప్రవాహమార్గం దిశను అనేకమార్లు మరలించింది. దీని ఫలితంగా కొన్ని సరస్సులు నిండడం, కొన్ని ఎండడం జరుగుతూ వుంటుంది. ఇందువల్ల పశుగ్రాసం కొరత సంభవించడమేగాక, అనేక రకాల జీవరాశి మనుగడకు యిబ్బంది కలుగుతూ వచ్చింది.

నూతన నీటి పారుదల కాల్వలను, ప్రధాన జలమార్గాలను ఎంపిక చేయడానికీ, సాగుకు లాయక్కైన భూములను ఎంపిక చేయడానికి కూడా కజక్‌స్తాన్ ఇంజనీర్లు స్పుత్నిక్ సమాచారాన్ని ఉపయోగించుకుంటున్నారు.

వోల్గానదికీ — అల్తాయ్ పర్వతాలకూ మధ్య గల పొలాలలో తృణ ధాన్యాలు కోతకు వచ్చే సమయాన్ని కూడా శాస్త్రవేత్తలు స్పుత్నిక్‌ల సహాయంతో నిర్ధారిస్తున్నారు. ఈ సంవత్సరం ఇక్కడ 25 మిలియన్ హెక్టార్లలో తృణ ధాన్యం పండుతుంది.

ఈ పంట పరిస్థితి గురించి సమాచారాన్ని శీఘ్రగతిని తెలుసుకొనడానికి కూడా ఈ కొత్త పద్ధతివల్ల వీలు కలుగుతుంది. నూర్పిడి సమయంలో వ్యవసాయ పరికరాలను సమర్థవంతంగా వినియోగించుకొనడానికి ఇది చాలా ముఖ్యం.

ప్రశ్నావళి

-కె. రామలక్ష్మి

వి. ఎస్. ఆర్. — పార్వతీపురం

నా స్నేహితుడు ఒక అమ్మాయిని ప్రేమించాడు. ఆ అమ్మాయి నన్ను ప్రేమించింది. ఆ సంగతి మొన్ననే — ముగ్గురం తెలుసుకున్నాం. ఇప్పుడు నేను ఎవరికి న్యాయం చెయ్యాలి ?

★ ముగ్గురికి ముగ్గురూ — కొత్త ముఖాలు వెతుక్కోవడం — ఉత్తమం ... ఒకొక్కప్పుడు త్యాగం చేశామంటూ ప్రాణాలు తీస్తారు !

కె. బి. — తిరువూరు

దేవాలయాలపై బూతుబొమ్మలు — ఒకనాటి కాలంలో జనాభా తగ్గిపోవడం వల్ల ఆనాటి పెద్దలు యీ విధంగా పెట్టేనారు.

★ అలాగా. ఈ దేశానికి జనాభా కొదవ ఎప్పుడూ లేదు — అని నా పెద్దలు చెప్పినారు !

వెంకట్ — ఉరవకొండ

తల్లితండ్రులు తమ కొడుక్కి వధువునిగాని, కుమార్తెకు వరుడినిగాని ఎన్నుకునేటప్పుడు ఏ విషయాలు జ్ఞాపకం వుంచుకోవాలి ?

★ అమ్మాయినీ, అబ్బాయినీ జ్ఞాపకం వుంచుకుంటే చాలు — వారి అభిరుచులు, ఆశలు, ఆశయాలు జ్ఞాపకం వుండి సంతలో బేరంలాగా తయారుచేయరు — పెళ్ళి మాటలు.

జె. జి. ఎస్. — బళ్ళారి

కొంతమంది స్నేహితులు చదువు సంస్కారం మానవత్వం తెలిసి కూడా ఎదుటివారిని బాధలకు గురిచేస్తారు. అలాంటి వారిని ఏమనాలి ?

★ సరదా, సరసత, హాస్యం అనుకుని చాలా మంది ఎదుటివారిని ఎత్తిపొడిచినట్లు, దెప్పినట్లు, హేళన చేసినట్లు మాట్లాడుతారు. అది తెలియని తనమే. ఒక్కసారి వారితో ఎవరేనా అదే విధంగా మాట్లాడితే — వాళ్ళ ముఖాలు మాడిపోతాయి. ఎటువంటి వారికి అటువంటి భాషలో చెప్పాలి. లేకపోతే గ్రహించరు !

పి. ఎస్. ఆర్. — దూమ్‌దుమా, అస్సాం

ప్రేమ ముందు స్నేహంతో ప్రారంభం కావాలంటాను. మీరేమంటారు ?

★ ప్రేమించుకోగానే — స్నేహం అంతం కానక్కరలేదంటాను !

జి. ఎస్. — కూన్నీ

తీగలేనిదే — వీణకు విలువలేదు. వీణలేనిదే తీగకు విలువలేదు. మీరు స్త్రీని వీణతో పోలుస్తారా తీగతో పోలుస్తారా ?

★ మనిషిగా భావిస్తాను. మనిషి చేతిలో వుంటుంది—వీణ మహిమైనా తీగ మహిమైనా.

జి. జె. ఆర్. — జైపూరు

దోస్తానా చిత్రంలో లాయరికి ఒకరాత్రికి మాటిచ్చి వెంట పోయిజన్ కూడా తీసుకువెళ్లింది. మానము పోకొట్టుకున్నా చావుకు సిద్ధపడింది. నిజ జీవితంలో కూడా వుంటారా ?

★ నిజ జీవితంలో మానం తీసినవాడే ప్రాణం కూడ తీసేస్తున్నాడు. కనుక ఆ బాధలేదు. బ్రతికి వుంటే ఏమైనా ప్రాణం మిగిలివుంటే దాన్ని చుట్టూ వాళ్ళు తీసేస్తారు కనుక ఆ కష్టంలేదు ! ఇక ఇలాంటి వాళ్ళు మన నవలల్లోనూ, సినిమాల్లోనూ వుంటారు కాని — నిత్య జీవితంలో తక్కువే. (కోడూరి ఒక నవలలో ఉద్యోగానికెడుతూ హాండ్ బ్యాగ్‌లో పిస్తోలూ, సైనేడ్ పిల్లూ పెట్టుకుంటుంది.) ఏ లాయరూ దోస్తానాలోలా ఒకరాత్రి ఫీజుగా కోరడు. ఏ ఆడపిల్లా ఉద్యోగానికెడుతూ రేప్ చేస్తారేమో నంటూ ఒణికిపోతూ వెళ్ళదు !

డి. ఎస్. ఆర్. — నంద్యాల

ఆడవారి వయస్సు, మగవాడి జీతం అడగ రాదంటారు. ఎందుకు ?

★ ఆడదాని వయస్సు ఎక్కువైనా, మగవాడి జీతం తక్కువైనా చెప్పకుందుకు బిడియ పడతారు. అంచేత అడిగి మొహమాట పెట్టకూడదు.

జె. ఎస్. పి. — యలమంచిలి

అసలు జీవితంలో ఆడదాన్ని నమ్మకూడదు. ఆడదాని సన్నిధిలో మగవాడు తేలికగా మోసపోతాడు. అసలు ఆడదాన్ని నమ్మి బాగుపడ్డవాడెవడు ?

★ బాగా చెప్పారు ? !

కె. కె. — విజయవాడ

ఈనాటి యువతరం చెడుగా ప్రవర్తించడానికి ముఖ్యం చూస్తున్న సినిమాలు, చదువుతున్న పుస్తకాలేనని పెద్దవాళ్ళ అభిప్రాయం ... నిర్మలమైన మనస్సుమీద వీటి ప్రభావం క్షణికం అని నా అభిప్రాయం ?

★ ఈ తౌడూ, బియ్యం విడదీసి చదివే శ్రమేది ఎవరికీ. అంచేత పడే ప్రభావం — పడ్డాకనే తెలుస్తుంది. గాలిమేడలు కట్టడం — వాటిలోనే బ్రతకడం అలవాటు చేసుకుంటుంది నేటి యువతరం. డిగ్రీ చేతికి రాగానే నాల్గంకెల జీతం, కారూ, బంగళా ఇచ్చే ఉద్యోగం ఎలా వస్తుంది ? — ఈ నాటి కుర్రాళ్ళ పునాదిలేని కట్టడం లేమ భవంతులు !

జి. వి. జి. — హనుమకొండ

మా అన్నయ్య ఒక్కడే సంపాదిస్తున్నాడు. నేను బి.ఏ. చదువుతున్నాను. నేను సహాయం చేద్దామంటే ఏం చెయ్యాలి ?

★ బి. ఏ. కానివ్వాలి + ఒదినగారు కూడా రావాలి. తరవాత ఇదే ఉదార బుద్ధి ఉండాలి. అప్పుడు చెప్ప. ★



''లలితగారూ....నేను ఫైనార్ట్స్ సెక్రెటరీగా పోటీ చేస్తున్నాను. మీ బి. య్యే ఫైనలియర్ అమ్మాయిల ఓట్లన్నీ నాకు పడేలా చూడాలి'' చొరవగా లేడీస్ వెయిటింగ్ రూంలోకి వచ్చి లలితను ప్రక్కకు పిలిచి అభ్యర్థించాడు రాజేష్.

రాజేష్ ధనవంతుల బిడ్డ. అందమైనవాడు. అతనింత చొరవగా వచ్చి అడిగేసరికి ముందు లలిత బిత్తరపోయింది. రాజేష్ అలా లలితనే అడగటానికి కారణం, లలిత ఆ కాలేజీకి మెరుపుతీగ. మంచి గాయకురాలు కూడా.

''బావుంది. నే చెప్తే వింటారా అంతా'' అంది తేరుకొని లలిత.

''ఓయస్... వింటారు... మీరు చాలా బాగా పాడతారటగా. మీ పాటలంటే అమ్మాయిలంతా చెవి కోసుకుంటారట. మీ ఇన్‌ఫ్లుయన్స్ ఉపయోగించాలి.''

''ప్రయత్నిస్తాను'' అంది. లలిత రాజేష్ తరపున అమ్మాయిల్లో ప్రచారం చేసి పెద్ద మెజారిటీతో నెగ్గేలా చేసింది. ఆ పరిచయంతో అప్పుడప్పుడు లలితను కలుసుకుంటూ వుండేవాడు. లలిత కూడా అతనివైపు ఆకర్షితురాలైంది. రెండు మూడు సార్లు రాజేష్ లలితను ఏకాంత ప్రదేశాలకు తీసుకెళ్ళి లలిత పాటలను తన్మయంగా విన్నాడు. ఈ పరిచయం నెమ్మదిగా ప్రేమలోకి మళ్ళింది.

* * *

''లలితా, కాలేజీ డే పంక్షన్స్ సమీపిస్తున్నాయి. నువ్వు స్టేజీమీద పాడతావని నీ పేరు ప్రోగ్రాంలో వేయించేసాను. మరి పాటలు రిహార్సల్స్ చేస్తావా ?'' అన్నాడు రాజేష్.

''ఎవరినడిగి పేరిచ్చావు ? నాకు స్టేజీ ఫియర్. నేను పాడను.'' లలితకు నిజంగానే కోపం వచ్చింది.

''లతామంగేష్కర్ పాటలు మంచివి రెండు సెలెక్ట్ చేసాను. మా తల్లివి కదూ ... ఇప్పుడు నువ్వు పాడకపోతే నా పరువు పోతుంది.'' లలిత గడ్డం పుచ్చుకున్నాడు రాజేష్. లలిత కరిగిపోయింది. జంకుతూనే పాడటానికి ఒప్పుకుంది.

''లల్లూ ... మా తోటలో ఒక బంగళావుంది. వచ్చే ఆదివారం ఉదయం అక్కడికి చెక్కేసి సాయంత్రం వరకు రిహార్సల్. సరేనా'' అన్నాడు.

''ఎక్కడుంది తోట?'' అంది జంకుగా లలిత.

''ఈ సిటీకి పదిమైళ్ళ దూరం ... కంగారు పడక. ఎడిపించి తీసుకెళ్ళనులే. మా కారులోనే వెళ్దాం. తిరిగి నిన్ను పువ్వులా మీ ఇంటి దగ్గర దింపేస్తాను. సరేనా'' అన్నాడు.

''అలాగే'' అంది లలిత.

* * *

లలిత మధ్య తరగతి దంపతులకు పుట్టిన ఒకే బిడ్డ. గారాబంగా పెరగడం వల్ల లలిత ఏదన్నా తల్లిదండ్రులు కాదనేవారుకాదు. కాలేజి పిక్నిక్‌కు వెళ్తున్నానన్న నెపంతో రాజేష్ కార్లో తోటకు బయలుదేరింది. తోటలో మధ్యాహ్నం వరకు చిన్న పిల్లలా తిరిగింది లలిత. మధ్యాహ్నం స్నాక్స్ తిని కొంచెంసేపు విశ్రమించిన తరువాత మామిడిచెట్ల చల్లని నీడలో పాటల రిహార్సల్స్ ప్రారంభించారు. లతామంగేష్కర్ పాటల టేప్ ఆన్ చేసాడు రాజేష్. ఏక సంధాగ్రహి అయిన లలిత అరగంటలోనే దాదాపు లతా పాడినంత మధురంగా పాడింది.

''వెరీ గుడ్ లల్లూ ... ఫస్ట్ ప్రైజ్ నీకే వస్తుంది. అసలు నువ్వు సినిమాల్లో చేరాలి'' అన్నాడు హాస్యంగా.

''నీ దగ్గర కనుక పాడాను. స్టేజీమీద అసలు నోరు విప్పలేనేమో'' అంది. సాయంత్రం వరకు ఇద్దరూ కబుర్లతో హాయిగా గడిపారు. తిరుగు ప్రయాణానికి సిద్ధమై ఇద్దరూ కారెక్కారు. కారు స్టార్ట్ కానని మొండికేసింది. రెండు, మూడుసార్లు ప్రయత్నించి రాజేష్ కారుదిగి బోయ్‌నెట్ ఎత్తి రిపేర్ ప్రారంభించాడు.

''రాజేష్ ... చీకటి పడిపోతోంది. ఇప్పటి కారు స్టార్ట్ కాకపోతే ఏం దారి ?'' అంది లలిత భయంగా కారుదిగి.

''కారు బాగుకాకపోతే రాత్రి ఇక్కడే వుందాం'' అన్నాడు నవ్వుతూ.

''రాజేష్ ... చాలు హాస్యం. అమ్మా, నాన్న నా గురించి ఎంత కంగారు పడుతున్నారో'' అంది ఆందోళనగా.

''ప్రయత్నిస్తున్నాగా'' అన్నాడు రాజేష్. ఎ ప్రయత్నం గంట గడిచినా సక్సెస్ కాలేదు. ''లాభ

లేదు లల్లూ'' అంటూ రిట్యూర్చి "బానెట్" క్రిందికి వాల్చి కర్చీఫ్‌తో ముఖం తుడుచుకున్నాడు రాజేష్.

లలిత తలమీద పిడుగు పడినట్లయింది. "రాజేష్ ... పోనీ మెయిన్‌రోడ్డు వరకు నడిచి వెళ్తే ఏ లారీయైనా దొరక్కపోదు. పద వెళ్దాం" అంది లలిత నుదురుమీద పట్టిన చెమట కర్చీఫ్‌తో అద్దుకుంటూ.

"పిచ్చి లల్లూ... మెయిన్‌రోడ్డు చేరటానికి మైలు దూరం డొంకల్లో నడవాలి. కారు వచ్చేప్పుడు చూసావుగా దారి ఎంత అస్తవ్యస్తంగా వుందో... అదీ, రాత్రిళ్ళు ఇక్కడ పాము లెక్కువగా వుంటాయి. అసలే చీకటిపడింది. నిన్నిలా తీసుకొచ్చినందుకు నాకు నీకంటే కంగారుగా వుంది. కాని మరో మార్గం లేదు." రాజేష్ నిస్సహాయంగా కూలబడ్డాడు.

లలిత స్థబ్దుగా కూర్చుండిపోయింది. "అమ్మో, నాన్న తనని వెతికించే ప్రయత్నం చేస్తూవుంటారేమో... అసలెందుకొచ్చాను?" అనుకొంది లలిత భయంగా కీచురాళ్ళ శబ్దం వింటూ.

రాత్రి ఇద్దరూ బంగళాలో పడుకున్నారు. అర్ధరాత్రి అయ్యేసరికి రాజేష్ లలిత పక్కమీద కూర్చొని "లల్లూ" అంటూ లేపాడు. కలత నిద్రలో ఉన్న లలిత ఉలిక్కిపడి లేచింది. "రాజేష్ ఏమిటిది?" అంది రాజేష్ ముఖంలోని భావాలను పరికిస్తూ.

"లల్లూ, మనం కాబోయే భార్యా భర్తలం. నాన్న ఎల్లుండి బొంబాయి నుంచి రాగానే నిన్ను పరిచయం చేసి ముహూర్తం పెట్టించేస్తాను. ఈ అందమైన రాత్రిని వృధా కానివ్వకు" రాజేష్ చేతులు లలితను చుట్టేసాయి.

లలిత పెనుగులాడి ప్రయత్నించింది, అరిచింది, తప్పించుకోవటానికి విశ్వప్రయత్నం చేసింది. ఫలితం లేక రాజేష్‌కి లొంగిపోయింది.

తరువాత రాజేష్ ప్రవర్తన లలిత ఊహించనంతగా మారిపోయింది. కాలేజీలో లలిత కనిపించినప్పుడు రాజేష్ మామూలుగా విష్‌చేసి వెళ్ళిపోయాడు.

అయినా లలిత తన ప్రయత్నాలు మానలేదు. ఒక్కసారి రాజేష్‌ని కాలేజీలో కలుసుకొని సిగ్గు విడిచి తనే, పెళ్ళి విషయం ప్రస్తావించింది.

"పరీక్షలు దగ్గర పడుతున్నాయి లలితా ... అయ్యాక మాట్లాడుకొందాం" అంటూ వెళ్ళిపోయాడు.

ఏదైతే జరగకూడదని లలిత వెయ్యి దేవుళ్ళకు మొక్కుకుందో అదే జరిగింది. లలితలో ఇప్పుడు రాజేష్ ప్రతిబింబం పెరుగుతోంది. లలిత జీవన సౌధం కూలిపోయింది. తల్లిదండ్రులకు తెలీకుండా ఎన్ని రాత్రులు తలగడను కన్నీటితో తడిపిందో.

ఈ విషయం రాజేష్‌కు చెప్పాలి. రాజేష్ తిరస్కరిస్తే ఆత్మహత్య తప్ప శరణ్యం లేదు. ఒక రోజు లలిత రాజేష్‌తో ఈ విషయం ప్రస్తావించి వెంటనే వివాహం కాకపోతే తన పరువు పోతుందని చెప్పింది.

"లలితా ... నీకో విషయం చెప్పాలి. బాధపడి ప్రయోజనం లేదు. నిన్ను నేను పెళ్ళి చేసుకుందామనే ఆశించాను. కాని మా మామయ్య కూతుర్ని చేసుకోకపోతే అమ్మ ఆత్మహత్య చేసుకుంటానని పట్టుబట్టింది. ఈ విషయంలో నేను ప్రయత్నించినా లాభం లేకపోయింది. నాకు అమ్మ ప్రాణాలు ముఖ్యం లలితా" అన్నాడు నిశ్చయంగా, నిశ్చలంగా.

లలితకు స్పృహ తప్పినంతపనైంది. ఐదు నిముషాల తరువాత తేరుకొంది. "రాజేష్... నాలో నీ ప్రతిబింబం పెరుగుతున్న మాట చెప్పలేవా మీ అమ్మగారితో" అంది పొడారిన గొంతుతో.

"అమ్మ పట్టుదల నాకు తెలుసు. ఏం చెప్పినా ఒప్పుకోదు. నీకో సాయం చెయ్యగలను... మరోలా భావించక. ఏ లేడీ డాక్టరు వద్దకైనా నిన్ను తీసుకెళ్ళి ఈ బెడద వదిలించేస్తాను."

నిస్పృహతో కూలిపోయింది లలిత. ఆ స్థితిలో మరో మాట లేకుండా వెళ్ళిపోయాడు రాజేష్.

"ఏమన్నాడు... తనకు ఎబార్షన్ చేయిస్తాడా!" ఇంకా రాజేష్ అన్న మాటలు చెవుల్లో గింగిర్లెత్తుతున్నాయి. లలితలోని మిణుకు మిణుకు మంటున్న ఆశాజ్యోతి ఆరిపోయింది.

* * *

"హలో... ఎవరూ... లలితా... ఏమిటి ఫోన్ చేస్తున్నావ్...నేనున్నానుకాబట్టి సరిపోయింది. ఇలా ఇంటికి ఫోన్ చెయ్యటం ప్రమాదం లలితా" రిసీవర్‌లో హుందాగా ఆజ్ఞాపించాడు రాజేష్.

"ప్లీజ్... రాజేష్... నీతో అర్జంటుగా మాట్లాడాలి... ఆఖరుసారి. ఇంకెప్పుడూ నిన్ను ఇబ్బంది పెట్టను. ఒక్క అరగంట నా గురించి శ్రమపడగలవా?" అభ్యర్థించింది.

"ఆల్‌రైట్... వస్తున్నా" అంటూ రిసీవర్ పెట్టేసి బయలుదేరాడు. సిటీలో అందమైన హోటల్ దగ్గర వెయిట్ చేస్తోంది లలిత.

"నీతో కొంచెం పర్సనల్‌గా మాట్లాడాలి రాజేష్. ఈ హోటల్లో ఈ రాత్రికి రూమ్ తీసుకొని ఉండిపోదాం" అంది.

లలితే రూమ్ తీసుకుందామని చొరవ చెయ్యటంతో రాజేష్ సంతోషంగా ఒప్పుకున్నాడు. మేనేజర్ వద్దకు వెళ్ళి రూమ్ కావాలన్నాడు. తాళం తీసుకొని ఇద్దరూ రూమ్‌లోకి ప్రవేశించారు.

"ఇప్పుడు చెప్పు లలితా ... నాతో మాట్లాడాలన్నావ్" అన్నాడు ఇద్దరి మధ్య ఇక ఏం సంబంధం లేనట్టు.

"ఈ బిడ్డని కని లోకంలో నవ్వులపాలై తల్లిదండ్రులకు తలవంపులు తేలేను రాజేష్. ఆలోచించగా నువ్వు చెప్పిన మార్గమే సమంజసం అనిపిస్తోంది. మానసికంగా, ఆర్థికంగా బలహీనురాలిని. ఆ కాస్త సాయం నువ్వే చెయ్యాలి. నన్ను రేపు లేడీ డాక్టరు దగ్గరకు తీసుకెళ్ళు." లలితకు దుఃఖం పొంగివచ్చింది.

రాజేష్ తేలిగ్గా ఊపిరి తీసుకున్నాడు. ఇంకా లలిత తనను ఎన్నో తిట్టి నలుగురిలో వానా గొడవా చేస్తుందని భయపడ్డాడు. ఈ సమస్య ఇంత సులభంగా పరిష్కారం అవుతున్నందుకు రాజేష్ మనసు దూదిపింజలా తేలిపోయింది.

ఏడుస్తున్న లలితను దగ్గరకు తీసుకున్నాడు. కన్నీరు తుడిచి ఓదార్చాడు.

"ఇంత కంటే మరో మార్గం లేదు లల్లూ... ఆలస్యమైనా సరియైన నిర్ణయమే తీసుకున్నావు. రేపే ఆ ఏర్పాట్లు చేస్తాను" అన్నాడు. రాజేష్‌ను కౌగిలించుకొని లలిత వెక్కి వెక్కి ఏడ్చింది. ఎంతసేపు గడిచిందో ఇద్దరికీ తెలియలేదు.

"ఈ రాత్రికి ఇక్కడే వుందామా" ఆశగా అడిగాడు రాజేష్.

"వద్దు, వద్దు. నీతో ఈ విషయం చెప్పాలనే రూమ్ తీసుకోమన్నాను. బయట ఎక్కడైనా చెప్తే దుఃఖం ఆపుకోలేనని ఇక్కడకు రప్పించాను. కాఫీ తాగి వెళ్ళిపోదాం" అంది లలిత. రాజేష్ ఫోన్ చేసాడు. బాయ్ కాఫీ తీసుకొచ్చి వెళ్ళాడు.

రాజేష్ కాఫీ త్రాగుతుండగా లలిత బాత్‌రూమ్‌లోకి వెళ్ళింది. వెంటనే భయపడుతూ పరుగెత్తుకు వచ్చింది. "రాజేష్ బాత్‌రూమ్‌లో ఏదో కదులుతోంది." అంది వణికిపోతూ.

రాజేష్ కాఫీ ముగించి బాత్‌రూమ్ వైపు పరుగెత్తాడు.

"ఏంలేదే... నీ నీడను చూసి భయపడి వుంటావు... ఉత్త పిరికిదానివి" రాజేష్ తిరిగివస్తూ అన్నాడు.

ఇద్దరూ కలిసి రూమ్ ఖాళీ చేసి బయటకు వెళ్ళిపోదామనుకుంటుండగా లలిత తల పట్టుకొని కూర్చుండిపోయింది.

"నా తల తిరుగుతోంది రాజేష్. మేనేజర్‌కి ఫోన్ చేసి డాక్టరును పిలిపించు." అంది పక్కమీద వాలిపోతూ.

రాజేష్ గుండె వేగంగా కొట్టుకొంది. ఇక్కడ లలిత కేమైనా జరిగితే... ఊహించలేకపోయాడు. విషయం వివరంగా చెప్పి డాక్టర్ని పిలిపించాలని మేనేజర్ వద్దకు పరుగెత్తాడు రాజేష్.

లలిత ఓపిక చేసుకొని ఫోన్ వద్దకు వెళ్ళి రిసీవర్ ఎత్తి డయల్ చేసింది.

పది నిముషాలు గడిచాక రాజేష్ డాక్టర్‌ను వెంటపెట్టుకొని వచ్చాడు. మేనేజర్ కూడా కంగారుగా గదిలోకి వచ్చాడు.

డాక్టరు లలితను పరీక్షించి 'కాఫీ' త్రాగిన తరువాత ఇలా జరిగిందని తెలుసుకొని కాఫీలో ఏదో కలపబడిందని తేల్చాడు.

మేనేజర్ గుండెల్లో రాయి పడింది. "డాక్టర్ ... ఈ హోటల్ పరువుపోతుంది. కాఫీ అతను కూడా తాగాడు. అయినా ఆమెగారికే ఇది రావటం చిత్రంగా వుంది" అన్నాడు మేనేజర్ గాబరాగా.

ఇంతలో బిలబిల మంటూ ఇన్‌స్పెక్టర్ పోలీసులతో రూమ్‌లోకి అడుగుపెట్టాడు.

"ఎవరమ్మా ... మీరేనా ఫోన్ చేశారు?" ప్రశ్నించాడు ఇన్‌స్పెక్టర్ లలితను.

రాజేష్, డాక్టర్, మేనేజర్ నివ్వెరపోయారు.

"అవును ఇన్‌స్పెక్టర్ ... నేనే ఫోన్ చేశాను. ఇక కొద్దిసేపు కంటే ఎక్కువ బ్రతకలేనని పిస్తోంది ... కాఫీలో 'విషం' కలపబడింది" అంది నెమ్మదిగా.

ఇంతలో డాక్టర్ ఫోన్ దగ్గరకు వెళ్ళి తన డిస్పెన్సరీ నుంచి స్టమక్ వాష్‌చేసే ఇన్‌స్ట్రుమెంట్సు

హోటల్‌కి తెమ్మని నర్సుతో చెప్పాడు. లలితకు రెండింజక్షన్స్ ఇచ్చాడు.

ఇన్‌స్పెక్టరు లలిత ప్రక్కనే బెడ్‌మీద కూర్చున్నాడు.

లలిత ఆయాసపడుతోంది. కళ్ళు మూసుకు పోతున్నాయి.

"చెప్పమ్మా ... విషం కలిపిందెవరు ?" ఇన్‌స్పెక్టర్ నోటు చేసుకుంటూ అడిగాడు.

క్షణం ఆగి "రాజేష్" అంది లలిత.

రాజేష్ ప్రక్కన బాంబు పేలినట్టు ఉలిక్కి పడ్డాడు. "లలితా" అంటూ అరిచాడు.

"కొంచెం వివరంగా చెప్పమ్మ ... నోట్ చేసుకోవాలి" అన్నాడు ఇన్‌స్పెక్టర్.

"మేజిస్ట్రేట్‌ను పిలిపించండి ఇన్‌స్పెక్టర్ ... వారి సమక్షంలో అంతా చెప్తాను" అంది.

ఇన్‌స్పెక్టర్ పోలీస్ కొక చీటీ రాసిచ్చి మేజిస్ట్రేటును తక్షణం హోటల్‌కి తీసుకు రమ్మన్నాడు.

"లలితా ... నేను విషం కలిపానా .... ఇది నువ్వేనా అంటున్నావు ... వీళ్ళకు నిజం చెప్పు. లేకపోతే నా పరిస్థితి ప్రమాదంలో పడుతుంది" అన్నాడు రాజేష్ కళ్ళనీళ్ళ పర్యంతంతో. లలిత పెదవి విప్పలేదు.

పది నిముషాలు గడిచాయి. మేజిస్ట్రేటు వచ్చాడు. ఏం జరిగిందో చెప్పమంటూ మరణ వాంగ్మూలం రాసుకోసాగాడు.

డాక్టర్ లలితకు 'స్టమక్ వాష్' చేస్తానంటే 'వాంగ్మూలం' తీసుకొనేవరకూ వీలుకాదని మేజిస్ట్రేటు తిరస్కరించాడు.

లలిత మాటలు తడబడుతున్నాయి. అయినా ఓపిగ్గా ప్రారంభించింది.

"మేజిస్ట్రేట్‌గారు ... ఈ రాజేష్ ... నేను ప్రేమించుకున్నాం ... ఒకసారి నన్ను రాజేష్ ... ఒంటరిగా వాళ్ళ తోట బంగళాలో ... నన్ను ... బలవంతంగా ..."

"అవన్నీ ఇప్పుడెందుకు లలితా" అన్నాడు రాజేష్.

"మిస్టర్ ... ఆమెను మాట్లాడనివ్వండి. కానిస్టేబుల్ ఇతన్ని బయటకు తీసుకెళ్ళు" హుకుం జారిచేసాడు మేజిస్ట్రేటు.

కానిస్టేబుల్స్ ఇద్దరు, రాజేష్‌ను బయటకు తీసుకెళ్ళారు. కానిస్టేబుల్స్ చేతిలో చిక్కి గది బయటవున్న రాజేష్ లలిత చెప్పేది వింటున్నాడు ఊపిరి బిగబట్టి.

"నన్ను బలవంతంగా రేప్ చేసాడు. ఇప్పుడు రాజేష్ ప్రతిబింబం నాలో పెరుగుతోంది ... ఈ విషయం ... చెప్పి...పెళ్ళి చేసుకోమని అడిగాను... కాని ... నన్ను పెళ్ళాడటానికి ఇష్టపడలేదు ... నేను విసిగిస్తున్నానని ... ఈ హోటల్‌కి రప్పించి... కాఫీలో ఏదో కలపడం... నేను దూరంనుంచి వస్తూ చూసాను..." అంటూ చెప్పుకుపోతోంది లలిత.

లలిత మాటలు బయటనుంచి వింటున్న రాజేష్‌ను చకితుణ్ణి చేసాయి. ఒక్క నిముషంలో లలిత పథకం అంతా అర్థమైంది. బాత్‌రూమ్‌లోకి

ఇంకో "మరో చరిత్ర"

వెళ్ళటం, ఏదో కనులుతూందని భయపడినట్టు నటించటం... అంతా నటించింది. తను చేసిన ద్రోహానికి ఆత్మహత్య చేసుకుంటూ తనను హత్యా ప్రయత్నంలో ఇరికించాలని చూస్తోంది. పోలీసుల్ని విదిలించుకొని గదిలోకి వచ్చాడు రాజేష్.

"లలితా... ఆవు నీ నాటకం... ఇప్పటికి అర్థమైంది, నీ ఉద్దేశం. నన్నీ హత్యలో ఇరికించాలని చూస్తున్నావు కదూ... ? బాత్‌రూమ్‌లో ఏదో ఉందని అబద్ధమాడి... నన్ను బాత్‌రూమ్‌కి పంపి తిరిగి వచ్చేలోపునే, నువ్వే కాఫీలో ఏదో కలుపుకొని త్రాగావు. దేవునిమీద ప్రమాణంచేసి చెప్పు లలితా... ఇది ఆత్మహత్య కదూ... ?" అన్నాడు ఆవేశంగా.

"దేవునిమీద... ప్రమాణం చేసి చెపుతున్నాను. రాజేష్ కాఫీలో విషం కలపడం నేను కళ్ళారా చూసాను. ఏమిటది అని అడిగానుకూడా... పంచదార చాలలేదని కలుపుతున్నానన్నాడు..." అంది లలిత ఆవేశంగా.

మన విశ్వాసం

సంతోషంలో గాయం మానదు
ఆనందంలో గేయం కుదరదు
ఉన్మాదం — ఉద్వేగం — కవితకు ఉపాంగాలు
ధీరత్వం — సౌజన్యం బాధకు నివారణాలు
విషాదాంత కావ్యాలు విశ్వవ్యాప్తమౌతాయ్
విషమని గాథ రామాయణ కావ్యం —
భారత — భాగవతాలు — మనకున్న వేదాలు
భక్తి, ముక్తి — అహింస వీటికి కవచాలు
సత్యం ధర్మం న్యాయం పెద్దల నిర్వచనాలు
అహింసా పరమోధర్మః అంటారు పెద్దలు —
నా కృషి కురులే రహస్యం ఎంతవరకు నిజం ?
జరుగుతున్నది నమ్మకానికి బలం
రైతుకు, పంటకు మూలం హలం.

— రంగకవి

ఇన్‌స్పెక్టర్ రాజేష్‌ను బయటకు తీసుకెళ్ళాడు. డాక్టర్ లలితకు స్టమక్ వాష్ చేసి కడుపులో మిగిలిన విషాన్ని బయటకు తీశాడు.

లలిత పరిస్థితి క్షీణించింది. మాటలు నెమ్మదిగా మాట్లాడుతోంది.

"మేజిస్ట్రేటుగారు ... రాజేష్ మాటలు నమ్మకండి. దేవుడిమీదప్రమాణంచేసిచెప్తున్నాను... రాజేష్ నన్ను చంపటానికే ... ఈ ప్లాను ... వేసాడు ... నా మాటలు...నమ్ముతారు కదూ..." అంది కళ్ళు మూతలు పడుతుండగా.

"తప్పక నమ్ముతామమ్మా. మరణ సమయంలో చెప్పేదంతా నిజమేనని 'లా' నమ్ముతుంది. రాజేష్‌కు శిక్ష పడటానికి నీ సాక్ష్యం చాలు. ఓపిక తెచ్చుకొని ఇక్కడ సంతకం పెట్టమ్మా." అంటూ మేజిస్ట్రేటు తను వ్రాసిన మరణ వాంగ్మూలంపై సంతకం చేయించాడు లలితతో.

రాజేష్ దిగ్భ్రమ నుంచి తేరుకొని ఇన్‌స్పెక్టర్‌ను విదిలించుకొని పరుగెత్తుకొని లలిత మంచం దగ్గరకొచ్చి లలిత కాళ్ళమీద పడ్డాడు.

"లలిత ... ఇది ఘోరం ... నువ్వు చనిపోతూ పగతీర్చుకుంటావా...నీ కాళ్ళు పట్టుకొని క్షమాపణ అడుగుతున్నాను. నీకు ద్రోహం చేసాను. నిన్ను బలవంతం చేసాను. తల్లివి కాబోతున్నావని తెలిసి వదిలించుకోవాలని ప్రయత్నించాను. అంతా నిజమే. నన్ను క్షమించు. కాని ... నిన్ను చంపాలని మాత్రం నేను ప్రయత్నించలేదని అందరికీ చెప్పు. లలితా... నువ్వు బాగవగానే నిన్ను పెళ్ళి చేసుకుంటాను. ప్రమాణం చేస్తున్నాను. నన్ను క్షమించానని లలితా. నేను హత్యా ప్రయత్నం చేయలేదని చెప్పు" అన్నాడు లలిత కాళ్ళమీద తలపెట్టి రోదిస్తూ.

లలిత బలవంతంగా కళ్ళు విప్పింది. తన కాళ్ళ మీదపడి రోదిస్తున్న రాజేష్‌ను చూసింది. తన నిర్ణయానికి రావటానికి ముందు తన ఆలోచనలూ, సంఘర్షణ, శోభ గుర్తుకొచ్చింది.

సృష్టి ఆదినుంచి మగవాడిదే పైచేయిగ చెలామణీ అవుతోంది. ఆడది ప్రేమించినవాడ్ని నమ్మితే బరితెగించిందని, అదే మొగాడయితే వాడికేం వాడు మగ మహారాజని నీతికి, న్యాయానికి లింగభేదం చూపిస్తూ అక్రమ సరిహద్దుల్ని గీస్తున్నది మగవారే.

పెళ్ళికాని ఒక ఆడ, మగ కలిస్తే తప్పు ఆమెది అని వేలెత్తి చూపేది సమాజమైతే, ఆ తప్పును అక్రమ గర్భ రూపంలో మచ్చగా మిగుల్చుకొమ్మని శాసించింది సృష్టి.

తప్పు చేసింది ఇద్దరూ. శిక్ష స్త్రీకే. పేదాడి కొక న్యాయం, ధనికుడికొక న్యాయం. రాజకీయ నాయకులు కోర్టుని ధిక్కరిస్తే నీరాజనం, అనామకులు ధిక్కరిస్తే దండనలు. స్త్రీ కొక న్యాయం. పురుషుడి కొక న్యాయం. ఇదేనా న్యాయం ?

లలిత మనసంతా కుళ్ళిన సమాజంపై, ముక్కిన నీతి న్యాయాలపై అసహ్యం పెంచు కొంటోంది.

ఈ సమాజంలో మగాడికి శిక్ష పడదు. ఈ న్యాయ శాస్త్రం మొగాడ్ని దోషిగా నిర్ణయించదు. కాని తన చరిత్రను మార్చివేయాలి. తను మాడి మస్సైపోయినా సరే రాజేష్‌కి శిక్ష పడేలా చేయాలి.

పోనీ, తనూ మిగిలి రాజేష్‌కి శిక్ష పడేలా చేయాలంటే తను అబల కాదు... సబల అనుకుందా మన్న వీలుకాని మందాన పిరికితనం నూరిపోసింది సమాజం.

ఇప్పటికే అక్రమ గర్భం ధరించి శిక్ష అనుభ విస్తున్నాను. ఆత్మహత్య అంతకంటే పెద్ద శిక్షేం కాదు.

ఇది జరగాలంటే నాటకం ఆడక తప్పదు. గత సంఘర్షణ నుంచి తేరుకొని రాజేష్ వైపు చూసింది. పెదవిమీద చిరు దరహాసం మెరిసింది ఒక్క క్షణం. ఆ దరహాసంలో జయించానన్న గర్వం తొణికిసలాడింది. లలిత కళ్ళు తెరిచినట్లే ఉండి పోయాయి.

"లలితా" అన్న రాజేష్ కంఠం గదిలో మారుమ్రోగింది. ■



ఉడ్‌వర్డ్స్ గ్రైప్ వాటర్

CAS/OPPL/3/80/TEL

సినిమా

—జి. వి. జి.



'సప్తపది'లో సబిత

విశ్వరూపంలో విశ్వ ప్రయత్నం

మల్లిక (అంబిక) స్వీట్స్‌తో మేస్టారు (ఎన్. టి. ఆర్.) ఇంటికి వచ్చి, ఆయన చెల్లెలు రేవతి (సుభాషిణి) చేతిలో స్వీట్స్ పెట్టింది. ఏం మాట్లాడాలో తెలియక వాళ్ళమ్మను "ఏం కూరమ్మా?" అని అడిగింది. ఇంతకీ, అసలు విషయం మేస్టారుతో కాస్త రొమాన్స్ వెలిగించాలని. నెమ్మదిగా అక్కడి నుండి మేస్టారు గదిలోకి జారుకుంది. ఆయన ముస్తాబు చేసుకుంటున్నాడు.

"సార్, కాలేజీకి వెళ్తున్నారా, సార్ ?"

"కాదు; నిద్రపోతున్నా."

"భలే జోక్ చేశారు, సార్ !"

"సరే ... ఏమిటిలా వచ్చావ్ ?"

"రాత్రి నాకో చిన్నడౌట్ వచ్చింది, సార్."

"ఏమిటి ?"

"ప్రతిసారీ మీరు పాఠాలు చెబుతున్నారు కొంచెం పాఠాలు మార్చకూడదా, సార్ ?"

"ఏ పాఠాలు ?"

"వేరే – అంటే, జస్ట్ వేరే ."

"వేరే అంటే ఏమిటి ?"

"అబ్బే ... ఏం లేదు, సార్. మిమ్మల్ని ఏదో అడగాలని వచ్చాను, సార్ ... మర్చిపోయాను సార్. సారీ, సార్ ... ఈవెనింగ్ వస్తాను, సార్ ... ఇక్కడే ఉంటారుగా ? వస్తాను, సార్," అంటూ మల్లిక వెళ్ళబోయి మళ్ళీ ఆగి, "సార్, మీ సిస్టర్ చాలా మంచిది, సార్! వస్తాను, సార్ ... సార్, మీ మదర్ కూడా చాలా మంచిది, సార్ ! ... సార్ ! ... " అంటూ ఏదో చెప్పబోయి, మేస్టారు కళ్లలోకి చూసి బెదిరి, ఎగిరి తుర్రున జారుకుంది. ఆమె పడ్డ అవస్థకు మేస్టారు తనలో తాను నవ్వుకున్నాడు.

దాసరి నారాయణరావు కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వంలో కొసరాజు సమర్పించే కవిరత్న మూవీస్ "విశ్వరూపం" చిత్రానికి కె. భానుప్రసాద్, ఎం.ఎ., బి.ఎల్. నిర్మాత.

హరిశ్చంద్రుడు


ప్రతి చిత్రంలోనూ నేటి సమాజంలో జరుగుతున్న అవినీతిని, అన్యాయాలను, అక్రమాలను ఖండించడం యు. విశ్వేశ్వరరావు లక్ష్యం. ఈయన దర్శకత్వం వహిస్తూ నిర్మించిన విశ్వశాంతివారి పై చిత్రంలో నిష్కల్మష, నిస్వార్థపరాయణుడు కావాల్సిన ప్రజానాయకుడు స్వార్థంతో మదాంధతతో ఎలా కుదించుకుపోతున్నదీ చూపిస్తూ, తూర్పార బట్టారు. ఏప్రిల్ మొదటి వారంలో మన రాష్ట్రంలో విడుదలయ్యే ఈ చిత్రం ఇదివరకే అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో, మారిషస్‌లో ప్రదర్శింపబడి బహుముఖ ప్రశంసలందుకుంది. ప్రభాకరరెడ్డి, సావిత్రి, జయచిత్ర, దేవిక, మాదాల రంగారావు, రాంప్రసాద్, వెంకటేశ్వరరావు, కొత్త నటులు ఎన్. వి. ఎస్. ప్రసాదరావు, బవేజా, సుజాత, పూర్ణిమ, పాండురంగారావు ముఖ్య భూమికలను ధరించారు. కొండవీటి వేంకటకవి, శ్రీశ్రీ., విశ్వేశ్వరరావు రచన; టి. చలపతిరావు సంగీతం, మోహనకృష్ణ ఛాయ, ఆర్. హనుమంతరావు కూర్పు, రాధాకృష్ణ నిర్వహణ తెరవెనుక హంగులు.


సప్తపదిలో ముగ్గురు మూర్తులు

ఆ ముగ్గురు మూర్తులూ మూడు తరాలకు ప్రతినిధులు. అయితే, తరాల అంతరాలు వారి జీవన విధానాల్ని మార్చలేకపోయాయి. ముగ్గురిదీ ఒకే ధ్యేయం—అమ్మవారి ఆరాధనే. కాని, అకస్మాత్తుగా జరిగిన ఒక సంఘటన వారి జీవితాలలో అలజడి రేకెత్తించింది. చివికి చివికి గాలివాన అయినట్టు—ప్రళయ రూపాన్ని ధరించింది. ఆ ప్రళయాన్ని అరికట్టి, కుటుంబంలో ఛిన్నాభిన్నమైన శాంతిని పునః ప్రతిష్ఠచెయ్యడానికి సదాచార సంప్రదాయాల్ని కాదని ఆ ఇంటి పెద్ద, ఒక వినూత్న మార్గాన్ని అవలంబించాడు. వెర్రితలలు వేసిన మూఢాచారాలను కూకటివేళ్ళతో కూలదోశాడు. ఈ మూడు తరాల మూర్తులుగా జె.వి. సోమయాజులు, రమణమూర్తి, రవికాంత్ నటించిన డైరెక్టర్ కె. విశ్వనాథ్ సృష్టి జ్యోతి ఆర్ట్ క్రియేషన్స్ "సప్తపది"లో సబిత నాయిక. ఇంకా గిరీష్, అల్లు రామలింగయ్య, సాక్షి రంగారావు, ఝాన్సి, జానకి, ఫణి, ప్రమీలారాణి ముఖ్య భూమికలు నిర్వహించారు. జంధ్యాల, వేటూరి, మహదేవన్, కస్తూరి, తోట, జి. జి. కృష్ణారావు, ఎండూరి విజయ్, బి. అంజిరెడ్డి ప్రభృత నేపథ్య నిపుణులతో భీమవరపు బుచ్చిరెడ్డి నిర్మాత.


WESTCLOX
VINTAGE
నమ్మకమైనది రోజు తర్వాత రోజు తర్వాత రోజు...
2-సంవత్సరాల గ్యారంటీ
మిమ్మల్ని మేలుకొలపటానికి, మీకు సకాలాన్ని తెలుపటానికి,
ప్రతి వెస్ట్‌క్లాక్స్ ఎలక్ట్రానికల్‌గా టెస్ట్ చేయబడింది.
పటిష్టమైన బ్రాస్ మూమెంట్ మరియు రంగురంగుల శ్రేణి.
టి.టి. క్రిష్ణమాచారి అండ్ కంపెనీ
మద్రాసు • బొంబాయి • కలకత్తా • న్యూఢిల్లీ
వెస్ట్‌క్లాక్స్
WESTCLOX
సకాల సూచనకు, ఎల్లప్పుడూ.
CAS/TA/5/81|TEL
టి.టి.కె. తయారీ




మున్ముందు అరవై అయిదు రోజులు
మీరు మెచ్చే విమల్ వర్‌స్టెడ్ సూటింగ్స్‌లో ఇప్పుడు
అంతర్జాతీయ శ్రేణికి చెందిన పది రకాల
సూటింగ్స్ లభిస్తున్నాయి.
ట్రోపికూల్ • సూపర్ ట్రోపికూల్ • ఆల్‌టైమ్స్
ఆల్‌టైమ్స్ ప్రీమియమ్ • పాలివూల్ • పాటికూల్
లార్డ్‌వెస్ట్ • డూల్‌డన్ • కోరడ్యుయెట్
ఎక్స్‌క్లూజివ్ సూట్ లెంగ్త్స్
ఈ
వేసవి కోసం
500కు పైగా
సరికొత్త డిజైన్ల
రంగులలో.
VIMAL®
A RELIANCE PRODUCT
అద్వితీయ విమల్
అంతర్జాతీయ శైలి. మీకో సరికొత్త అనుభూతి



ఎ. పూర్ణచంద్ర రావు
సమర్పించు
చూడండి!
ఇల్లాలు
భర్తకు ప్రేమమూర్తి!
బిడ్డకు మాతృమూర్తి!!
సృష్టికే దేవతామూర్తి!!!
బాబు ఆర్ట్స్
ఇల్లాలు
కలర్
దర్శకత్వం
తాతినేని రామారావు
నిర్మాత
జి. బాబు
B.Sc
సంగీతం: చక్రవర్తి
SREE PUBS



నవత సినీ ఆర్ట్స్
త్యాగయ్య
ముళ్లపూడి వెంకటరమణ
కె.వి. మహదేవన్
ఎస్. కృష్ణంరాజు
దర్శకుడు: బాపు
అన్నపూర్ణ
ANNAPOORNA

సినిమా

రాణీకాసుల రంగమ్మలో రాజీ పడని రోజా

రాజశేఖరం (జగ్గయ్య) ఆఫీసులో అక్కౌంట్స్ చూసుకుంటున్నాడు. ఇంతలో ఒక చెయ్యి మేజామీద బ్రీఫ్‌కేస్‌ను పెట్టింది. ఆయన తలఎత్తి చూసేసరికి ఎదురుగా రోజా (శ్రీదేవి) నిలబడి ఉంది. "ఏమిటది ?" అన్నాడాయన.

"ఈ బ్రీఫ్‌కేస్‌లో లక్ష రూపాయలున్నాయ్," అంది రోజా.

"అబ్బా ! ఎక్కడివి ?"

"మీ అబ్బాయి ఇచ్చారు."

"అయితే, బాంక్‌లో వేసుకో."

"బాంకులో వేసుకోవడానికి కాదు; ఉద్యోగం వదిలి, దూరంగా వెళ్లిపోవడానికి. ఆయనకు నేనిక్కడ ఉండడం ఇష్టంలేదనుకుంటాను. ఇష్టం లేనప్పుడు ఎలా ఉండగలను ? రిజైన్ చేసి వెళ్లిపోతాను."

"నువ్వెళ్లడానికి వీల్లేదు. నువ్విక్కడే ఉండి తీరాలి."

"ఉంటే–నా మూలంగా మీ తండ్రీ కొడుకుల మధ్య కక్షలు కావేసాలు పెరుగుతాయ్."


"సరే ... మా అబ్బాయికి నువ్వీ ఉద్యోగం చేయడం ఇష్టంలేదు. అంతేగా ?"

బాజాలు మ్రోగసాగాయి ... మంత్రాలు వినిపించసాగాయి. రోజా రెప్పలు వాల్చకుండా చూస్తూండిపోయింది.

టి. ఎల్. వి. ప్రసాద్ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో తాతినేని ప్రకాశరావు నిర్మించిన అనిల్ ప్రొడక్షన్స్ "రాణీకాసుల రంగమ్మ" చిత్రం ఏప్రిల్ విడుదల. చిరంజీవి, శ్రీదేవి తొలిసారిగా నాయకా నాయికలుగా నటించారు. నూతన్‌ప్రసాద్, జగ్గయ్య, అల్లు రామలింగయ్య, రావు పల్లి, సారథి, కృష్ణవేణి, ఝాన్సి, జయమాలిని ఇతర పాత్రధారులు. దాసం గోపాలకృష్ణ, చక్రవర్తి, వేటూరి, పి. దేవరాజ్, తోట, యు.ఎస్.వి. పాణి తెరవెనుక కృషి చేశారు.

'జీవిత రథం'లో శోభన్





'గడసరి అత్త–సొగసరి కోడలు'లో కృష్ణ, శ్రీదేవి

దాసరి కథ, స్క్రీన్‌ప్లే, మాటలతో మరో రెండు చిత్రాలు

బి. వి. ప్రసాద్ దర్శకత్వం నెఱపే రాజీవి ఫిలిమ్స్ "నాయుడుగారబ్బాయి" చిత్రానికి మార్చి 12న తొలి గీతం రికార్డయింది. కృష్ణ, ప్రభాకరరెడ్డి, రావుగోపాలరావు, అల్లురామలింగయ్య, అంబిక వగైరా తారాగణం. చక్రవర్తి సంగీతం, లక్ష్మణ్‌గోరే ఛాయ, ఆదుర్తి హరనాథ్ కూర్పు, శ్రీనివాస్ నృత్యాలతో ఎస్. రామలింగేశ్వరరావు, బి.వి.పి.ఎ. గోపీనాథ్ నిర్మాతలు. కె. సోమరాజు, ఎం. సత్యనారాయణరాజు సహ నిర్మాతలు.

ఎం. ఎస్. కోటారెడ్డి డైరెక్షన్‌లో తయారయ్యే స్వాతి చిత్ర ఇంటర్నేషనల్‌వారి "నాంపల్లి నాగు" చిత్రంలో మోహన్‌బాబు, సుమలత, ప్రభాకరరెడ్డి, అల్లు రామలింగయ్య, గిరిబాబు, మరో నాలుగు ప్రధాన స్త్రీ పాత్రలను ప్రముఖ తారలు పోషిస్తారు. సత్యం సంగీతం, భాస్కరరాజు శిల్పం, కృష్ణ కూర్పుతో ఏప్రిల్ 20 నుంచి మే 1 వరకు, మే 20నుంచి31వరకు జరిగే రెండు షెడ్యూల్స్‌తో చిత్రం పూర్తవుతుందని నిర్మాతలు జి. వెంకటేశ్వరరావు, సుబ్బారెడ్డి తెలిపారు.

ఎన్.టి.ఆర్., ఎ.ఎన్.ఆర్. నటించిన సత్యం శివం

"షూటింగ్ పూర్తయింది. ముఖ్యంగా విశాఖపట్నం హార్బర్‌లో షూట్ చేసిన పతాక సన్నివేశాలు హైలైట్. ఏప్రిల్ నెలాఖరున రిలీజ్ చేస్తున్నాం," అని తెలియజేశారు నిర్మాత డి. వెంకటేశ్వరరావు. కె. రాఘవేంద్రరావు దర్శకత్వం వహించిన ఈశ్వరీ క్రియేషన్స్‌వారి "సత్యం శివం" చిత్రంలో ఎ. ఎన్.ఆర్., ఎన్.టి.ఆర్., శ్రీదేవి, రతి, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, మోహన్‌బాబు, అల్లు రామలింగయ్య, భానుచందర్, విజయశాంతి, పుష్పలత ముఖ్య భూమికలు నిర్వహించారు. సత్యానంద్, చక్రవర్తి, కె. ఎస్. ప్రకాష్, రవి, వి. సత్యనారాయణరెడ్డి తెరవెనుక కృషి చేశారు.



'శ్రీ ఆంజనేయ చరిత్ర'లో రోజారమణి

సినిమా

జేగంటలులో పద్దాలు పాట్లు

దెబ్బలతో నెత్తిమీద ముసుగేసుకుని వచ్చిన పద్దాల్ని (రాళ్ళపల్లి) చూసిన కిష్టయ్య (అల్లు రామలింగయ్య) ఎవరో ముష్టివాడనుకొని, "ఏంటయ్యా, సరాసరి కొంపలోకే వచ్చేస్తున్నావ్ ? చెయ్యి ఖాళీలేదు. ఫో అవతలికి!" అన్నాడు. కుంటుతూవచ్చి, "నీకు బుద్ధి లేదండి," అన్న పద్దాల్ని పసిగట్టిన కిష్టయ్య ఖంగుతిన్నాడు. "ఆఁ! నువ్వా ? ఈ వేషమేంటి ?" అన్నాడు.

"నూతి దగ్గర కాలు జారిపడ్డాను," అన్నాడు పద్దాలు బిక్కమొహంతో.

కిష్టయ్యకు అనుమానం వచ్చింది. "నీ వాటం చూస్తుంటే, నూతి దగ్గర కాలు జారి పడ్డట్టులేదే !"

"మరెలా ఉంది ?" పద్దాలు ఏడ్పుముఖం పెట్టాడు.

"ఎవరో హస్తలాఘవం గల వ్యక్తి చాకచక్యంగా బాదినట్టనిపిస్తోంది."

అంతలో అబోతు పిల్లలాంటి పిచ్చితల్లి (సుమంగళి) అమాంతంగా వచ్చిపడి, "నాన్నా ! నాన్న ! బాగా అరిచావా ?" అంది.

అరుపులకు బెంబేలెత్తిపోయిన కిష్టయ్య "బాగా అరిచానా – అనడం కోసం అరిచావా ?" అన్నాడు గుండెలమీద చరుచుకుని.

పద్దాల్ని చూసి, "అవునూ ఈ అబ్బాయెవరూ ? బూచబ్బాయూ ?" అడిగింది పిచ్చితల్లి.

ఆ పిచ్చిదెన్ని గొడవలు లేవదీస్తుందో అన్న భయంతో "కాదమ్మా, పద్దాల్ని," అన్నాడు పద్దాలు బాధగా.

"ఆఁ ! పద్దాలూ ! నువ్వా?" అంటూ అతన్ని చేతిలో ఉన్న అట్లకాడతో కొట్టి మరీ పలకరించి ఆనందించిన పిచ్చితల్లి "నాన్నా, నాన్నా ! పద్దాల్ని ఇలాగే ఉండనివ్వు," అంది కిష్టయ్యతో. ఆ పిచ్చితల్లి గొడవకు తాళలేక "అలాగే ! అలాగే !" అన్నాడు కిష్టయ్య. పిచ్చితల్లి అంతటితో ఊరుకోలేదు. "అవునూ – నిన్ను రావులమ్మ కొట్టిందా?" అని అడగడంతో 'నా బండారం బయటపడిపోయింది దేవుడోయ్' అని మనసులోనే గొల్లుమని ఏడ్చాడు పద్దాలు.

మాగంటి రవీంద్రనాథ్ చౌదరి, కె. నరసింహంనాయుడు సమర్పణలో కె. మురారి, విజయబాపినీడు సంయుక్తంగా నిర్మించే జ్యోతి చిత్రవారి "జేగంటలు" చిత్రానికి శ్రీనివాసరావు దర్శకుడు. విజయబాపినీడు సమకూర్చిన కథకు ఆత్రేయ మాటలు రాశారు. వేటూరి, మహదేవన్, గోపాలరెడ్డి, జి. జి. కృష్ణారావు, కె. వి. రమణమూర్తి, వంశీ, జి. కౌసలేంద్ర, యోగానంద్ ప్రభృత సాంకేతిక బృందం.

కలియుగ దైవం

"శారద, శరత్‌బాబు నాయికా నాయకులు," అన్నారు రోసిరాజు. ఈయన లోగడ బి. విఠలాచార్య వద్ద పదిహేను చిత్రాలకు, తాతినేని రామారావు, ఎం. ఎస్. గోపీనాథ్‌ల వద్ద మరో అయిదు చిత్రాలకు సహకార దర్శకుడుగా పనిచేసి అనుభవం గడించారు. ఇప్పుడీయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో సి. కమలమ్మ, బి. జె. రెడ్డి, సి. కృష్ణమూర్తి నిర్మించే శ్రీ రాఘవేంద్ర ఆర్ట్ క్రియేషన్స్ "కలియుగ దైవం" చిత్రానికి సముద్రాల జూనియర్ సంభాషణలకర్త – వేటూరి గీతాలకు మహదేవన్ బాణీలు కూర్చారు. రంగా, కొండపనేని రామలింగేశ్వరరావు, వేణు ఇతర సాంకేతిక నిపుణులు. అమరనాథ్ నిర్వహణలో డాక్టర్ ఎం. రాధాకృష్ణయ్య సమర్పిస్తారీ చిత్రాన్ని.

కస్తూరి తిలకం

శ్రీధర్, నరసింహరాజు, సంగీత, అనుపమ, అత్తిలి లక్ష్మి, గరగ, చంద్రమౌళి, హనుమంతరావు, రమణారెడ్డి, సాంబశివరావు పాల్గొనే శాంతి ఆర్ట్ క్రియేషన్స్ "కస్తూరి తిలకం" చిత్రాన్ని భాస్కర రెడ్డి, అనంతరెడ్డి నిర్మిస్తున్నారు. ముత్తిరాజు సుబ్బారావు సంభాషణలు, చక్రవర్తి సంగీతం, రామారావు ఛాయతో ఆర్. అచ్చప్ప సమర్పించే ఈ చిత్రం షూటింగ్ ఏప్రిల్ 9 నుంచి విజయవాడ సమీపాన ఉయ్యూరు, పెద టిగిరాలలో ఒకే షెడ్యూల్‌లో పూర్తవుతుందని డైరెక్టర్ ముత్యాల సుబ్బయ్య తెలిపారు. ఈయన లోగడ "మూడు ముళ్ళ బంధం" చిత్రానికి ప్రతిభావంతంగా దర్శకత్వం నెఱపిన విషయం సర్వ విదితమే.

'జేగంటలు'లో అరుణ



కాల్షియంలోపించిన ఎముకలు బలహీనంగా ఉంటాయి.
సులభంగా దెబ్బ తింటాయి.

కాల్షియం-శాండోజ్
ఎముకల నిర్మాణాన్ని బలపరుస్తుంది

ఎముకలు కంటికి కనిపించవు. అయినా అవి మీ పిల్లల పెరుగు దలకు, వికాసానికి అతిముఖ్యమైనవి. కాల్షియం ఎముకలలోను, పళ్లలోను గల అతిముఖ్య పదార్థ భాగం. కాల్షియం లోపం వల్ల ఎముకలలో బలహీనత, పెళుసుతనం సంభవిస్తాయి. పళ్లు వదులై చిల్లులు పడిపోతాయి.

శక్తివంతమైన పళ్లకోసం, ఆరోగ్యవంతమైన ఎముకలకోసం మీ బిడ్డకి రోజుకు 3-4 వెనిల్లా వాసనగల కాల్షియం-శాండోజ్ బిళ్లలు ఇవ్వండి. ప్రతి బిళ్ల కాల్షియంతోపాటు C, D, B_{12}, విటమిన్లతో పటిష్టం చేయబడింది.


మీ బిడ్డడు ప్రతి రోజూ కాల్షియం కోల్పోతాడు. అది తిరిగి సమకూర్చాలి. లేకపోతే అతని పెరుగుదల దెబ్బతింటుంది. మామూలు భోజనం కావల్సినంత కాల్షియం ఇయ్యలేక పోవచ్చు.

ఈ రోజే అతనికి కాల్షియం-శాండోజ్ ఇవ్వడం మొదలు పెట్టండి-ఎక్కువ ఆలస్యం అయిన తర్వాత ఎంత కాల్షియం యిచ్చినా కాల్షియం లోపంవలన కలిగిన హానిని మరమ్మతు చేయటం సాధ్యం కాదు.

గుర్తుంచుకోండి. అన్ని కాల్షియం బిళ్లలు ఒకటేకావు.

కాల్షియం—శాండోజ్ మాత్రమే కావాలని అడగండి. మారుగా యిచ్చే ఏ యితర వాటితోను సరిపెట్టుకోకండి.

కాల్షియం-శాండోజ్ — స్విట్జర్లండులోని శాండోజ్ వారిచేత రూపొందించబడిన అత్యుత్తమమైన కాల్షియం.



గట్టిపళ్లు, పటిష్టమైన ఎముకల కోసం కాల్షియం-శాండోజ్®

SANDOZ

daCunha/S-25/TL



'అద్దాల మేడ'లో గీత

సినిమా

న్యాయం కావాలి


"యుగయుగాలుగా బానిసత్వపు వారసత్వానికి ప్రతీకగా నిలిచిన స్త్రీ చరిత్రలో ఇప్పటికీ మార్పు లేదు. ఆడది గడప దాటి అడుగు బయటపెడితే, ఆమెకు రక్షణ ఇవ్వలేని అనాగరిక అసమర్థపు సమాజం మధ్యలోనే ఉన్నాం మనం. అంటే — ఈనాడు మనం అంటున్న, వింటున్న సభ్యత, సంస్కృతి, నాగరికతలు స్త్రీ విషయంలో మిథ్యగానే మిగిలిపోయాయి. అటువంటి సమాజంలో అణు ప్రాయమైన ఓ అబల అన్యాయానికి బలి అయి వేసిన ఆఖరి కేక 'న్యాయం కావాలి'. ఆమె ఎదుర్కొనే కష్టాలు, ఢీకొన్న పర్వతాలు మా చిత్రం ఇతివృత్తం," అన్నారు నిర్మాత టి. క్రాంతికుమార్. ఈయన "శారద, జ్యోతి, ఆమెకథ, సర్దార్ పాపారాయుడు" లాంటి సంచలన చిత్రాలు అందించిన విషయం అందరికీ తెలిసినదే. ఇప్పుడీయన శ్రీ క్రాంతి చిత్ర పతాకంలో నిర్మించే "న్యాయం కావాలి" చిత్రానికి డి. కామేశ్వరి నవల "కొత్త మలుపు" ఆధారం. మార్చి 1 నుండి 20 వరకు ఒకే షెడ్యూల్‌లో చిత్రీకరణ ముగిసింది. ఏప్రిల్‌లో విడుదలవుతుంది. చిరంజీవి, శారద, రాధిక, జగ్గయ్య, అల్లు రామలింగయ్య, చాట్ల శ్రీరాములు, పి. జె. శర్మ, పుష్పలత ముఖ్య భూమికలు నిర్వహించారు. సత్యానంద్, చక్రవర్తి, వెంకట్, కృష్ణ, భాస్కరరాజు, శాస్త్రి, రమణారావు, భాస్కరరెడ్డి, జయకుమార్, ప్రమోద్‌కుమార్ ప్రభృత సాంకేతిక బృందంతో వి. కోదండ రామిరెడ్డి దర్శకుడు.

తిలక్ దర్శకత్వంలో ధర్మవడ్డీ

"ఆదిలాబాద్ జిల్లాలో మే 1 నుంచి 30 రోజులలో పూర్తవుతుంది," అన్నారు పి. వి. రమణయ్య. ఈయనా, ఎ. నాగేంద్రప్రసాద్ నిర్మించే రూపచిత్ర కళామందిర్ వారి చిత్రానికి సుప్రసిద్ధ రచయిత, హేతువాది కీ॥శే॥ గోపీచంద్ రచన "ధర్మవడ్డీ"ని ఎన్నుకున్నారు. లోగడ సంచల నాత్మక చిత్రాలు అందించిన కె.బి. తిలక్ స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించడం మరో విశేషం. జగ్గయ్య, నూతన్‌ప్రసాద్, శాయాచంద్, ప్రభ, కృష్ణవేణితోపాటు ఒక ప్రముఖ హీరో కూడా నటిస్తారు. చిత్ర సంభాషణలు రాజాశివానంద రాశారు. తొలి గీతం మార్చి 16న ధ్వనిముద్రిక చేయబడింది. శ్రీ.శ్రీ., రాజాశివానంద గీతాలకు పెండ్యాల సంగీతమిచ్చారు. దొమ్మేటి సుబ్రహ్మణ్యం ఛాయ, సి.హెచ్. వెంకటేశ్వర్లు కూర్పు నిర్వహిస్తారు.



'ప్రేమ మందిరం'లో అక్కినేని, చలం, నాగేష్



'న్యాయం కావాలి'లో రాధిక, చిరంజీవి

విచిత్రాలు

★ అమెరికా మాజీ అధ్యక్షుడు మిస్టర్ జిమ్మీ కార్టర్ తల్లి మనదేశంలో రెడ్‌క్రాస్‌లో నర్స్‌గా పని చేస్తున్నప్పుడు ఆమెతో నర్గీస్, సునీల్‌దత్‌లకు మైత్రి ఏర్పడింది. 1977లో మిస్టర్ కార్టర్ అధ్యక్ష పదవి నలంకరించే సందర్భంలో నర్గీస్, సునీల్ దంపతులిద్దరూ అమెరికాకు ఆహ్వానింపబడ్డారు. ఇటీవల నర్గీస్ పాత్తికడుపులో పుట్టకురుపు వ్యాధితో బాధపడు తూన్నప్పుడు అమెరికాలోని సుప్రసిద్ధ మెడికల్ ఇన్‌స్టిట్యూట్‌లో చికిత్స నిమిత్తం ఆమెకు ప్రవేశం లభించడానికి మిస్టర్ కార్టర్ కృషి చేశాడు. క్రమక్రమంగా నర్గీస్ కోలుకొని, మన దేశానికి క్షేమంగా తిరిగివచ్చింది. అమెరికాలో ఉన్నప్పుడు తన భార్యకు సత్వరంగా స్వస్థత చేకూరాలని సునీల్‌దత్ చేసే భగవత్ప్రార్థనలు చూసి అక్కడి శస్త్రవైద్య నిపుణుడు డాక్టర్ ఫల్టన్ "మీ ప్రార్థనలు ఫలించి ఆమెకు నయమైతే, మీ హిందూమతంమీద నాకు విశ్వాసం ఏర్పడుతుంది," అన్నాడట. ఇప్పుడా డాక్టర్‌కు ఒక శ్రీకృష్ణుని విగ్రహాన్ని పంపించ బోతున్నాడు సునీల్.

★ మహాత్మాగాంధీజీపై ఆరుకోట్ల వ్యయంతో సర్ రిచర్డ్ "ఆటెన్‌బరో రూపొందించే సంచలనాత్మక చిత్రంలో ఆ మహనీయుని అంతిమ యాత్ర చిత్రీకరించడానికి నానా యాతనలు పడవలసివచ్చింది. ఢిల్లీ రాజ్‌ఘాట్‌లో దుఃఖసాగరంలో మునిగి ఉన్న జనసందోహాన్ని చిత్రీకరించడానికి అంతకు ముందు రేడియో, టి.వి., దినపత్రికలు, కరపత్రాల ద్వారా ఆహ్వానించగా పదిహేనువేల మంది కన్నా ఎక్కువ మంది రాలేదు. ఆ వచ్చినవారు కూడా సూట్లు, జీన్స్‌తో అత్యాధునికంగా ముస్తాబు చేసుకొని, ఏదో షూటింగ్ చూడ్డానికి వచ్చినట్లు వచ్చేశారు. మూడు వేలమంది హోమ్‌గార్డ్స్, సైనికదళం నుంచి 1,200, నావికాదళం నుంచి 41, వైమానికదళం నుంచి 72మంది, ఢిల్లీ పోలీసులు, సరిహద్దు రక్షకభటులతో ఆ ఘట్టం చిత్రీకరించే ముందు ఆ ఉదయం నుంచి ఆ చుట్టుపక్కల ట్రాఫిక్ బంద్ చేయబడిందట.

★ హాసన్ బ్రదర్స్ "అమావాస్య చంద్రుడు" ఎడిటింగ్ కమలహాసన్ నేతృత్వంలో జరుగు తోంది. ఈ చిత్రంలో అతని అక్క నళిని కొడుకు గౌతమ్ పరిచయం కావింపబడు తున్నాడు.

★ సాధారణంగా నటీమణులు అక్కా చెల్లెళ్ళుగానో, తల్లీ కూతుళ్ళుగానో ద్విపాత్రాభి నయం చేయడం మామూలు. ఐతే, "కడల్ మీన్‌గళ్" తమిళ చిత్రంలో అంబిక, హీరో కమలహాసన్ ప్రేయసిగా, చెల్లెలుగా ద్విపాత్రలు ధరిస్తోంది. "ఇది నాకు కత్తిమీద సాము లాంటిది," అంటుంది అంబిక.


★ "దిసై మారియ పరవైగళ్" చిత్రంలో సుమలత తల్లిగా ఆమె తల్లి రూపామోహన్ నటించింది. కొత్తగా డింపుల్ క్రియేషన్స్ "ఆరాధన" అనే మరో తమిళ చిత్రంలోనూ వాళ్ళిద్దరూ అలాగే నటిస్తున్నారు. ఈ చిత్రంలో ఛాయాగ్రాహకుడు ఇందు అసిస్టెంట్‌గా సుమలత అక్క రోహిణి పనిచేస్తోంది.

★ "నందు" అనే తమిళ చిత్రంలో సురేష్ అనే కొత్త నటుడికి శరత్‌బాబు డబ్బింగ్ వాయిస్ ఇచ్చాడు. సురేష్‌ది ఉత్తర భారతీయుని పాత్ర. హిందీ స్పష్టంగా మాట్లాడాలి. శరత్‌కు హిందీ బాగా వచ్చు. అంచేత, అతన్ని డబ్బింగ్ చెప్పమని నిర్మాత కోరాడట.

బంగారు భూమి

"ఏప్రిల్ 5, ఉగాది రోజున పాట రికార్డింగ్‌తో ప్రారంభోత్సవం జరుగుతుంది," అన్నారు పి. చంద్రశేఖరరెడ్డి. ఈయిన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే మహేశ్వరీ మూవీస్ "బంగారు భూమి"లో కృష్ణ, శ్రీదేవి, సుధాకర్, కవిత, గీత, జమున, నూతన్‌ప్రసాద్, ప్రభాకరరెడ్డి, గుమ్మడి, రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య, గిరిబాబు, పద్మనాభం, రాజ్‌బాబు, జయమాలిని ముఖ్య తారాగణం. మోదుకూరి జాన్సన్ సంభాషణలకర్త. ఆత్రేయ గీతాలకు జె. వి. రాఘవులు బాణీలు కూర్చారు. పుష్పాల గోపీకృష్ణ ఛాయ, కొండపనేని రామలింగేశ్వరరావు శిల్పం, వి. జగదీశ్ కూర్పు, మన్నె రాధాకృష్ణ—సి. రాధారెడ్డి సహకార దర్శకత్వం ఇతర హంగులు. "మే నుంచి షూటింగ్ ఉంటుంది," అన్నారు నిర్మాత ఎస్.పి. వెంకన్నబాబు. ★

'మాయింటి ప్రేమాయణం'లో ఒక దృశ్యం






RADEUS/PE/L-2-81



హై పవర్ సర్ఫ్ అమిత తెల్లగా ఉతుకుతుంది...

అమిత తెల్లగా, కనువిందుగా.

మీ అమ్మాయి బట్టలు మురికి చేసుకోవడంలో ఘటికురాలా? ఆ మురికి వదలగొట్టడానికి మీకూ ఘనమైనదే కావాలి మరి. అదే హై పవర్ సర్ఫ్. హై పవర్ సర్ఫ్‌లో వుంది అతి శక్తివంతమైన ఫార్ములా. దానిలోని హెచ్చు డిటర్జంట్ శక్తి మురికినీ, జిడ్డు మరకల్నీ మటుమాయం చేస్తుంది. బాగా మాసిపోయిన దుస్తుల్ని కూడా తెల్లగా మిలమిల మెరిసేలా చేస్తుంది సర్ఫ్. సర్ఫ్, రంగు బట్టలకు కూడా మంచిది. వాటిని పరిశుభ్రంగా, కాంతివంతంగా ఉంచుతుంది. ఇంటిల్లిపాది బట్టలకూ ఉతుకులో అదనపు తెల్లదనం, కాంతీ ఇస్తుంది హై పవర్ సర్ఫ్. ఎక్కువ మంది తల్లులు మరే ఇతర వాషింగ్ పౌడర్‌కు బదులు సర్ఫ్‌నే వాడటంలో మరి ఆశ్చర్యం ఏముంది గనక?



ఎక్కువ మంది తల్లులు మరే ఇతర వాషింగ్ పౌడర్‌కు బదులు సర్ఫ్‌నే వాడతారు.

సి ని మా

జతగాడు జయం కోరే జవ్వని !

దేవుడి పటానికి లక్ష్మి (జయప్రద) హారతి ఇస్తూ, "స్వామీ! వారాల తరబడి చూరు పట్టుకుని వ్రేలాడుతున్న అతిథిదేవుడు త్వరగా మమ్మల్నొదిలి వెళ్ళిపోయేలా చెయ్యి, స్వామీ! ఇవ్వాల్టి ఇంటర్వ్యూలో ఆయనకు జయం కలిగి ఉద్యోగం దొరికేలా దీవించు, స్వామీ!" అని దణ్ణం పెట్టుకుని వెనుతిరిగిందో — లేదో గోపీ (కృష్ణ) కనిపించాడు.

"విన్నాను, లక్ష్మిగారూ! మీ ప్రార్థన విన్నాను," అన్నాడు గోపి.

"పూర్తిగా వినేశారా ?" అంది లక్ష్మి భయంగా.

"సంపూర్తిగా విన్నాను. విని, సంతృప్తి పడ్డాను ... పరాయివాణ్ని. దూరపు బంధువుని. నా మీద ఇంత అభిమానం చూపిస్తూ నాకు ఉద్యోగం దొరకాలని మీరు పూజలు చేస్తున్నారంటే—



శ్రీరస్తు శుభమస్తు'లో చిరంజీవి, నూతన్‌ప్రసాద్

హేట్స్ ఆఫ్ టు యు ... ఏమిటో — ఇంత మంచి మనసున్నమనుషుల్ని వదిలి వెళ్ళబుద్ధి కావడంలేదు, లక్ష్మిగారూ! ఓ వేళ ఉద్యోగం వచ్చినా—క్వార్టర్సు వద్దు, మా చుట్టాలింట్లోనే ఉంటానని చెప్పేస్తాను."

"అబ్బే — ఎందుకండీ? క్వార్టర్స్ విశాలంగా— అందంగా — బాగుంటాయి కదా ?"

గోపి నాలుగాకులు ఎక్కువే చదివాడు. అందుకే "ఏం బాగులెండి! నా బాగుకోరే మీ నించి నన్ను దూరం చేసే ఆ క్వార్టర్స్ ఎంత బాగున్నా — నాకొద్దు, లక్ష్మిగారూ! జీవితాంతం మీ ఆతిధ్యం స్వీకరిస్తూ, అభిమానాన్ని అందుకుంటూ — ఇక్కడే ఇలాగే ఉండిపోవాలనుంది ... వస్తానండి. ఇంటర్వ్యూలో శుభం కలగాలని ప్రార్థించండి," అని చిలిపిగా చూస్తూ, బయలుదేరాడు.

"తప్పకుండా శుభం జరగాలండి. మీకు పెద్ద క్వార్టర్స్ ఇచ్చే మంచి ఉద్యోగంలో మీరు త్వరలో చేరిపోవాలి," అంది లక్ష్మి.

షాట్ ఓ—కే అయ్యాక "గోపీ తన ఉద్యోగాన్ని మరొకరికి ఇప్పిస్తాడు," అంటూ తదుపరి సన్నివేశాన్ని తెలియజేశారు డైరెక్టర్ బోయిన సుబ్బారావు. కె. నాగభూషణం సమర్పణలో పి. వి. కృష్ణప్రసాద్ నిర్మించే చందమామ పిక్చర్స్ "జతగాడు" చిత్రంలో గుమ్మడి, నూతన్‌ప్రసాద్, నాగభూషణం, అనుపమ ఇతర పాత్రధారులు. బాలమురుగన్ కథకు జంధ్యాల సంభాషణలు సమకూర్చారు. వి. ఎస్. ఆర్. స్వామి, కుదరవల్లి నాగేశ్వరరావు, జి. జి. కృష్ణారావు, దయాసాగర్, అనిల్ కిశోర్, కాళిదాసు తెరవెనుక కృషి చేస్తున్నారు.

పెద్దపులి — చిన్నపులి

"ఏప్రిల్‌లో సాంగ్స్ రికార్డ్ చేస్తున్నాం. జూన్ మొదటి వారం నుంచి హైదరాబాద్ పరిసరాలలో పూర్తిగా ఔట్‌డోర్‌లో షూటింగ్ జరుగుతుంది," అన్నారు పోలవరపు బ్రహ్మానందరావు. ఈయన దర్శకత్వంలో అనంతపూర్ వాస్తవ్యులు పి. శ్రీరాములు నిర్మించే ఎస్. పి. ఆర్. ఆర్ట్ కంబైన్స్‌వారి పై చిత్రాన్ని కె. వి. రమణమూర్తి రచన, సత్యం సంగీతం, నాయని మహేశ్వరరావు కూర్పుతో ఎస్. రోషన్ సమర్పిస్తారు.

గువ్వల జంట

"కాస్త వెరైటీ కోసం విలన్ పాత్ర ధరించాలని ఉంది — అని రంగనాథ్ నాతో అన్నారు. నేను కూడా ఒకప్పుడు విలన్ పాత్రలు ధరించినవాడ్నే కదా ? ఇప్పుడు రంగనాథ్ మా చిత్రంలో ఒక విశిష్టమైన విలన్ పాత్రను పోషిస్తున్నారు," అన్నారు కృష్ణంరాజు. ఈయన నాయకుడుగా నటిస్తూ సమర్పించే రాధాకృష్ణ మూవీస్ ద్వితీయ చిత్రం "గువ్వల జంట"లో జయసుధ, ప్రభాకర రెడ్డి, సారథి, సీతాలత, పుష్పలత, జయమాలిని తక్కిన తారాగణం. "ఫిబ్రవరి 3 నుంచి 20 వరకు ఊటీ ప్రాంతాల్లో, మార్చి 1 నుంచి 12 వరకు మద్రాసులోనూ షూటింగ్స్ జరిపాం," అన్నారు డైరెక్టర్ కె. వాసు. ఆత్రేయ, జె. వి. రాఘవులు, పి. సుందరం, జి. జి. కృష్ణారావు, భాస్కరరాజు, సత్యం, సూర్యనారాయణ సాంకేతిక సహకారంతో యు. సూర్యనారాయణరాజు ఆధ్వర్యంలో జె. సత్యనారాయణరాజు నిర్మాత.

నేను — మా ఆవిడ

"హాస్య రసమయ చిత్రం." అన్నారు యు. ఎస్. ఆర్. మోహనరావు. ఈయన దాసరి స్క్రీన్‌ప్లే — పర్యవేక్షణలో నిర్మించే రాజలక్ష్మి కంబైన్స్‌వారి పై చిత్రానికి రేలంగి నరసింహారావు దర్శకుడు. మార్చి 12న షూటింగ్ మొదలైంది. చంద్రమోహన్, గిరిబాబు, ప్రభ, కె. విజయ, నిర్మల ముఖ్య తారాగణం. పి. పార్థసారథిరెడ్డి కథకు కాశీ విశ్వనాథ్ మాటలు రాశారు. సత్యం, బి. కోటేశ్వరరావు, డి. రాజగోపాల్, భాస్కరరాజు, ఎస్. హరిబాబు, రాజు ప్రభృత సాంకేతికవర్గం.

పక్కింటి అమ్మాయి

"ఏప్రిల్, మే, జూన్ నెలల్లో జరిగే షెడ్యూల్స్‌తో షూటింగ్ ముగుస్తుంది," అన్నారు నిర్మాత ఎ. సారథి. "గోపాలరావుగారి అమ్మాయి" అనంతరం కె. వాసు దర్శకత్వంలో కె.సి. శేఖర్‌బాబు సమర్పించే నాగార్జున ప్రొడక్షన్స్ ద్వితీయ హాస్య రస ప్రధాన చిత్రం "పక్కింటి అమ్మాయి" షూటింగ్ మార్చి 12న మొదలైంది. జయసుధ, చంద్రమోహన్, సారధి, చక్రవర్తి ప్రభృత నటవర్గం. సత్యానంద్, చక్రవర్తి, ఎస్. గోపాలరెడ్డి, బి. ఎస్. కృష్ణ, నాయుని మహేశ్వరరావు, శరత్, అంజిరెడ్డి, వుయ్యూరురామకృష్ణ, శేషగిరిరావు సాంకేతికవర్గం.

రుద్రతాండవం

"మద్రాసు పరిసర ప్రాంతాలలో ఒకే షెడ్యూల్‌లో పూర్తిచేస్తాం," అన్నారు విజయబాపినీడు. ఈయన నేతృత్వంలో మాగంటి రవీంద్రనాథ్‌చౌదరి నిర్మించే శ్యాంప్రసాద్ ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారి పై చిత్రానికి ఇటీవల భరణి రికార్డింగ్ థియేటర్‌లో పాటలు ధ్వని ముద్రిత మయ్యాయి. శరత్‌బాబు, సునీత, అల్లు రామలింగయ్య, సూర్యకాంతం, జయమాలిని, ఒక విశిష్టమైన పాత్రలో మురళీమోహన్ కనిపిస్తారు. వేటూరి రచన, శ్యాం సంగీతం, ఎస్. గోపాలరెడ్డి ఛాయ, సూరపనేని కళాధర్ శిల్పం, కోటేశ్వరరావు — సాయికృష్ణ సహకారంతో జి. రామమోహనరావు దర్శకుడు. ★



వివా
పగలూ రాత్రీ
చేవనిచ్చే పానీయం

గతి శీలమైన నేటి ప్రపంచంలోని వత్తిడికి తట్టుకోవాలంటే,
చేవనిచ్చే వివా మీ కెంతో అవసరం.

వివా రోజంతటికీ కావలసిన చేవను పెంపొందిస్తుంది!

వివాలోని అమూల్యమైన మాల్టీకరణ మూలంగా, దీనిలో ఎక్కువ శక్తినిచ్చే 'మాల్ట్', 'డిమ్మా'ను పెంపొందించే ప్రోటీన్లూ ఉన్నాయి. ఇవి పనికీ, ఆటకీ కావలసిన శరీర శక్తిని పెంపొందిస్తాయి.


వివా, ఖర్చయిన మీ శక్తిని భర్తీ చేస్తుంది రాత్రి పూట!

పడుకోబోయే ముందు, వేడి వివా ఒక కప్పు తీసుకుంటే. అది మీకు సరియైన పద్ధతిలో నిద్ర పట్టేలా చేస్తుంది. మీరు ప్రొద్దున్న తేలికగా, హాయిగా పుంజుకుని, నిద్ర లేచే దాకా పోషక శక్తిని సమకూరుస్తూనే ఉంటుంది!

వివా లేకుండా జీవితంలో యింత ఆనందం ఎక్కడుంటుంది గనక!

వివా ఎక్కువ విలువ నిస్తుంది!

ఒక్క బాటిల్ వివాని ఆరోగ్యాన్నిచ్చే మరే యితర పానీయంతోనైనా పోల్చి చూస్తే. యిది మరి ఎక్కువ కప్పుల పానీయాన్ని యిస్తుంది.



గొప్ప రుచి!

JIL జగత్‌జిత్ ఇన్‌డస్ట్రీస్ లిమిటెడ్

ASP-JIL-3-70 TEL-R

ప్రవాహంలో గడ్డిపోచ

తెలికెరి ఆ. అబ్దుల్ ఖాదర్



ఎందుకని అడక్కండి! ఎందుకూ కాకపోయినా నాకదో అలవాటై మాత్రం కూచొంది — వాట్టారుతున్న సూర్యకాంతిలో పల్లెవిగాలికలా ఒద్దిగ్గా కదిలే 'రావి — వేప' చెట్లను చూడ్డం!

ఒకనాడు — అలా చూస్తున్నప్పుడు — ఎవరో పసుపు బట్టల్లో కొత్త దంపతులు కాబోలు, ఎంతో భక్తితో ప్రదక్షిణ చేస్తున్నారు.

అప్పుడు — అక్కడ — హఠాత్తుగ ప్రత్యక్షమైందా అమ్మాయి! ఏం చెప్పేది?

ఏమీ చెప్పక్కర్లేదు. ఇటూ అటూ లయవేసే ముచ్చటైన జడకుచ్చుల్లో ముద్దొచ్చే 'బాతిక్' బొమ్మలా ఉన్న ఆ పిల్ల, ఇట్టే కనిపించి అట్టే మాయమైంది!

అలా ... ఓ అనిర్వచనీయ క్షణంలో 'కమల' నా మనసులో కొచ్చింది!

... ...

ఇప్పుడు లేదు. లేకపోతేనేం? మా చిన్నన్న గంగాధరం చెప్పింది ఇప్పటికీ బతికే ఉంది. 'అగ్నిలో కాల్చికొడితే అపరంజి ఆభరణమౌతుం'దిట! ఎంత మాట! ఇదిగో — మళ్ళెన్నైనా చెప్పు. కవైనా అంతే. కళాకారుడైనా అంతే. అసలు కదిలితేనే ఏ కళైనా! ... ఏవిటో. కమల్ని చూచినప్పట్నుంచీ నాకు ఝమ్మని కవిత్వం పుట్టుకొస్తోంది! క్షమించాలి... ఇంతకూ కమలెవరో చెప్పనేలేదుకదూ?

ఏవుందీ? ఓ బ్రహ్మచారి గదిలో పొట్టకూటి కని పాచిపని జేసే ఫక్తు పదారేళ్ల పడుచుపిల్ల. హన్నా! ఆ సన్యాసిరాజు ఎవరంనేరు? నేనే! 'ఆరండ్‌బి'లో అప్పర్ డివిజన్ గుమస్తాగాణ్ణి!... అద్సరే. మా గురుడు — అదే మా పై ఆఫీసరుకి మనసైనపుడు ఏమంటాడో చెప్పనేలేదు కదూ! 'యూ, యూ బీ—టు. కాగితబ్బొత్తాలమీద పైత్యం పా బోసుకోక ఈ దిక్కుమాల్న ఉజ్జోగాని కెందు కొచ్చావయ్యా నా ప్రాణం తోడేయ్యటానికి.'

అలా ముద్దు చేస్తున్న సదరు ఆఫీసరు ప్రాణం నిక్కైయుంటే బహుశా అంతపనీ చేసి ఉండే వాణ్ణేమో! అంచాత ఆయన మాటల్ని అట్టే పట్టించుకోకండి.

అన్నట్టు — కమల్ని గురించి... చెప్పాల్సిం దేముందని నాకొక్కోమారు అనిపిస్తూంటూంది. ఐనా చెబుతాను!... కమల ఒకానొక జూనియర్ కాలేజీలో సీనియర్ ఇంటర్ చదూకొంటోంది. అంతవరకు ఎలాగో కుంటినడక నడిచిన కమల చదువు — పరీక్షకు కట్టే ఫీజు దగ్గరకొచ్చి తక్కున ఆగింది. నిజంగ ఆగిపోయిందనుకొనేరు! నిజానికి అక్కణ్నుంచే ఆ పిల్ల జీవితం ఎంతో వేగంగ, వేగాతి వేగంగ పరిగెట్టటం మొదలెట్టింది.

ఇక్కడ — చిన్న సంగతొకటి చెప్పాలి.

మా డాబామీంచి ఊరవతల తాటితోపుకూడ కనిపిస్తుంది. సంజ నారంజరంగు నీళ్లలో ఆ తాటితోపు ఇంచక్కా తల పులుముకొంటు న్నప్పుడు — హఠాత్తుగ కమల తన జాలి కథను ప్రారంభించింది... అదీ సంగతి.

కథ — విన్నాను. ఏముందీ? మామూలే.

తల్లిదండ్రులా?... లేరు.

ఎలా పెరిగి పెద్దదయిందో... తెలీదు.

ఎలా చదూకొస్తోందో ... తెలేదు. అంతేనా?

వెనకా ముందూ డబ్బూ దస్కం లేనివాళ్ళు బతకూడదంది. బ్రతికినా మనసున్న మనిషిగా మసలకూడదంది. అందంగా ఉండటం పాపమంది. అందంగ పుట్టటం శాపమంది.

అన్నీ ఒప్పుకొన్నాను.

తనిప్పుడు 'ఒక్తి' మనిషి కాదంది. అదీ ఒప్పు... అదిరిపడ్డాను

ఐదు నిమిషాల వరకు నా నోట్లో మాట పెగల్లేదు. కళ్ళెత్తి చూడబోతే కురిసే మేఘంలా ఉంది కమల. ఏం చేయను?...

ఆ పెదవి విరుపు చెప్పింది.

చెంపల ఎరుపు చెప్పింది.

కన్నీటి మెరుపు చెప్పింది.

కమల నులివెచ్చని మంచుబొట్టని ...

కానీ, ఈ మానవ సమాజం ఉందే, ఇది చాల విచిత్రమైంది! అంతేకాదు. ఎంత మంచిదో అంత చెడ్డది. ఎంత చెడ్డదో అంత మంచిదీను!

నిప్పటని కదిలిస్తున్న కమల కన్నీటిబొట్లు నా ఆలోచనలమీద పడి పేలిపోతున్నాయి —

"నాకు తెలీదు. ఇప్పటికీ. మూణ్ణెళ్ల క్రితం... చీకట్లో ... ఇంటికి దారంట నడుస్తుంటే ఏదో కళ్లు తిరిగినట్టు గుర్తు. పస్తుల్లోకి కాళ్లు చాచిన నేను, నృప్రహతప్పి ఎక్కడ పడ్డానో, ఎవరు, ఎప్పుడు, ఎలా, ఎక్కడికి చేర్చారో ...

నా గుండె గాజు గ్లాసులా పగిలిపోయింది. నిన్నటివరకు నిప్పులా ఉన్న నన్ను చూచి, ఇవాళ 'ప్రసూతి కేంద్రం' ఫక్కున నవ్వింది ... అందుకే నేనో నిర్ణయానికొచ్చాను ... "

మళ్లీ అదిరిపడ్డాను.

ఐనా ఇలాంటప్పుడు కడుపుతో ఉన్న పెళ్లికాని ఆడపిల్ల ఇంకే నిర్ణయానికొస్తుంది? ...

" ... జీవితం నుంచి పారిపోవటం ఇష్టం లేక ఇప్పటిదాకా మొండిగా బ్రతికాను. చచ్చి సాధించేదేవిటా అని అనుకొన్నానుగానీ ... ఇప్పుడిక దానికంటే గత్యంతరం కనిపించటంలేదు ... "

"క ... మ ... లా? ... "

"నాకు తెలుసు. నా కోసం నిజంగ రెండు కన్నీటిబొట్లు విడిచేది మీ రొక్కరేనని. అందుకే... అందుకే ఈ గుండె గూడు పట్టులో మీకో ప్రత్యేక స్థానం ఇచ్చాను ... ఐనా దురదృష్టవంతురాల్ని. వెళ్లిపోవడానికే నిశ్చయించుకొన్నాను ... "

* * *

ఆ తర్వాత సరిగ్గా వారం రోజులకు—దూరంగ ట్రాన్స్‌ఫర్ అయింది నాకు — కాదు నేనే చేయించు కొన్నాను. నిజానికి స్థలం మార్పేగానీ పరిస్థితిలో ఏమీ మార్పులేదు. పాపం, కమల ... దగావడ్డ కమల్ని తలచుకొంటే ఇప్పటికీ నాకు జాలేస్తుంది. అంత మాత్రంచేత ఆమెను గురించిన ఆలోచనల్లో జీవితాంతం నన్ను అంటిపెట్టుకొనే ఉండాలా?

ఏమో —

గుచ్చుకొనే ఆ చూపు, గుండె లోయల్లో ప్రతిధ్వనించే ఆ నవ్వూ, ఆశ్చర్యపరిచే ఆ వ్యక్తిత్వము ... కమల్ని ఇంకెక్కడ మర్చిపోతాను?

ఐతే — ఒకటి మాత్రం నిజం.

ఆదర్శం వంటి లొల్లి కబుర్లు నాకు తెలీవు. అడ్వాన్స్‌డ్ కల్చరా? అసలే తెలీదు. సంస్కరణా చట్టుబండలమాట దేవుడెరుగు.

కానీ, నేను కమల్ని గురించి ఆలోచిస్తున్న మనసున్న అతి మామూలు మనిషినని ఖచ్చితంగ చెప్పగల్ను. అంతే. అంతకుమించి ఇంకేమీ లేదు.

అదృష్టం కొద్దీ ఈ కొత్తవూళ్లో కూడా నాకు డాబా ఇల్లే దొరికింది. డాబా ఇల్లే దొరకటంలో విశేషమేమీ లేదుగానీ, డాబామీదికొస్తే ఇక్కడ కూడా ఒకదాన్నొకటి ఒరుసుకొనే రావి—వేప చెట్లు కనిపించటమే విచిత్రం! ...

వేకువ వెళ్లిపోయిందేమో. పెరట్లో కాకులు అరుస్తున్నాయ్. అంతకంటే శ్రావ్యంగ కొళాయి దగ్గర సుప్రభాతం వినిపిస్తోంది. బద్దకంగ నిద్రలేచి కిటికీ తెరిచాను. అంతే —

రావి—వేప చెట్ల కొమ్మల్లోంచి అప్పుడప్పుడే విచ్చుకొంటున్న సూర్యకాంతిలో తలవెంట్రుకలు ఆరబెట్టుకొంటున్న, నా భార్య కమల మెళ్లో తళుక్కున మెరిసిన బొట్టుగొలుసు — మనసుకు అంటని మాలిన్యాన్ని, మానవత్వాన్ని గూర్చి మౌనంగ ఉపదేశిస్తోంది! ... ★

ఇప్పుడు రుచికరమైన కస్టర్డ్ క్రీమ్ బిస్కట్‌లోని శ్రేష్ఠమైన కోట్టయం ఏలక్కాయ మాధుర్యాన్ని ఆనందించండి



ట్రూ బిస్కట్లు తయారుచేసేవారు
అందిస్తున్న అద్భుతమైన విందు ...
గోధుమరంగు-నలుపుగల
శ్రేష్ఠమైన కోట్టయం ఏలక్కాయలలోని
సువాసారమువేరి దళసరిగా,
పోషకశక్తితోవున్న కస్టర్డ్ క్రీమ్.
కరకరలాడే రెండు బిస్కట్ల మధ్య
అందచేయబడుతుంది.
అదే ట్రూ ఏలక్కాయ కస్టర్డ్ క్రీమ్.
ప్రకృతిలోని అత్యుత్తమమైన
దానితో అద్భుతంగా తయారుచేయ
బడింది.
ప్రత్యేకమైన సెల్లోఫేన్
ప్యాక్‌లో ఏలక్కాయల పూర్తి
సువాసనతో మీ కోసం తాజాగా
భద్రపరచబడింది.

MONDE SELECTION BRUXELLES SELECTION DE LA QUALITE




TRUE
ఏలక్కాయ
కస్టర్డ్ క్రీమ్

మీరు మటుకే చెప్పగల ప్రత్యేక రుచి

AUROFOOD
ఆరోఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్
భారతదేశపు అత్యాధునిక పిండిమర మరియు
బిస్కెట్ తయారుచేసే సముదాయం

HTM-AFL-2360

శుభ్రమైన తాజా శ్వాస... ఆరోగ్యంవిందే గట్టి పళ్ళు



కోల్గేట్
డెంటల్ క్రీమ్ ఫలితం

ప్రతిసారి భోజనం చేసిన తర్వాత కోల్గేట్‌తో మీ పళ్ళను తోముకుండి. కోల్గేట్ ప్రపంచమంతటా దంతవైద్యులు సిఫారసు చేసే తీరులో మీకు రక్షణ సమకూరుస్తుంది.

మీ పళ్ళలో మిగిలిపోయే ఆహారపు అణువులలో బాక్టీరియా పెరుగుతుంది. అవి ముందు నోటి దుర్వాసన అపైన బాధాకరమైన దంతక్షయాన్ని కలిగిస్తాయి.

అందుకే మరి ఎప్పుడూ భోజనంకాగానే కోల్గేట్‌తో తోముకోవడం సరైన మార్గం. అది మీ శ్వాసను తాజాగా రూపొందించేందుకు, పళ్ళను తెల్లగా మెరిసేలా చేసేందుకు దంతక్షయాన్ని ఎదిరించేందుకు అమోఘమైనదని రుజువయింది.

కోల్గేట్ యొక్క నమ్మకమైన సూత్రీకరణ ఎలా పని చేస్తుందంటే:


మీ పళ్ళలో ఇరుక్కుపోయిన ఆహారపు అణువులలో దుర్వాసన, దంతక్షయాన్ని కలిగించే బాక్టీరియా పెరుగుతుంది.

కోల్గేట్ యొక్క సాటిలేని చర్యగల నురుగు బాగా లోతుకుచేరి హానికరమైన ఆహారపు అణువులను, బాక్టీరియాను తొలగిస్తుంది.

ఫలితం: ఆకర్షణీయమైన తెల్లని పళ్ళు, శ్వాస తాజాగా ఉందన్న నమ్మకం, దంతక్షయంనుండి రక్షణ.

కోల్గేట్‌లోని తాజా పిప్పరమెంట్ లాంటి రుచి మీ మనసుకు నచ్చుతుంది.

నోటి దుర్వాసనను ఆపండి...
కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో
దంతక్షయాన్ని ఎదుర్కోండి!




సంపూర్ణమైన దంతరక్షణ కోసం
కోల్గేట్ ప్రైగార్డ్ టూత్‌బ్రష్‌లనే వాడండి.
మూడింతలు మేలైనవి

1 పళ్ళ ఎనామెల్‌కి రక్షణ
2 పళ్ళ పొరవారినుండి రక్షణ
3 చిగుళ్ళకు రక్షణ

DC.G.74 TL

(గత సంచిక తరువాయి)


ఇటు కృష్ణార్జునులు పాంచజన్య దేవదత్తంబులను పూరించుట మొదలుపెట్టిరి.
వెంటనే భీమసేనుడు తన పౌండ్రకమును శంఖమును భయోత్పాతము కలిగించేలా పూరించసాగెను నకుల సహదేవులు తమ సుఘోష మణిపుష్పకంబులను శంఖములను పూరింపుచుండగ.....
ధర్మరాజు తన అనంత విజయంబును తక్కిన వారు తమ తమ శంఖంబులు పూరించుటతో రణభేరీలు కూడ భయంకరముగ మ్రోగినవి
అంత శరసంధాన సమయము ఆసన్నమైనది ముందు ఎవరిపై అస్త్రం విడవాలో అర్జునునకు అంతు పట్టలేదు. అప్పుడు శ్రీకృష్ణుడు రథాన్ని ఉభయ సైన్యముల నడుమకు తెచ్చి
అర్జునా! వైరివీరుల వివరంగా జూచి విజృంభించు.....
ఎవరిపై తొలి అస్త్రం విడచేది? మొదటి వరుసలో... మమ్ముల పెంచి పెద్ద చేసిన పితామహులు... గురుదేవులు.... అబ్బ! అందరూ పూజనీయులైన పెద్దలు... అటు సోదరుడు సుయోధనుడు.. ..సోదరుడు దుశ్శాసనుడు... ఏమో? అందరూ బంధుజనులే!.
బావా! దుర్మదాంధుడైన దుర్యోధనుడు కారణంగా ఎంతటి అనర్థము వాటిల్లినదో చూచావా?
[ఇంకా ఉంది]

ఉపకారమా? అపకారమా?

పాలడుగు వెంకటేశ్వరరావు



ఒక పేరు పొందిన కంపెనీకి సంబంధించిన ఆ వూళ్ళోని ఆ ఆఫీసు బయట చెట్టు క్రింద కోలాహలంగా వుంది.

ఇంటర్వ్యూకి వచ్చిన అభ్యర్థులు రకరకాల అవస్థల్లో వున్నారు అటూ ఇటూ అనవసరంగానే తిరుగుతూ దిగాలూ, భయం, ఆదుర్దా, టెన్షన్‌లలో మునిగి వున్నారు గుమ్మం దగ్గర ప్యూను పిలవగానే ఒక్కొక్కళ్ళే లోపలికి వెళ్తూ వున్నారు. చెమటలు పట్టిన మొహాలతో బయట పడ్తూ వున్నారు. ఆ ప్రక్కనే వున్న క్యాంటీనుకి బాగా గిరాకీ తగిలింది.

'ఏరా ? ఎలా చేశావు ?'

'నా బొందలా చేసాను ?'

'ఆ మాత్రం దానికి ఆ బొందని ఇందాకా లెక్కని రావటందేనికి ?'

'కర్మ'

'ఇంతకీ ఏమిటడిగాడూ ?'

'అన్నీ అయోమయం ప్రశ్నలే ఇంకా జ్ఞాపక ముండి చస్తయ్యా?'

'నువు ఏం చెప్పావూ ?'

'ఏదో చెప్పాను'

'నా మొహంలా వుంది.'

'నీ మొహానికేం ?'

'వున్నవి చాలక, నీ సర్టిఫికెట్లొకటా?'

'సర్లే. గుడ్‌లక్. ధైర్యంగా వుండు. సాహసే లక్ష్మి.'

'థాంక్యూ.'

'ప్రాణం కడ గట్టుతూ వుంది. టీ గొట్టి వస్తాను లిస్టు గడతారట చూసే దాకా ప్రాణం నిలవదు గదా.'

'అలాగే.'

* * *

సుబ్బారావు ఎదుర గుండా కూర్చొని వున్న బట్టతలాయనకి నమస్కారం చేసి, కవరు అందించాడు. ఆయన సౌజ్ఞ చేయగా ఎదురు గుండా వున్న కుర్చీలో కూర్చున్నాడు.

'ఒరేయ్ సూరిగా !

నేనురా. రామిగాణ్ని. జ్ఞాపకం వచ్చానా? మనిద్దరం మూర్ఖలు ఫైనల్‌లో క్లాసుమేట్సు మేగాక ప్రాణ మిత్రులమి. బాగా వున్న వాణ్ని గనక మా బాబు పెంచిన వ్యాపారాన్ని వశం చేసుకుని అలాగ లాగ లాక్కొస్తూ దర్జాగా వున్న వూళ్ళోనే కాలక్షేపం చేస్తున్న వాణ్ని. సెంటర్లో వున్న రామారావు అండ్ సన్స్ అని వున్న పెద్ద బట్టలషాపు వాదే. రెండు మేడల్లో ఒకటి బ్యాంకుకి అద్దెకివ్వగా నెలకి రెండు వేలు వస్తాయి. నేను బాగా వున్నాను. ఎప్పుడైనా ఇటు వస్తే తప్పకుండారా. అలా అలా పరీక్షలు ప్యాసవుతూ పాకుతూ పైపైకి వెళ్ళిన నువ్వు ఆఫీసరుగా ఫలానా పెద్ద కంపెనీలో ఫలానా వూళ్ళో ఏడుస్తూ వున్నా

వని పేపర్లో చదివి ఎంతో సంతోషించాను చాలా బాగానే జీవిస్తున్నానని అనుకుని ఆనందించాను కూడా. నీకేంరా? జీనియస్సువి ఎంత లోతుగా పాతి పెట్టినా ఇట్టే పైకి వచ్చేస్తావు

పోతే - ఈ వుత్తరం తెచ్చిన సుబ్బారావు, బుద్ధిమంతుడు. తెలివిగలవాడు. అతని తండ్రి షాహుకారు పున్నిగాడు. వాడు ఈ వూళ్ళోనే బోల్డు డబ్బు తెచ్చిపెట్టి వ్యాపారాల్లో బాగానే ఏడుస్తున్నాడ్లే. నీకు జ్ఞాపకం వుండే వుంటుంది. పున్నిగాడూ మన ఫ్రెండే. అయితే ఈ బాబూ కొడుకుల మధ్య గొడవ వొచ్చి ,సుబ్బారావనే ఈ కుర్రాడు బి.ఏ. పట్టా పుచ్చుకుని, ఇల్లు విడిచి,వుద్యోగాన్వేషణలో పడ్డాడు. తన కాళ్ళ మీద తాను నిలబడి, ఆత్మగౌరవాన్ని నిల్పుకోవాలని కుర్రాడి తాపత్రయం అందువలననునిద్దరమూ ఫ్రెండ్సు మని ఎవరో చెప్పగా విని వుత్తరం రాసిమ్మని అతను నన్ను బతిమాలుకోగా, నేను వుత్తరం రాసి ఇస్తున్నాను నీ ఇష్టం వస్తేనన్ని ప్రశ్నలు వేసుకో కాని వుద్యోగం మాత్రం ఇవ్వాలి ఇది నా ప్రిస్టేజీతో ముడిపడి వుంది ఆ పున్నిగాడికీ నాకూనూ ఇప్పుడు గొడవలు వచ్చి, పడి చావటం లేదులే. ఇద్దరమూ ఘోరంగా దెబ్బలాడుకుంటూ వున్నాము. నేను ఈ సుబ్బారావుకి వుద్యోగం ఇప్పించితే, ఆ పున్నిగాడి తల గొట్టినట్లవుతుంది వాడి గర్వం అణిగి పోతుంది అందువలన నేను అడిగింది చేసి పెట్టి నాకు ఆనందం కలగజేస్తావని గట్టిగా నమ్ముతూ ఇక వుంటా వీలయితే ప్రి.. ఇడసుకి వుత్తరం వ్రాయి– నీ రామారావు'

అతనందించిన ఆ వుత్తరం చదువుకుని నవ్వుకున్నాడు సూర్యనారాయణ అన్న బట్టతల ఆఫీసరు గారు. అతని మెదడులో బాల్యస్మృతులు వెలరేగి తియ్యని అనుభూతిని అందించాయి. ఆ వుత్తరాన్ని జేబులో పెట్టుకుని, ఫైలు అందుకుని, పెన్ హోల్డర్‌లోని అందమయిన పార్కర్ పెన్నుని అందుకున్నాడు కాగితం మీద రాయబోగా అది రాయలేదు దాన్ని హోల్డర్‌లో పెట్టి ఇంకో పెన్ను అందుకున్నాడు. మొదటి దాని రంగు గ్రీన్. రెండవ దాని రంగు రెడ్. సుబ్బారావుని సౌమ్యంగా ప్రశ్నలు అడుగుతూ, నోట్ చేసుకున్నాడు సూర్యనారాయణ గారు.

అన్ని ప్రశ్నలకూ సమాధానాలు ధీమాగా చెప్పాడు సుబ్బారావు.

'ఇక వెళ్ళిరా బాబూ' అని సూర్యనారాయణ గారు అనగా – నమస్కారం చేసి సుబ్బారావు బయట పడ్డాడు. గంట కొట్టి అటెండరుని పిల్చారు సూర్యనారాయణ గారు.

'ఆ గ్రీన్ పెన్ శుభ్రం చేసి ఇంకుపొయ్యి. రాయడం లేదు.' అని కాగితాల్లో మునిగి పోయారు. రెండు నిముషాలయినా వాడు అక్కడే నిలబడి వున్నాడు. తలెత్తి చూసి 'ఏమిటయ్యా ?' అన్నారాయన.

'పెన్నా బాబూ ?'

'అవును శుభ్రం చేసి ఇంకు పొయ్యి.'

'పెన్ను ఏది బాబూ ?'

అప్పుడు ఆయన దృష్టి పెన్ను స్టాండు మీద పడి, ఆయన మొహం వివర్ణమయింది.

'సర్లే. తర్వాత కుర్రాడ్ని పంపించు.' అన్నారు తలవంచుకుని.

ఇంటర్వ్యూలయ్యే సరికి సాయంత్రం అయింది అందునరా బోర్డు కట్టారు అందులో సుబ్బారావు పేరు లేదు. మొహం వివర్ణమవగా సూర్యనారాయణ గారి దగ్గర కొచ్చి నిలబడ్డాడు.

'ఏమిటి బాబూ ?'

'నా పేరు లేదు '

సూర్యనారాయణ గారు నవ్వారు

'నన్ను క్షమించండి.'

'ఎందుకయ్యా ?'

'పొద్దున్న మీ టేబులు మీది పెన్ను దొంగతనం చేశాను ఆ బుద్ధి నాకు మా తల్లిదండ్రుల నుంచి వచ్చింది. ఈ పెన్నుని ఇక్కడ పెడుతున్నాను నన్ను క్షమించి నాకు వుద్యోగం ఇవ్వండి '

'నువ్వు వెంటనే గుడివాడ వెళ్ళిపోతావా ? రామారావుని కలుస్తావా ?'

సుబ్బారావు తల పైకి క్రిందికీ వూపాడు.

'రామారావుకి వుత్తరం రాసిస్తాను. అది తీసుకుని వెళ్ళి అతనికివ్వు చాలా కాన్ఫిడెన్షియల్ సుమా '

'అలాగేనండి. మరి నా సంగతి'

'చెప్తానుగా, కంగారు పడవద్దు.'

సుబ్బారావు వచ్చేసాడు.

* * *

వారం రోజుల తర్వాత సూర్యనారాయణకి ఒక వుత్తరం వచ్చింది.

''ఏమయ్యా! సూర్నాణా! భలేవాడివయ్యా. ఆ రోజుల్లో నువ్వూ ఆ రామిగాడూ కలిసి నన్ను తెగ ఏడిపించేవాళ్ళు. ఇప్పటికీ వదిలి పెట్టకుండా - నువ్వు ఆ రామిగాడితో కలిసి మా సుబ్బిగాడ్ని ఆటలు పట్టిస్తున్నావా ? ఆ రామిగాడికి మంచి శాస్తే జరిగిందిలే. ఇప్పుడు తలెత్తుకు తిరగలేకుండా వున్నాడు. నా నుంచి నా కొడుకుని విడదీసి నాకు పోటీగా నిలబెట్టటానికే గాక మా సుబ్బిగాడికి తన కూతురుగున్న బంభాక్షి నిచ్చి పెళ్ళిచేసి నా ఆస్తంతా లాగేసుకోవాలని ప్రయత్నించాడు ఆ రామిగాడు. అవటానికి బట్టతలే అయింది గాని రామిగాడి బుర్రలో ఎన్ని దుర్మార్గపు టాలోచనలో!

మా సుబ్బారావు గాడికి తెలివి తేటలున్నయ్యి గాని బుద్ధి మంచిది గాదూ అన్నీ దొంగ లక్షణాలూ అని నువ్వు రాసిన విషయాన్ని నేను వప్పుకుంటున్నానయ్యా ఆ బుద్ధులు మాన్పించి, వాడ్ని దారికి తేవటానికి కట్టుదిట్టాలు చేసినందుకే వాడు నాకు ఎదురు తిరిగి ఆ రామిగాడ్నాశ్రయించి ఇల్లు వదలి పోయాడు

పోతే – నువ్వు రామిగాడికి రాసి ఇచ్చిన ఆ వుత్తరాన్ని మావాడు చించి చదివాడు (అక్షరాల నువ్వు రాసినట్లుగానే జరిగింది) అది చదివి – అగ్గి మీద గుగ్గిలం లాగా అయి, రామిగాడితో ఘోరంగా పోట్లాట పెట్టుకుని, వాడ్ని తిట్టి ఆ వుత్తరం వాడి మొహాన్న కొట్టినంత పనిచేసి, తిరిగి నా వద్దకు కాళ్ళ బేరానికి వచ్చాడు మా సుబ్బారావుగాడు. అయినా బుద్ధిగా పడివుండాలి గాని మా వెధవకు ఉద్యోగాలెందుకు? నీవు వ్రాసినట్టుగా ఆ వుద్యోగం ఒక పేదవాడికి, బాగా అవసరం

నా చెట్టు

ఒకటో తేదీన నా చెట్టు
ఒరిగి పోతుంది ఫల భారంతో–
అప్పుడు
అప్పుల వాడొకటి
అంగడి వాడొకటి
పాలమ్మి, డాక్టరూ
పని మనిషీ, ధియేటరూ
తలో రాయి విసురుతారు—
నిలబడుతుంది నా చెట్టు
నిటారుగా, తేలిగ్గా
నిరీక్షిస్తూ మరో ఫస్టు—

— నాగభైరవ

కార్టూనిస్టులకు సూచనలు!

- ★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ యింకుతో గీసి పంపాలి
- ★ ప్రతీ కార్టూన్ వెనుక కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి
- ★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి!
- ★ వ్యాఖ్య చిన్నదిగా క్లుప్తంగా వుండాలి అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి! కార్టూన్ మీద పేరూ వూరు అన్నీ రాస్తే అవి తిరస్కరింపబడే అవకాశాలుంటాయి.
- ★ సొంత చిరునామా గల తపాలా బిళ్ళలు అంటించిన కవరుగల కార్టూన్‌లను తిప్పిపంపడం జరుగుతుంది దారిలో పోయేవాటికి మా బాధ్యతలేదు
- ★ ఎన్నుకొన్న కార్టూన్‌లలో అన్నీగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది పరిశీలనకు వారం వారాలు పట్టవచ్చు.
- ★ పండుగల కార్టూన్‌లు - బాగా ముందుగా వాటి కవరు మీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం
- ★ రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవద్దని మనవి.
- ★ మా కార్యాలయానికి స్వయంగావచ్చి కార్టూన్‌లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులతి కించిన కవరు జతవేయాలి. కాపీ కార్టూన్‌లు పంపరాదు.

- సం॥

ఉపకారమా? అపకారమా?

నన్ను వాడికి ఇస్తేనే, సబబుగా వుంటుందని నేను అభిప్రాయపడుతూ వున్నాను

ఇంతకీ నేననేదేమిటీ అంటే—

మా సుబ్బారావుగాడికి వుద్యోగం యివ్వకుండా, వాడు మరల నా కాళ దగ్గరికి వచ్చి పడేట్టు చేసి, ఆ రాముగాడ్ని చెప్పుతో కొట్టినంత పని చేసి, మా ఇంటిదాని యొక్క కొండంత దిగులుని పోగొట్టి, నా ప్రిస్టేజిని నిలబెట్టి నాకు కొండంత వుపకారం చేసావు. అందువలన నీకు థాంక్సు. ఎప్పుడయినా నా ఈ వయిపుకి వస్తే నువ్వు తప్పకుండా మా కూల్ డ్రింక్ షాపూ, కాఫీ హోటలూ, సినిమాహాలూ చూసి, కూల్ డ్రింకు తాగి, కాఫీ ఫలహారాలు సేవించి, మా లాడ్జిలో దిగి ఒక సినిమా కూడా చూసి నన్నానందింపజేయవల్సిందిగా కోరుతున్నాను

నీవు నాకు చేసిన ఈ వుపకారాన్ని నేనూ, మా ఇంటిదీ జీవితాంతం మరువలేమని మరొకసారి తెలుపుకుంటూ వుండిపోతున్నాను.

చిత్తగించవలెను.

ఇట్లు విధేయుడు, చిరు తుడు,
పండుటాకుల వున్నారావు!"

ఆ వుత్తరం పక్కన పెట్టి, దాంతో పాటు వచ్చిన మరో వుత్తరాన్ని అందుకున్నాడు సూర్యనారాయణగారు.

"ఏమయ్యా సూర్యనారాయణా!

ఒరేయ్ అని క్రితంసారి ఉత్తరంలో రాసానని కోపం వచ్చిందా? ఆ కోపం మనసులో పెట్టుకొని నీవు నాకు యింతగా అపకారం చేస్తావనుకోలేదురా నువ్వు చేసిన ఈ ఘోరం కలకాలం నా గుండెల్ని తొలిచేస్తూనే వుంటుందిరా

అయిపోయింది

అంతా అయిపోయింది

నా ప్రిస్టేజీ పోయింది నా తెలివితేటలన్నీ బూడిదలో పోసిన పన్నీరులాగ అయ్యాయి ఆ వెధవ, సుబ్బారావు వచ్చి నన్ను నానా బూతులూ తిట్టి పోయాడు నాతో తెగతెంపులు చేసుకుని వాడు మరల తన బాబు చంకలో దూరాడు. నా ప్లాను మట్టిగొట్టుకుపోయింది చి॥ సౌ॥ అనంత సామ్రాజ్యలక్ష్మి మరియు బంభాక్షి అనబడే నా కుమార్తె ఆ సుబ్బారావుగాడిమీద బెంగతో మంచం ఎక్కింది. నిద్రాహారాలు మానేసింది

ఇక నా పని అయిపోయిందిరా

నా వాళ్ళు అనుకున్న నీలాంటి వాళ్ళే నాకు తీరని అపకారం చేసారు. ఎప్పుడయినా ఇటు వైపు వస్తే ముందు రాసిన ఉత్తరంలో నేను రమ్మని రాసానని నిజంగానే వచ్చేవు రావద్దు. ఎందుకంటే కోపంవస్తే నేను మనిషిని గాను. అప్పుడు నేను ఏం చేస్తానో నాకే తెలియదు కలకాలం జ్ఞాపకం పెట్టుకో దగిన అపకారం నాకు నీ వలన జరిగింది దాని వలన నీమీద నాకు కలిగిన ఈ కోపం ఎప్పటికీ చల్లారదు కేవలం వుద్యోగాన్ని, అంతస్తున్నీ నమ్ముకుని స్నేహానికి ఇంత ద్రోహం చేసిన నువ్వు మనిషివి కాదురా. అయినా నీతో ఇన్ని మాటలు అనవసరం వుంటా — రామారావు."

సూర్యనారాయణకి నవ్వు వచ్చింది.

ఇంతకీ ఈ వ్యవహారంలో తన వలన జరిగింది ఉపకారమా? లేక అపకారమా? ఏది కారమయినా మంట లెత్తించేటట్లుగా వుంది అందువల్ల ఈ ఇద్దరు మిత్రులకీ నమస్కారం పెట్టి వూర్కోవటమే మంచిది.

—అనుకుని ఆ వుత్తరాన్ని చించేసి, ఎదురుగా పేరుకుపవున్న ఫైళ్ళమీద దాడికి వుపక్రమించాడు సూర్యనారాయణగారు.


మూత్రపిండాల మార్పిడి

ఇటీవల పశ్చిమ జర్మనీ డాక్టర్లు విజయవంతంగా ఒక యువకునిలో మూత్ర పిండాలను, క్లోమాన్ని మార్చగలిగారు. చక్కెర వ్యాధితో బాధపడుతున్న ఈ యువకుని వయస్సు 28 సంవత్సరాలు. ఈ జంట చికిత్సలు ప్రప్రథమంగా విజయవంతమయినాయి. మార్చిన మూత్ర పిండాలు, క్లోమము అతని శరీరంలో అమరి చక్కగా పని చేస్తుండటంతో, అతనికి ఇక ఇన్సులిన్‌తో గానీ, డయాలిసిస్‌తోగాని పనిలేదు. ఈ డాక్టర్ల బృందానికి నాయకత్వం వహించిన ప్రొఫెసర్ పార్టర్‌లాండ్ ఇదివరలో ఇటువంటి మార్పిడి శస్త్ర చికిత్సలు జరిపారు. కానీ ఆ రోగి శరీరం నూతన అవయవాలను దాదాపుగా తిరస్కరించింది. అయితే యీసారి ఎటువంటి ఇతర దుష్ఫలితాలు కూడా ఏర్పడవని డాక్టరులు భావిస్తున్నారు. ఈ శస్త్ర చికిత్స వైద్య రంగంలో ఒక మైలురాయిగా నిలిచిపోయి చక్కెర వ్యాధిగ్రస్తులకుఒక వరం కాగలదని భావిస్తున్నారు.

హైదరాబాదు నోట్‌బుక్

శ్రీ నోరి వెంకటశాస్త్రి !

అచంచలమైన ఆత్మవిశ్వాసం, నిరంతరకృషి, అఖండ దీక్ష, అపూర్వ ప్రతిభ కలబోసినవ్యక్తి మిత్రులు శ్రీ నోరి వెంకటశాస్త్రి. ఇలాంటివాడు కాకపోతే ఏదో సామాన్యులు సివిల్ ఇంజనీరింగ్ డిప్లొమా తోనే పాటశాల చదువు ఆగిపోగా రైల్వేలో బోర్డు జాయింట్ డైరెక్టర్ [చీఫ్ఆర్కిటెక్ట్] పదవి వరకు ఎదగగలిగేవారా? దేశంలోని పెద్దపెద్దరైల్వే స్టేషను భవనాలను అపూర్వంగా తీర్చిదిద్దేవారా? వెంకటశాస్త్రి 1915 జనవరి 9న కాకినాడలో జన్మించారు. తండ్రి శ్రీ నోరి రామమూర్తి భద్రాచలం హైస్కూలులో సైన్సుటీచర్ గా ఉన్నందున వెంకటశాస్త్రి హైస్కూలు చదువు భద్రాచలంలోనే జరిగింది. మద్రాసులో సివిల్ ఇంజనీరింగ్ డిప్లొమో పొంది 1935లో ఉమ్మడి మద్రాసు ప్రభుత్వం పబ్లిక్ వర్క్సు శాఖలో ఉద్యోగిగా చేరారు. ఇక జిజ్ఞాస మొదలయింది. నిర్మాణం, పారిశుద్ధ్యం, క్వాలిటీ సర్వే మున్నగు వాటిలో లండన్ పరీక్షలలో ఉత్తీర్ణులైనారు. డిప్లొమోలు పొందారు. భారతీయ పాశ్చాత్య వాస్తు శాస్త్రాధ్యయనం కవి కొండల వెంకటరావుగారి వద్ద (సుప్రసిద్ధ కవికొండల వేరు) సాగించారు. దండిభొట్ల రామమూర్తి శాస్త్రిగారి వద్ద జ్యోతిష్యం, శిల్పం వాస్తువు అభ్యసించారు. పది పన్నెండేండ్లు గడిచాయి. దేశంలో సాధారణఎన్నికలు జరిగాయి. కమ్యూనిస్టుల ధాటికి కాంగ్రెస్ వారు వూగిసలాడిపోతున్నారు. బడాబడా నాయకులు వెంకటశాస్త్రి వద్దకు రాసాగారు తమ జాతకాలతో. "విజయులు గెలుస్తారు. మంత్రి కాని, గవర్నరుకాని అవుతారు" అని మొసలికంటి తిరుమలరావుకు చెప్పారువెంకటశాస్త్రి. కోస్తాకంతా గెలిచినకాంగ్రెస్ అభ్యర్థి తిరుమలరావు ఒక్కరే. ఆయనకేంద్రంలో ఉప ఆహారమంత్రి అయ్యారు, వింధ్య ప్రదేశ్ లెఫ్టినెంట్ గవర్నరూ అయ్యారు. వెంకటశాస్త్రి ఢిల్లీలోని కాలేజీ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో 1948లోచేరి వాస్తు శిల్ప కళా శాఖలో డిగ్రీ పొందారు. ఎ.ఎం. ఆర్.ఐ..బి.ఎ. [అసోసియేటెడ్ మెంబర్ ఆఫ్ రాయల్ ఇన్‌స్టిట్యూట్ఆఫ్ బ్రిటిష్ఆర్కిటెక్ట్స్] డిగ్రీ పొందారు. ఈ డిగ్రీ కలవారు దేశంలో చాలా కొద్దిమంది అప్పుడు చండీగడ్‌లో పంజాబ్ రాష్ట్ర నూతన రాజధాని నిర్మాణంలో ఉంది. వెంకటశాస్త్రి అక్కడ వాస్తు శాస్త్రజ్ఞుడుగా [ఆర్కిటెక్ట్‌గా] చేరారు. పదేళ్లు పని చేశారు. 1962లో రైల్వే పబ్లిక్ సర్వీసెస్ కమిషన్‌లో ఎంపిక అయి రైల్వేల చీఫ్ ఆర్కిటెక్ట్ [రైల్వే బోర్డు జాయింట్ డైరెక్టర్]గా పదమూడేళ్ళు పని చేసి 1975 పదవీ విరమణ చేశారు. నేటి బెంగుళూరు, విశాఖపట్నం, అహ్మదాబాద్, కాశీ, భువనేశ్వర్, సికిందరాబాద్ రైల్వే నిలయం మున్నగు భవనాల రూపొందించింది ఆయనే. పదవీ కాలంలో బిల్డింగ్ స్టాండర్డ్ కమిటీ కార్యదర్శిగా ఉన్నారు. దాదాపు 30 సంఘాలలో సభ్యులుగా ఉన్నారు. ఢిల్లీ కాలేజీలో ఉన్నప్పుడు ప్రిన్సిపాల్ ఆయన కన్నా చిన్నవాడు. అందరూ దాదా అని పిలుస్తూ జాతకాలు చూపించేవారట. వెంకటశాస్త్రి దాదాపు 40, 50వేల జాతకాలు చూచి ఉంటారు. పెక్కు సభలలో, గోష్ఠులలో, భవన నిర్మాణాశిల్ప సంబంధించిన పెక్కు పరిశోధన పత్రాలు చదివారు. శిల్ప వాస్తు, జ్యోతిష సంఖ్యా శాస్త్ర గ్రంథమొకటి ఆంగ్లంలో వ్రాస్తున్నారు. అది మహా గ్రంథం. విదేశాలలో దాని ప్రచురణకు అప్పుడే ఏర్పాట్లు కూడా జరిగాయి. ఇది వరకు అంగ శాస్త్రం [ముఖ కవళికలను బట్టి భూత భవిష్యత్తులను తెలిపే శాస్త్రం]లో ఒక గ్రంథం వ్రాశారు. అది ప్రచురణలో ఉంది. స్విట్జర్లాండ్‌లో



శ్రీ నోరి వెంకటశాస్త్రి

వాస్తు శాస్త్రజ్ఞుడుగా రమ్మని ఐక్యరాజ్యసమితి ఆహ్వానించింది. 90 ఏళ్ల తండ్రిని వదిలి పెట్టలేక, ఆ ఆహ్వానాన్ని నిరాకరించారు. వెంకటశాస్త్రికి ఐదుగురు కుమారులు. అందరూ వాస్తుకళలో నిష్ణాతులు. విదేశాలలో అత్యున్నతోద్యోగాలలో ఉన్నారు. వెంకటశాస్త్రి నగరంలో స్థిరపడ్డారు. కాని ప్రస్తుతంమద్రాసులో రాయపేటలో ఉన్నారు. వెంకటశాస్త్రి నుంచి నేటియువత నేర్చుకోవలసింది నిరంతర కృషి, జిజ్ఞాస, ఆత్మ విశ్వాసం, కర్తవ్య నిష్ఠ.

భారత రక్షణ :

భారతదేశ సార్వభౌమాధికార సమగ్రతా అభివృద్ధి రక్షణ— అనే విషయమై మార్చి 13, 14, 15, తేదీలలో జరిగిన సదస్సును శ్రీ రమేశ్‌చంద్ర ప్రారంభిస్తూ భారతదేశ సార్వభౌమాధికారాన్ని సమగ్రతని ధ్వంసంచేయడానికి సామ్రాజ్యవాదులు ఉచ్చులు పన్నుతున్నారని విమర్శించారు. ఈ సదస్సును ప్రపంచశాంతి సంఘీభావ సంస్థ ఏర్పాటుచేసింది. ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ చంద్రజిత్‌యాదవ్, పలువురు పార్లమెంటు సభ్యులు ప్రసంగించారు. సోవియెట్ యూనియన్, తూర్పు జర్మనీ, అల్జీరియా, బల్గేరియా, నమీబియా, ఎల్‌సాల్వడార్, జింబాబ్వే, వియత్నాం, కంపూచియా, స్వీడెన్ దేశాల నుండి భారతదేశం నాలుగంచులనుండి వేయిమందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. అర్సు కాంగ్రెస్, ఫార్వర్డ్ బ్లాక్, సి. పి. ఐ., సి. పి. ఎం., సోషలిస్టు డెమొక్రాటిక్ ఫ్రంట్ ప్రతినిధులు గల అధ్యక్ష వర్గం సదస్సు కార్యక్రమాలు నిర్వహించింది. ప్రత్యేక సంచికను కేరళ మాజీ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ ఆవిష్కరించారు.

శ్రీ ఆల్లాడికి సన్మానం :

అంతర్జాతీయ సాంస్కృతిక కేంద్రం మార్చి 9వ తేదీన రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి శ్రీ అల్లాడి కుప్పుస్వామిని సన్మానించింది. సన్మాన సభకు న్యాయమూర్తి శ్రీ పి. చెన్నకేశవరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సాంస్కృతికశాఖామంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి శ్రీ అల్లాడిని సత్కరించారు. కేంద్ర అధ్యక్షుడు మేజర్ ఎ. సత్యనారాయణ స్వాగతోపన్యాసంలో సాంస్కృతిక కేంద్రం లక్ష్యాలు వివరించారు. శ్రీ వరదాచారి మున్నగు వారు శ్రీ అల్లాడిని ప్రశంసించారు. పెక్కు సాంస్కృతిక సంస్థలు శ్రీ అల్లాడిని పుష్పమాలలతో సత్కరించాయి. ఈ సందర్భంలో ఉషాభారతి పోస్ట్‌గ్రాజుయేట్ స్కాలర్‌షిప్పులు శ్రీ రామానాథ్‌పోడంకి[ఆంధ్ర] కుమారి రీషామోహన్‌కు ఉస్మానియా ఇచ్చారు.

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం :

వచ్చే విద్యా సంవత్సరం నుంచి అనంతపురం స్నాతకోత్తరణ కేంద్రం శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయమవుతుంది. యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ ఆమోదం ప్రకటించింది. ఆప్రాంతపు అనుబంధ కళాశాలలన్నీ శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం కిందే ఉంటాయి. ఇది కేవలం రెసిడెన్షియల్ విశ్వవిద్యాలయంగా ఉంటుంది. ఈసంగతిని విద్యా మంత్రి శ్రీ భవనం వెంకట రామరెడ్డి మార్చి 27న రాష్ట్ర విధాన సభలో ప్రకటించారు.

ఉపశ్రుతి :

ఏంసార్, మీకు ఏదో అవార్డు వస్తుందనుకున్నాము. వచ్చినట్టు లేదే? అనడిగాను అవార్డుల వేటకాడయిన ఒక మహాకవిని. వడ్డించేవాడు మనవాడు కావాలిగా అని ఆయన అన్నారు. మీ విషయంలోనూ అంతేనా? అనడిగాను మళ్ళీ. అవడ్డించేవాడివిబట్టే అందరి యోగ్యతా—అని అన్నారు మా సంభాషణ వింటున్న ఒక పెద్ద మనిషి.

— తిరుమల రామచంద్ర

వారఫలం

24–4–1981 శుక్రవారం మొదలు
30–4–1981 గురువారం వరకు

మేషం:— ప్రయత్నించినకార్యం సానుకూలం కావటం, విద్యా వైజ్ఞానిక రంగాలలో విశేషాదరణం సంపాదించట, క్రీడారంగంలో విశేషావకాశాలను పొందడం, ఉద్యోగ వృత్తులందు ప్రగతిని పొందటం విశేషం. స్త్రీలకు: కళారంగంలో, అధిక విద్యార్జనలో, కుటుంబానందంలో ప్రముఖ వార్తలందుకొనటం వార విశేషం.

వృషభం:— బంధువులతో శుభవార్తలను గూర్చి, కార్యనిర్వహణమును గూర్చి ముచ్చటించ గలరు. క్రయ విక్రయాలలో లాభించు మార్గ మున్నది. ముఖ్య మిత్ర దర్శనం, ధన ధాన్య సేకరణకు అనుకూలత సంభవించటం వారలక్ష్యం. స్త్రీలకు: అధిక లాభార్జనకు ప్రణాళిక అమలు గావించటమే వారఫలంగా గ్రహించండి. కృషి చేయండి.

మిధునం:— అర్ధాష్టమ శని బాధను చవి చూడగలరు. మనశ్శాంతి లోపించ గలదు. ఆరోగ్యం కూడా చెడనున్నది. అయినవారితోనో, మిత్రులతోనో ఘర్షణ రానున్నది. వస్తువులు దొంగతనానికి గురి కావటం గమనించ గలరు. స్త్రీలకు: ఉద్యోగంలో గాని, రాజకీయ రంగంలో గాని అనానుకూలత ఏర్పడనున్న వారం.

కర్కాటకం:— వైద్య విద్యలో ప్రావీణ్యత గలవారికి, కథకులకు, రచనా వ్యాసంగంలో నేర్పరులకు, కళారంగంలో చేయితిరిగినవారికి, రంగస్థలి నటులకు, కంట్రాక్టరులకు విశేషాదరణ గల వారం. స్త్రీలకు: కుటుంబానందం, ఉద్యోగ వృత్తులందు అధికాదరణ ఏర్పడ గల వారం. ధనాదాయం చెప్పదగిన వారం. ఆదరణ అన్ని వ్యవహారాలలో లభ్యం కావటం గ్రహించగలరు.

సింహం:— క్రమంగా యిబ్బందులు తొలగి పోనున్నవి. పోయిన వస్తువులు గాని, పోగొట్టుకొనిన ధనం గాని, పరులకు యిచ్చి రాబట్టుకొనుటకు ఆలస్యమయ్యే పద్ధతి గాని క్రమంగా అనుకూలత నందగల మార్గ మున్నది. స్థిర చరాస్తుల నుండి ఆదాయం చెప్పదగిన వారం. స్త్రీలకు: సుఖశాంతులకు, వాహన సౌఖ్యానికి, కించిత్తు ఆదాయానికి లోపం లేదు.

కన్య:— సమయానికి ధనం అందదు. చేసిన వ్యాపారంలో గాని, చేయనున్న ఉద్యోగంలో గాని ప్రశాంతత చిక్కదు. అనుకున్న పనులు ఒక రూపం దాల్చే మార్గం లేదు. మాటకు విలువ తగ్గే సన్నివేశాలుండ గలవు. ఆతురతతో ఏ పనీ ఆరంభించరాదు. స్త్రీలకు: క్రయ విక్రయాలలో,

వారఫలం

ఉద్యోగంలో, క్రీడారంగంలో అనుకూలత గలదు.

తుల:— వ్యవహారంలో విజయ సూచనలేదు. వ్యాపారంలో అనుకూల ఫలితం అందే మార్గం లేదు. అధిక వ్యయం చేయవలసి రావటం, అందు మూలాన ఇబ్బందులకు గురి కావలసి రావటం గమనింపగలరు. వస్తువులు కూడా పోగొట్టుకునే సూచన గలదు. స్త్రీలకు: స్వల్పంగా ప్రమాద సూచన గలదు. ఉద్యోగంలో కూడా సంకట పరిస్థితులుంటాయి.

వృశ్చికం:— నూతనంగా వ్యాపారం ప్రారంభించాలని ప్రయత్నిస్తారు. ఒక వేళ భాగస్థులను కూడా కలుపుకోవటం కూడాసంభవమే. కుటుంబానందం, గృహ విస్తరణ కార్యక్రమం అమలు నందుంచుటకు యోగ్యమైన వారం. స్త్రీలకు ఉద్యోగంలో, కొందరకు వ్యాపారంలో, క్రీడ వనిలో సదవకాశాలు లభింపనున్నవి. కృషి చేయుండి.

ధనుస్సు:— ఉద్యోగంలో ఎంతో జాగ్రత్తగా ఉండటం అవసరం. వృత్తిలో ప్రగతి సాధించాలన్న ప్రయత్నం నెరవేరుతుంది. బంధు వర్గీయులతో అనవసరంగా పేచీలుండగలవు. డబ్బు సమయానికి అందక, ఇబ్బంది పడటం, అధికవ్యయం చేయవలసి రావటం గమనింప గలరు స్త్రీలకు: వ్యాపార దక్షత, విద్యా వైజ్ఞానిక రంగాలలో ప్రగతి సంభవించే వారం.

మకరం:— సమయానికి ధనం అంది, పనులు సుకరంగా హాయిగా జరిగి పోవటం, ఆనందంగా వారమంతా కాలక్షేపం చేయుటం గమనింప నున్నారు. చాలమందికి వారం చివరి రోజులు ప్రయాణం గావించుటకు అనుకూలం. న్యాయవాది వృత్తిలో కొందరకు నూతనావకాశాలుండగలవు. స్త్రీలకు: వృత్తి సుగమంగా సాగటం, ఆదాయం సమయానికి అందటం సంభవం.

కుంభం:— దూర ప్రయాణాలు చాలమంది విషయంలో చెప్పదగిన వారం. అయినవారికోరకో హితులకోరకో మిత్రులకోరకో శ్రమింపవలసిరావచ్చు. భారీ వ్యాపారం అనుకోకుండా ఆగిపోయే మార్గ మున్నది. గమనించండి. స్త్రీలకు : కుటుంబానందం, ఇంట్లో శుభకార్య ప్రస్తావనలు జరుగుట, ఆదాయం ఆశించిన మార్గాన లభ్యంకావటం గమనింప దగిన వారం.

మీనం:— రాజకీయంగా చాలమందికి అనుకూలవారం. చాలమంది విషయంలో అధిక వ్యయం చెప్పదగిన వారం. మాటకు విలువ పెరిగి తద్వారా ధనాదాయానికి అనుకూల పరిస్థితులు లభించటం గమనింపగలరు. స్త్రీలకు: ఉద్యోగంలో 'ప్రమోషన్' కొందరకు, నూతనోద్యోగ ప్రయత్నాలు కొందరకు ఫలించే మార్గ మున్నది. గ్రహించి కృషి చేయండి.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి



ప్రధాన మంత్రి
20 అంశాల కార్యక్రమం

లక్షలాది కష్టజీవులకు వరప్రసాదం



శ్రీమతి ఇందిరాగాంధి (ప్రధానమంత్రి)

శ్రీ టి. అంజయ్య (ముఖ్యమంత్రి)

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమం, వాస్తవానికి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సుస్థిరమైన ప్రగతికి సంకేతం. ఇది బడుగువర్గాల అభివృద్ధికి జరుపుతున్న కృషిలో నూతన అధ్యాయాన్ని ప్రారంభించి, లక్షలాదిమంది బలహీనవర్గాల ప్రజలలో కొత్త ఆశలను చిగురింపజేసింది.

వాస్తవాలే ఇందుకు దర్పణం రికార్డుస్థాయిలో ఆహారోత్పత్తి :

1978–79లో రికార్డుస్థాయిలో 106.6 లక్షల టన్నుల ఆహారధాన్యాలను ఉత్పత్తి చేశారు. తుఫాను, దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడినప్పటికీ తాత్కాలిక ప్రణాళికలను త్వరితగతిని అమలు జరపడంతో 79–80లో కనీసం 70 లక్షల టన్నుల మేరకు ఉత్పత్తి సాధించగలిగారు.

ప్రజలకు చౌక వస్త్రాలు :

అరవై శాతం మంది చేనేత పనివారలను సహకార పరిధిలోకి తెచ్చారు.

1977–78లో 189 లక్షల చదరపు మీటర్ల చౌక వస్త్రాలను ఉత్పత్తి చేయగా 1978–79లో 2 3 లక్షలు 1979–80 లో 330 లక్షల చదరపు మీటరు చౌక వస్త్రాలను ఉత్పత్తి చేసి ఇప్పుడు 388 కేంద్రాలద్వారా ప్రజలకు పంపిణీ చేశారు.

చౌకధర దుకాణాలద్వారా అత్యవసర సరుకులు :

ఇప్పుడు 22.009 చౌక ధర దుకాణాల ద్వారా ప్రజలకు అత్యవసర సరుకులను సరసరా చేస్తున్నారు.

భూ సంస్కరణలు :

రాష్ట్రంలో భూ సంస్కరణలను తీవ్రతరంగా అమలు జరుపుతున్నారు. ఇందువల్ల 3.79 లక్షల ఎకరాల మిగులు భూమిని స్వాధీనం చేసుకున్నారు. 1,74,125 కుటుంబాలకు భూమి పంపిణీ చేశారు. వారిలో చాలావరకు షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు. వెనుకబడిన తరగతులవారు ఉన్నారు.

బలహీనవర్గాలకు ఇళ్లు :

ఈ పథకాన్ని ద్విగుణీకృతోత్సాహంతో అమలు జరుపుతున్నారు. 2.5 లక్షల కుటుంబాలకు 5,000 కొత్త వాడలలో వసతి కల్పించారు. 12 లక్షల పేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించారు.

డైరెక్టరు, సమాచార, పౌరసంబంధ శాఖ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ప్రకటితము.

DIPR No. 13071/Advt/C1/81

ధర్మపథం

– బులుసు వెంకట రమణయ్య

తాపత్రయం

"మీరా విషయంలో అంత తాపత్రయ పడనవసరంలేదు" అనే యిలాంటి మాటల్లో "తాపత్రయం" అనేదాన్ని ఆదుర్దా, లేక ఆందోళన అనే అర్థంలో-కొంత తేలికగా వాడడం ఉన్నది. కాని "తాపత్రయం" అనే దానికి మూడు విధాలైన తాపములు అనే అర్థాన్ని గ్రహించవలసి ఉంటుంది.

అయితే – ఆ మూడురకాల తాపములు ఏవి? - అని అడిగితే ఆధ్యాత్మికం, ఆధిదైవికం, ఆధిభౌతికం అని సమాధానం వెంటనే వస్తుంది.

ఇతర ప్రమేయమేమీలేకుండా తన శరీరానికి గానీ, మనస్సుకు గాని కలిగేబాధ ఆధ్యాత్మిక తాపంఅవుతుంది. అందువల్లనే ఈ ఆధ్యాత్మిక తాపం శారీరమనీ, మానసికమనీ రెండు విధాలని చెప్పవలసి ఉన్నది.

శిరోవేదన, పీనస, జ్వరం, కడుపునొప్పి, గుల్మవ్యాధి, మూలవ్యాధి, కాళ్ళవాపు, శ్వాసరోగం, కంటిజబ్బులు, అతిసారం మొదలైన వ్యాధులన్నీ శరీరానికి సంబంధించిన తాపాలు. కామ, క్రోధ, లోభ, మోహాదులు, అసూయా ద్వేషాలు, దుఃఖం, శోకం, అవమానం ఈ మొదలైనవన్నీ మానసికాలయిన తాపాలు. ఈ విధంగా ఆధ్యాత్మిక తాపాలు ఎన్నో ఉంటాయి.

ఆధిదైవిక తాపము దైవము ననుసరించి కలిగేది. ఎక్కువ చలి, పెనుగాలి, వేడిమి, ఎడతెగని వర్షము, పిడుగుపాటు మున్నగువాని వల్ల కలిగే తాపం ఆధిదైవికం అవుతుంది. వీటివల్ల కలిగేబాధను అడ్డుకోవడం మానవుని చేతిలోలేదు. ఈ విధంగానే గర్భభారం, ప్రసవం, ముసలితనం, మృత్యువున్నూ దైవీసంఘటనలే కావడంవల్ల వీటిని తప్పించుకోవడం సాధ్యంకాదు. ఇవన్నీ ఆధిదైవికములే అవుతున్నవి


మృగములవల్ల, పక్షులవల్ల, మనుష్యుల వల్ల, పిశాచాలవల్ల, సర్పాలవల్ల, ఇతర ప్రాణులవల్ల మనుష్యులకు కలిగేతాపం ఆధిభౌతికమవుతుంది.


చికిత్సలవల్ల, సదుపదేశాలవల్ల, ఆధ్యాత్మిక, ఆధిభౌతిక తాపాలు తగ్గవచ్చును. ఆధిదైవిక తాపాన్ని తప్పించుకోవడం సులభసాధ్యమేమీ కాదు.

అయినా, జ్ఞానవైరాగ్యాలవల్ల ఈ మూడు విధాల తాపాలనూ తప్పించుకొని నిర్మలుడై ఉన్నప్పుడు ప్రాణి ఆత్యంతికమైన ముక్తిని పొందవచ్చును.

దానికిసహనశక్తి, విరక్తి అత్యంతావశ్యకాలై ఉంటున్నవి.

తాపత్రయమంటే ఏమిటో తెలియజేయవలెనని కొందరు అడిగినందున – అందరికీ అవగతమయే రీతిని ఇది వివరింపబడినది.





న్. వి. ఎల్. టి. — విశాఖపట్నం

నేను రెండున్నర సంవత్సరములు వరుసగా గర్భ నిరోధక మాత్రలు వాడి ఇప్పుడు మానివేసినాను. నాకు మొదలే శరీరముపై రోమములు ఉన్నాయి. ఇప్పుడు కాళ్లపై ఒత్తుగా అయినట్లు అనుమానముగా ఉన్నది. రొమ్ము చుట్టూ కొన్ని వెంట్రుకలు ఒక అంగుళము పెరిగినవి. ఇవి ఈ మాత్రలు వాడక ముందు లేవు. ఈ మాత్రలు వాడటం వల్ల ఇలా జరిగినదా?

వెంట్రుకలు పెరిగే తత్వం శరీరానికి పుట్టుకతోనే ఏర్పడుతుంది. ఈ తత్వం ఉన్నవారికి స్టీరాయిడ్ మాత్రలు వాడటం వల్ల ఇంకా ఎక్కువ పెరిగే అవకాశం ఉన్నది. గర్భ నిరోధక మాత్రలు ఈస్ట్రోజెన్—ప్రోజెస్టిరాన్ కాంబినేషన్‌ల లో చేయబడతాయి. వాటి వాడకానికి వెంట్రుకలు పెరగటానికీ పెద్దగా సంబంధం లేదనే చెప్పవలసి ఉంటుంది.

ఎస్. కె. ఆర్. — బొబ్బిలి

నా వయస్సు 16 సం. లు. నా పాదమునకు ముల్లు గుచ్చుకున్నది. అది తీసినా గూడా ఆ ప్రదేశము ఎక్కువ నొప్పిగా వుంటుంది. ఈ నెప్పి పోవుటకు ఏమి చెయ్యవలెను?

ఆనెలనేవి సాధారణంగా ముల్లు మొదలైనవి గుచ్చుకోవటం ద్వారా గాని, గాయం తగిలివుండు మానటం ఆలస్యం అయిగాని, పాదరక్షలు సరి అయినవిగాక ఒత్తిడి కలిగించేవిగా ఉన్నాగాని రావటం జరుగుతుంది. వర్షాకాలంలో నెప్పిఎక్కువగా ఉండటానికి తడిలో పాదం ఎక్కువగా వుండటం వల్ల అందులోనూ ఈ పగుళ్ళువున్న ఆనెలలోకి సులభంగా వాన నీరు సూక్ష్మ క్రిములతో పాటుగా చేరి వాపు కలిగించి నెప్పి కలుగ చేస్తాయి. ఆనెలను సమూలంగా శస్త్ర చికిత్స ద్వారా తీసివేయటం వల్ల వీటిని పూర్తిగా పోగొట్టే మార్గంవున్నది.

ఆరోగ్య సలహాలు

పి. ఎస్. వి — గుంటూరు

పురుషునిలో వీర్యోత్పత్తి ఏయే వయస్సుల మధ్య జరుగుతుంది? మా స్నేహితుడు 20 సం.ల నుండి 35 సం.ల వయస్సులో ఉంటుందని అంటున్నాడు. అదెంతవరకు నిజం!

బాలురికి 10 సం॥ వయస్సునుంచి వీర్యోత్పత్తి జరుగుతుంది. ఈ వీర్యోత్పత్తి దాదాపు జీవిత కాలమంతా ఉంటుంది. కాని 65 సం.ల తర్వాత వీర్యోత్పత్తి కొంతవరకు తగ్గుతుంది.

కె. ఎ — కాకినాడ

నాకు ముక్కు పొడవుగా ఉండి చివర కొద్దిగా వంకరగా ఉంటుంది. దీనిని ప్లాస్టిక్ సర్జరీ ద్వారా సరిచేయవచ్చునా? ప్లాస్టిక్ సర్జరీ ఏఏ పట్టణము లలో చేస్తారో తెలుప ప్రార్థన.


ప్లాస్టిక్ సర్జరీ ద్వారా ముక్కు వంకరని సరి చేయవచ్చును. ఈ శస్త్ర చికిత్స పెద్ద పెద్ద పట్టణాలలో [మద్రాసు, హైదరాబాదు, గుంటూరు, విశాఖపట్టణం మొదలగునవి] చేయుడం జరుగుతుంది.

కె. ఎస్. ఆర్. — వైజాగ్

మా పాప వయస్సు 5 సం.లు పుట్టిన దగ్గర నుండి మెడ నిలపటము లేదు. కాళ్లు సన్నగా వున్నాయి. నోట్లో నుండి మాటలే రావటం లేదు.

'సెరిబ్రల్ పాల్సీ' అనే ఈ రోగం తల్లి గర్భం నుంచి శిశువు వెలువడే సమయంలో జరిగిన ఆలస్యం వల్ల, శిశువు మెదడుకి రక్త ప్రసరణ సరిగ్గా జరుగక ఆయా భాగాలు దెబ్బ తినటం మూలంగా మెదడు సరిగ్గా పని చేయక పోవటం, పెరుగుదల లేకపోవటం జరుగుతుంది. మిగిలివున్న లక్షణాలను వుపయోగించి ఈ రోగులను సమాజములో ఒక వ్యక్తిగా మలచటానికి ఎంతో వోపికతో కృషి చేయాల్సి ఉంటుంది.

— డా. కె. వెంకటేశ్వరరావు



అవీ–ఇవీ–అన్నీ

'నెఫ్జా' తెలుగునాటక శతజయంతోత్సవాలు

నెల్లూరు ఫిలిం జర్నలిస్టు అసోసియేషన్ వారు తమ 17వ వార్షికోత్సవమును పురస్కరించుకుని మార్చి 17వ తేదీ నుంచి 22వ తేదీ వరకు అతి వైభవంగా నెల్లూరు టవును హాలులో తెలుగు నాటక శత జయంతోత్సవాలు—పోటీలు జరిపారు. నెఫ్జా అధ్యక్షులు శ్రీ సుందరరామిరెడ్డి స్వాగతం పలికారు. ప్రారంభోత్సవ సభకు జిల్లా కలెక్టరు శ్రీ టి. మునిరత్నం అధ్యక్షత వహించగా స్థానిక ఎం. ఎల్. ఏ. శ్రీ కె. వి. సుబ్బారెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు. సినీనటి కుమారి రోజారమణి నటరాజ పూజ చేశారు. సినీనటుడు కాకరాల నూరేళ్ల తెలుగు నాటకరంగం గురించి విపులీకరించారు. కుమారి రోజారమణిని స్థానిక జర్నలిస్టు శ్రీ టి. గోపాలకృష్ణయ్య సన్మానించారు.

రెండవ రోజు అధ్యక్షులు శ్రీ ఎం. చంద్రశేఖరయ్య, డి. పి. ఆర్. ఓ. ప్రముఖ జర్నలిస్టు శ్రీ రెంటాల గోపాలకృష్ణను సన్మానించారు. మూడవ రోజు డా. ఎం. శ్రీధరరావు అధ్యక్షులు శ్రీ చిరాజీవిని సన్మానించారు. నాలుగవ రోజు అధ్యక్షులు శ్రీ వి. వి. రెడ్డి [ఎస్. ఇ.] స్వాతి ఎడిటర్ శ్రీ వేమూరి బలరామ్‌ని సన్మానించారు. జమీన్ రైతు ఉప సంపాదకులైన శ్రీ గోపి ఉపన్యసించారు. అయిదవ రోజు కార్యక్రమాలకు శ్రీ కేశవపిళ్లె డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనరుగారు అధ్యక్షులు. దేశం నలుమూలల నుండి సుమారు వెయ్యిమంది కళాకారులు ఈ పోటీలలో పాల్గొన్న 22వ తేదీ బహుమతి ప్రధానోత్సవ సభకు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ హనుమంతరెడ్డి అధ్యక్షత వహించారు. హీరో శ్రీ కృష్ణంరాజు, సినీనటి కుమారి జ్యోతి విజేతలకు బహుమతి అందజేశారు. శ్రీ కృష్ణంరాజు ఈ సంస్థ ఇన్నేళ్లుగా నాటక కళకు సేవ చేయుటం నిజంగా గర్వించదగ్గ విషయమని, అధ్యక్షులు శ్రీ సుందరరామిరెడ్డి కృషిని కొనియాడారు.

పోటీ ఫలితాలు : నాటకాలు : ఉత్తమ ప్రదర్శన గురజాడ కళామందిర్ విజయవాడ—ఈ చరిత్ర ఏ సిరాతో. ఉత్తమ నటుడు : ఈ చరిత్ర ఏ సిరాతో లో శ్రీ సంజీవి, చిత్తూరు. ఉత్తమనటి : శ్రీసిడ, వై. లక్ష్మీప్రియ, ఉత్తమ విలన్ : ఈ చరిత్ర ఏ సిరాతో లో శ్రీ ప్రసాద్. ఉత్తమ రచన : ఈ చరిత్ర ఏ సిరాతో, శ్రీ


ఎల్లప్పుడు చురుకుగా
ఎల్లప్పుడు చైతన్యంగా
మీ బిడ్డ పెరుగుతున్నప్పుడు, ఆ బిడ్డ నిరంతరం అధనంగా శక్తి వినియోగించడం జరుగుతుంది.
బూస్ట్‌ను పాలల్లో కలిపితే, రుచికరమైన మాల్ట్ చాకొలేట్ పానీయం తయారౌతుంది. అది మీ బిడ్డకు కావలసిన శక్తిని సమకూరుస్తుంది. ఎందుచేతనంటే బూస్ట్, సంపూర్ణమైన, మీగడ పాలు, గోధుమ, బార్లీ మాల్ట్, కోకోలతో తయారైనది.
మీ బిడ్డకు, శక్తినిచ్చే ఈ ఇంధనాన్ని ఇవ్వండి. అది మీ బిడ్డ రోజంతా, ప్రతి రోజు కూడా చురుగ్గా, చైతన్యవంతంగా ఉండేటట్టు చేస్తుంది.
Boost
MALT CHOCOLATE MILK DRINK
from the makers of
Horlicks
THE ENERGY FUEL FOR AN ACTIVE LIFE
చురుకైన జీవనానికి శక్తినిచ్చే ఇంధనం
బూస్ట్
మాల్ట్ చాకొలేట్ మిల్క్ డ్రింకు
HTD-HMM-6177
Boost
SAVE Re.1/-
ఈ ఎకానమీ రీఫిల్ ప్యాక్ ద్వారా రు. 1/- ఆదా చేయండి

సందేశం

ఊరు తగలబడుతుంటే
ఊరికినే చూడకు.
ఉవ్వెత్తున నింగికెగసి
ఉడుకురక్తం వర్షించు;
అంతా బుగ్గి కాకుండా
బొగ్గులైనా మిగులుతాయి!

—"శ్రీ వాణి"

అవీ–ఇవీ–అన్నీ

సంజీవి. ఉత్తమ దర్శకత్వం : ఈ చరిత్ర ఏ సిరాతో శ్రీ సంజీవి.

నాటికలు : ఉత్తమ ప్రదర్శన : అభినయ, ఒంగోలు, యక్షగానం—ఉత్తమ ద్వితీయ ప్రదర్శన: శ్రీగౌతమ కళాసమితి, విజయవాడ — వర్‌వేల్. ఉత్తమ నటుడు : యక్షగానంలో శ్రీ ఎం. వి. ఎస్. హరనాథరావు. ఉత్తమనటి : తెల్లారిందిలో శ్రీమతి టి. సీతాలత, ఉత్తమ హాస్య నటుడు : రోడ్ ట్రాన్స్‌పోర్టు రిక్రియేషన్ క్లబ్ గుంటూరువారి ధర్మానికి దిక్కెవరులో—టి. ఎస్. రాజు. ఉత్తమ విలన్ : కళాభారతి ప్రొడక్షన్స్ అరకు, ఆర్. ఎస్. వారి చైతన్య లో శ్రీ వి. రామారావు. ఉత్తమ రచన : యక్షగానం శ్రీఎం. వి. ఎస్. హరనాథరావు, ఉత్తమ దర్శకత్వం : సృజన ఆర్ట్సు, గుంటూరు—తెల్లారింది శ్రీ కె. ఎస్. టి. శాయి.

ఏకపాత్రాభినయములు : ప్రథమ బహుమతి వై. క్రిష్ణయ్య—నెల్లూరు, ద్వితీయ బహుమతి బి. వి. రఘురామమూర్తి—మారుగుల [పోషల్] ప్రథమ బహుమతి : గోపీనాయుడు, గుంటూరు. ద్వితీయ బహుమతి : జి. నరసింహారావు, చిట్టగుంట.

నా జీవితంలో ప్రయోగాలు ప్రయత్నాలు

శ్రీ పోతుకూచి సాంబశివరావు ఆత్మ కథ ఇది. రచయిత, లాయరు, రాజకీయవేత్త కూడా కావటంచేత ఎంతో ఆసక్తి జనకంగా సాగిపోతుంది జీవిత చరిత్ర. ప్రతులకు పోతుకూచి ఏజన్సీస్, 208 న్యూబోయిగూడ, సికింద్రాబాద్— 3కి వ్రాయాలి. వెల 5.50. పేజీలు 111.

శ్రీ రామాయణ కథాసుధ

కోతలపులుగాడు వెలికించి శ్రీ రామాయణ కథాసుధ వచనము ఉత్తర కాండ సమ్మేళనము. రచయిత శ్రీ అన్నంరాజు సత్యనారాయణరావు, ప్రతులకు రచయిత పేర ర్వలైనా పండరీపురం, గుంటూరు—2కి వ్రాయవచ్చును.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక పరిశీలనార్థం పంపే బొమ్మలు, ముఖచిత్ర రచనలు పంపేవారు కూడా వాటితోపాటు తగినన్ని తపాలా బిళ్లలు అంటించిన కవరును జతపరచకపోతే అవి తిప్పి పంపబడవు. —సం.



రాగలహరి

'రాగలహరి' మంచి కథతో ఇంటరెస్టింగ్‌గా మా మనసులలో చోటు చేసుకుని చదివినంతసేపు రాగాలు. . . .ఆలపించి రాగలహరిలాగే ముగిసింది.

శ్రీను [శ్రీకాకుళం]

* * *

'రాగలహరి' ముగింపు రమణీయంగా ఉంది. ఇందులో ప్రతి పాత్రకు ఓ ప్రత్యేకతను ఆపాదించారు. గీతిక పాత్ర హృదయాన్ని కదిలించింది. కన్న తల్లిని పోగొట్టుకున్న దురదృష్టం మరొకటి లేదేమో, సవతి బిడ్డ అంటే తన పిల్లలకి ఊడిగం చేసే పని మనిషిగా బద్ధ శత్రువుగా చూస్తూ ఎంత చాకిరీచేసినా కనీసం జాలీ, సానుభూతీ అయినా చూపక అసలు జీవితానికి సుఖమనేది ఉండ కూడదు అనుకుని రాచి రంపాన పెట్టే రత్నమ్మల్లాంటి సవతి తల్లులు లేక పోలేదు. సహృదయుడైన చరన్ పాత్ర విశిష్టమైనది. గీతిక చివరిలో తీసుకున్న నిర్ణయం అంటే తనకి పిల్లలు పుడితే శృతి, కృతీలు రోగీతికలవుతారనే ముందు చూపుతో

ఉత్తరాలు

(6 వ పేజీ తరువాయి)


ఆపరేషన్ చేసుకోవడం ఆమె ఉన్నతమైన మనసుకి దర్పణం. అంతే కాదు మధ్యలో, విశ్వ విఖ్యాత తత్వ శాస్త్రవేత్త శ్రీ జిడ్డు కృష్ణమూర్తిగారినిగూర్చి చర్చించడంవలనే ఒక ప్రత్యేకతనూ నిండుతనాన్ని చేకూర్చింది. చక్కని ఇతి వృత్తంగల సీరియల్ వ్రాసిన పుణ్యశీలగారికి, మాకందించిన మీకూ నా కృతజ్ఞతాభివందనలు.

మోటమర్రి బేబీ కళ్యాణి [బెండమూర్లంక]

* * *

నటి స్వప్న ముఖ చిత్రంతో వెలువడిన 27.3.81నాటి సంచిక కోటి ప్రభల కాంతులతో మెరిసిపోతూ పత్రికకే నూతన తేజస్సు తెచ్చేలా ఉంది. 'రాగలహరి' సీరియల్‌ను ముగింపు నేను ఊహించిన విధంగా ఉండడం మూలంగా నాకు చాలా సంతోషాన్ని కల్గించింది. గీతికతండ్రి చరన్ని గీతికను చేసుకొమ్మని ప్రాధేయపడడం చరన్ సందిగ్ధావస్థలో పడి గీతిక నిర్ణయం తెలుసుకోమనడం గీతిక, చరన్‌ని తన భార్య ఎలా చనిపోయిందో తెలపమని అడగడం సమంజసంగా లేదు. పిల్లల క్షేమంకోసం గీతిక చరన్‌ని కాదనక అతన్ని చేసుకుంది. ప్రతి ఆడది తను ఒక మాతృమూర్తి కావాలని ఎన్నెన్నో కమ్మని కలలు కంటుంది. అయితే గీతిక తనకు పిల్లలు వద్దని శృతి, కృతే తన పిల్లలని వారి బాగోగులు చూడడమే తన లక్ష్యంగా భావించుకుంది. నిజానికి గీతిక చేసింది ఒక విధంగా త్యాగమని చెప్పాలి. ఇంతటి త్యాగం ఏ స్త్రీ కూడా చేయలేదు. పాటకులకు జాలి, దయ, కనికరం కల్గేలా అందరి హృదయాలను హత్తుకునేలా పాత్రలను మలచి చక్కని రీతిలో రాసి జీవితంలో ఎన్నడూ మరచిపోలేని విధంగా నా మనసులో నిలిచి ఉంటుంది అనడంలో సందేహం లేదు.

కందిగట్ల ప్రభాకర్ [జనగామ]



Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna


"కళ్యాణ యోగము"తో
సుభాషిణి.


డిపీ-నే డిపీ-తో డిపీ-రుచీ
రుచీ-డిపీస్ స్క్వాష్‌లు
మరెంతో మజా మజా
మనసు దోచుకునే, నోరూరించే పళ్ళు. చక్కగా బాగా పండిన పళ్ళు. తియ్యని ఊటలూరే రసం. "అవునండి, రసమయం, మీ దాహం తీర్చే పానీయం, సమయం సమయం". డిపీ ది కిడ్‌కి తెలుసు సుమండీ దాహం తీర్చే యీ కిటుకు!
డిపీస్ యొక్క చకితుల్ని చేసే ఆకర్షణ, చూపుల్ని ఆకట్టుకునే ఆ లేబుల్ గల లెమన్, ఆరెంజ్, మేంగో స్క్వాష్‌లు, లెమన్ బార్లీ వాటర్, లైమ్ కార్డియల్, పైనాపిల్ క్రష్, రుచిగల షర్‌బత్ సిరప్‌లు.
రసంగా మారిన పళ్ళు మీ కోసం డిపీస్ రూపంలో తాగండి మీకే.
Dipy's
Dipy's
MANGO SQUASH
Dipy's
LEMON SQUASH
Dipy's
ORANGE SQUASH
Dipy's
APPLE
Dipy's
డిపీస్ అసలైన పళ్ళ రుచిగలది.
nha·Dip·84 TL